# IC – 38

# విభాగం-జనరల్ ఇన్సూరెన్స్

# కంపోజిట్

**అంగీకారము**

**ఈ కోర్సు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐ.ఆర్.డి.ఎ.ఐ.) సూచించిన సవరించిన సిలబస్‌పై ఆధారపడి ఉంటుంది మరియు ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ముంబై ద్వారా తయారు చేయబడింది.**

**రచయితలు/ రివ్యూయర్స్ (అక్షర క్రమంలో)**

**డా. ఆర్. కె. దుగ్గల్**

**డా. శశిధరన్ కె. కుట్టి**

**సి ఎ పి.కోటేశ్వరరావు**

**డా. ప్రదీప్ సర్కార్**

**ప్రొ.మాధురీ శర్మ**

**డా. జార్జ్ ఇ. థామస్**

**ప్రొ. అర్చన విజె**

**ఈ కోర్సు వీరి సహాయంతో తెలుగులోకి అనువదించబడినది మరియు సమీక్షించబడినది**

**C-DAC, పూణే.**

**శ్రీమతి ఉషా కళ్యాణి మల్లాది**

**శ్రీ పి. నాగేశ్వరరావు**

भारतीय बीमा संस्थान
INSURANCE INSTITUTE OF INDIA

G- బ్లాక్, ప్లాట్ C-46, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E) ముంబై - 400 051

# కార్పొరేట్ ఏజెంట్ల

# విభాగం-జనరల్ ఇన్సూరెన్స్

# IC – 38

**ప్రచురణ సంవత్సరం – 2023**

అన్ని హక్కులు రిజర్వ్ చేయబడ్డాయి

ఈ కోర్సు మెటీరియల్ ఇన్సూరెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (III) యొక్క కాపీరైట్. ఈ కోర్సు ఇన్సూరెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అకడమిక్ ఇన్‌పుట్‌లను అందించడానికి రూపొందించబడింది. ఈ కోర్సు మెటీరియల్‌ని ఇన్స్టిట్యూట్ యొక్క ముందస్తు సమ్మతి మరియు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, పాక్షికంగా లేదా మొత్తంగా వాణిజ్య ప్రయోజనం కోసం ఉపయోగించకూడదు.

కంటెంట్‌లు అమలులోఉన్న ఉత్తమమైన పద్ధతులపై ఆధారపడి ఉంటాయి. ఇవి చట్టపరమైన లేదా ఇతర వివాదాల విషయంలో వివరణలు లేదా పరిష్కారాలను ఇవ్వడానికి ఉద్దేశించబడలేదు.

ఇది సూచనాత్మక స్టడీ మెటీరియల్ మాత్రమే. పరీక్షలోని ప్రశ్నలు కేవలం ఈ స్టడీ మెటీరియల్ నుండి మాత్రమే వస్తాయని అనుకోవద్దు.

ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించినది ఏదైనా కమ్యూనికేషన్ కవర్ పేజీలో పేర్కొన్న సబ్జెక్ట్ టైటిల్ మరియు ఏకైక ప్రచురణ సంఖ్యను ప్రస్తావిస్తూ ctd@iii.org.in చిరునామాకు పంపవచ్చు.

ప్రచురించినది: సెక్రటరీ జనరల్, ఇన్సూరెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, G- బ్లాక్, ప్లాట్ C-46, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E) ముంబై – 400 051

# ముందుమాట

ఇన్సూరెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, (ఇన్స్టిట్యూట్) ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా **(ఐ.ఆర్.డి.ఎ.ఐ.)** సూచించిన సిలబస్ ఆధారంగా బీమా ఏజెంట్ల కోసం ఈ కోర్సు మెటీరియల్‌ని అభివృద్ధి చేసింది. కోర్సు మెటీరియల్‌ను తయారు చేయడంలో ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్నారు.

ఈ కోర్సు లైఫ్, జనరల్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది, సంబంధిత వ్యాపార రంగంలోని ఏజెంట్‌లు వారి వృత్తిని సరైన కోణంలో అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

కోర్సు నాలుగు విభాగాలుగా నిర్మితమైంది. ఏజెంట్లు కావాలని కోరుకునే వారికి ప్రత్యేక విభాగాలు అందించబడ్డాయి. **(1)** అవలోకనం - బీమా ఏజెంట్లు తెలుసుకోవలసిన బీమా సూత్రాలు, చట్టపరమైన సూత్రాలు మరియు రెగ్యులేటరీ విషయాలను కవర్ చేసే ఒక సాధారణ విభాగం. **(2)** లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు, **(3)** జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు మరియు **(4)** హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు కావాలని ఆకాక్షించేవారికి అందించారు.

విద్యార్థులకు పరీక్షపత్రం ఆకృతి మరియు అడిగే ఆబ్జెక్టివ్ ప్రశ్నల రకాల గురించి ఒక అవగాహన ఇవ్వడానికి కోర్సులో మోడల్ ప్రశ్నల ఉదాహరణ చేర్చబడింది. మోడల్ ప్రశ్నలు వారు నేర్చుకున్న వాటిని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.

భీమా గతిశీల వాతావరణంలో పనిచేస్తుంది. మార్కెట్‌లో జరిగే మార్పుల విషయంలో ఏజెంట్లు అప్‌డేట్‌గా ఉండాలి. వారు వ్యక్తిగత అధ్యయనం మరియు సంబంధిత బీమా సంస్థలు ఏర్పాటు చేసిన అంతర్గత శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.

ఈ పనిని ఇన్‌స్టిట్యూట్‌కి అందించినందుకు **ఐ.ఆర్.డి.ఎ.ఐ.**కి ధన్యవాదాలు. మెటీరియల్‌ని అధ్యయనం చేయడానికి ఆసక్తి ఉన్న వారందరికీ బీమా మార్కెటింగ్‌లో విజయం చేకూరాలని ఇన్స్టిట్యూట్ కోరుకుంటోంది.

# విషయ పట్టిక


| అధ్యాయం సం. | పేరు | పేజీ సం. |
|---|---|---|
| **విభాగం** | **జనరల్ ఇన్సూరెన్స్** | |
| G-01 | సాధారణ బీమా డాక్యుమెంటేషన్ | 2 |
| G-02 | అండర్‌రైటింగ్ మరియు రేట్ మేకింగ్ | 24 |
| G-03 | వ్యక్తిగత మరియు రిటైల్ బీమా | 37 |
| G-04 | కమర్షియల్ ఇన్సూరెన్స్ | 51 |
| G-05 | సాధారణ బీమా క్లెయిమ్‌లు | 86 |
| **విభాగం** | **అనుబంధాలు** | |
| A-01 | అనుబంధాలు - నమూనా ప్రతిపాదన ఫారమ్‌లు మరియు క్లెయిమ్‌ల ఫారమ్‌లు | 98 |

# విభాగం

# సాధారణ బీమా ( జనరల్ ఇన్సూరెన్సు)

# అధ్యాయం G-01

# సాధారణ బీమా డాక్యుమెంటేషన్

**అధ్యాయ పరిచయం**

అధ్యాయం 7లో చర్చించినట్లుగా ప్రపోజల్ ఫారమ్‌లో బీమా కోసం అందించే రిస్కుని అంగీకరించడానికి బీమా కంపెనీకి ఉపయోగపడే సమాచారం ఉంటుంది.

బీమా వివిధ శాఖలలో, బీమా చేయబడిన విషయం, బీమా కవరేజ్ రకం మరియు ఉత్పన్నమయ్యే క్లెయిమ్‌ల రకాల ఆధారంగా డాక్యుమెంటేషన్ అవసరాలు భిన్నంగా ఉన్నాయని మనం గమనించాము.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. ప్రపోజల్ ఫారాలు
B. ప్రపోజల్ అంగీకారం (అండర్‌రైటింగ్)
**C.** ప్రీమియం రసీదు
D. కవర్ నోట్స్‌పాలసీ డాక్యుమెంట్ /ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ /
E. వారెంటీలు
F. ఎండార్స్మెంట్లు (మార్పుల ఆమోదాలు)
G. పాలసీల వివరణ
H. రెన్యువల్ నోటీసు

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు ఇవి చేయగలరు:

a) ప్రపోజల్ ఫారమ్‌లోని విషయాలను వివరించడం.
b) ప్రాస్పెక్టస్ ప్రాముఖ్యతను వివరించడం.
c) ప్రీమియం రసీదుని అర్థం చేసుకోవడం.
d) బీమా పాలసీ డాక్యుమెంట్‌లోని టెర్మ్స్ (పారిభాషిక పదాలు) మరియు వర్డింగ్స్ ని వివరించడం.
e) పాలసీ షరతులు మరియు వారెంటీలను చర్చించడం.
f) ఎండార్స్‌మెంట్‌లు ఎందుకు జారీ చేయబడతాయో చెప్పగలగడం.
g) రెన్యువల్ నోటీసులు ఎందుకు జారీ చేయబడ్డాయో చెప్పగలగడం.

## A. ప్రపోజల్ ఫారాలు

ప్రపోజల్ ఫారమ్‌లో బీమా కంపెనీకి బీమా కోసం అందించే రిస్క్‌ని అంగీకరించడానికి ఉపయోగపడే సమాచారం ఉంటుంది. అత్యంత చిత్తశుద్ధి (utmost good faith) అనే సూత్రం, మరియు ముఖ్య సమాచారాన్ని వెల్లడి చేసే బాధ్యత బీమా ప్రపోజల్ ఫారమ్‌తో ప్రారంభమవుతుంది.

### ఉదాహరణ

బీమా చేసిన వ్యక్తి అలారంను నిర్వహించాల్సిన అవసరం ఉన్నట్లయితే లేదా తన బంగారు ఆభరణాల షోరూమ్‌లో ఆటోమేటిక్ అలారం సిస్టమ్ ఉందని పేర్కొన్నట్లయితే, అతను దానిని వెల్లడి చేయడమే కాకుండా, పాలసీ పిరియడ్  మొత్తంలో అది పూర్తిగా పని చేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలి. ఈ వాస్తవాల ఆధారంగా ప్రతిపాదన (ప్రపోజల్ ) ని అంగీకరించి, తదనుగుణంగా రిస్క్‌ని నిర్ణయించే బీమా సంస్థకు అలారం ఉనికి అనేది అతి ముఖ్య సమాచారం.

### 1. ప్రపోజల్ ఫారంలో ప్రశ్నల స్వభావం (Nature of questions in a proposal form)

ప్రపోజల్ ఫారమ్‌లోని ప్రశ్నల సంఖ్య, వాటి స్వభావం సంబంధిత బీమా తరగతిని బట్టి మారుతూ ఉంటాయి.

**i.** ఫైర్ ఇన్సూరెన్స్ ప్రపోజల్ ఫారాలు సాధారణంగా గృహాలు, దుకాణాలు మొదలైన సాపేక్షంగా సాధారణ (సింపుల్ )/ ప్రామాణిక (స్టాండర్డ్) నష్టాలకు ఉపయోగించబడతాయి. భారీ పారిశ్రామిక నష్టాల కోసం, ప్రమాదాన్ని అంగీకరించే ముందు బీమా కంపెనీ ద్వారా రిస్కు పరిశీలన చేయడం జరుగుతుంది. నిర్దిష్ట సమాచారాన్ని సేకరించేందుకు ప్రపోజల్ ఫారమ్‌తో పాటు ప్రత్యేక ప్రశ్నాపత్రం కొన్నిసార్లు ఉపయోగించబడుతుంది.

ఫైర్ ఇన్సూరెన్స్ ప్రపోజల్ ఫారమ్ ఇతర విషయాలతో పాటు, క్రింది సమాచారాన్ని కలిగి ఉండే ఆస్తి వివరణను కోరుతుంది:

- ✓ బయటి గోడలు, మరియు పైకప్పు కన్ స్ట్రక్షన్ , అంతస్తుల సంఖ్య
- ✓ భవనంలో ప్రతి పోర్షన్ ఆక్యుపేషన్ (ఎవరు వాడుతున్నారు)
- ✓ ప్రమాదకర వస్తువులు (hazardous goods) ఉండడం
- ✓ ముడి పదార్థం (raw material) & పూర్తయిన వస్తువుల (finished goods) తో సహా తయారీ ప్రక్రియ  (Process of manufacture)
- ✓ బీమా కోసం ప్రతిపాదించిన మొత్తాలు

✓ బీమా పిరియడ్ మొదలైనవి.

ii. మోటారు బీమా కోసం, వాహనం, దాని కార్యకలాపాలు, తయారీ మరియు మోసే సామర్థ్యం, యజమాని ద్వారా ఎలా నిర్వహణ చేయబడుతోందనే విషయంగా ప్రశ్నలు వేస్తారు, మరియు సంబంధిత బీమా చరిత్ర అడుగుతారు.

iii. ఆరోగ్యం, వ్యక్తిగత ప్రమాదం మరియు ప్రయాణ బీమా వంటి పర్సనల్ లైన్స్ లో ప్రపోజర్ ఆరోగ్యం, జీవన విధానం, అలవాట్లు, ముందు నుంచీ ఉన్న ఆరోగ్య పరిస్థితులు, వైద్య చరిత్ర, వంశపారంపర్య లక్షణాలు, గత బీమా అనుభవం మొదలైన వాటి గురించి సమాచారాన్ని పొందడానికి ప్రపోజల్ ఫారాలు రూపొందించబడ్డాయి.

iv. వివిధ రకాల ఇతర బీమాలలో, ప్రపోజల్ ఫారాలు తప్పనిసరి మరియు అవన్నీ కూడా సాధారణ న్యాయ విధి (common law duty of good faith) అయిన అత్యంత చిత్తశుద్ధిని తెలియజేసే ప్రకటనను కలిగి ఉంటాయి.

2. **ప్రపోజల్ లోని అంశాలు (Elements of a proposal)**

i. **ప్రపోజర్ పూర్తి పేరు (Proposer's name in full)**

ప్రపోజర్ తనను తాను నిస్సందేహంగా గుర్తించగలగాలి. బీమా కంపెనీ తన కాంట్రాక్ట్ ఎవరితో కుదుర్చుకుందో తెలుసుకోవడం ముఖ్యం, తద్వారా పాలసీ క్రింద ప్రయోజనాలు బీమా చేసిన వ్యక్తికి మాత్రమే అందుతాయి.

ii. ప్రపోజర్ చిరునామా మరియు సంప్రదింపు వివరాలు **(Proposer's address and contact details)**

ప్రపోజర్ చిరునామా మరియు సంప్రదింపు వివరాలను సేకరించడానికి పైన పేర్కొన్న కారణాలు వర్తిస్తాయి.

iii. **ప్రపోజర్ వృత్తి (profession), జీవనోపాధి (occupation)లేదా వ్యాపారం**

ఆరోగ్యం మరియు వ్యక్తిగత ప్రమాద బీమా వంటి కొన్ని సందర్భాల్లో ప్రపోజర్ వృత్తి, జీవనోపాధి లేదా వ్యాపారం ముఖ్యమైనవి, ఎందుకంటే అవి రిస్కు స్వభావం తెలియజేస్తాయి.

iv. **బీమా విషయంగా వివరాలు మరియు గుర్తింపు**

బీమా కోసం ప్రతిపాదించబడిన విషయాన్ని ప్రపోజర్ స్పష్టంగా పేర్కొనవలసి ఉంటుంది.

**ఉదాహరణ**

ప్రపోజర్ కి ఇవి ఉంటే పేర్కొనవలసి ఉంటుంది:

i. ప్రైవేట్ కారు [ఇంజిన్ నెంబర్, ఛాసిస్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్ వంటి గుర్తింపుతో] లేదా

ii. నివాస గృహం [దాని పూర్తి చిరునామా మరియు గుర్తింపు సంఖ్యలతో] లేదా

iii. విదేశీ ప్రయాణం [ఎవరి ద్వారా, ఎప్పుడు, ఏ దేశానికి, ఏ ప్రయోజనం కోసం] లేదా

iv. ఒక వ్యక్తి ఆరోగ్యం, కేసుని బట్టి [వ్యక్తి పేరు, చిరునామా మరియు గుర్తింపుతో] మొదలైనవి

v. బీమా చేయబడిన మొత్తం, పాలసీ క్రింద బీమా కంపెనీ బాధ్యతకి గల పరిమితిని సూచిస్తుంది అందువల్ల అన్ని ప్రపోజల్ ఫారాలలోనూ అది సూచించబడాలి.

vi. మునుపటి మరియు ప్రస్తుత బీమా: సాధారణ అధ్యాయాలలో చూసినట్లుగా, ప్రపోజర్ తన మునుపటి బీమాల గురించిన వివరాలను బీమా సంస్థకు తెలియజేయాలి.

ప్రాపర్టీ ఇన్సూరెన్సులో, బీమా చేసినవారు వివిధ బీమా సంస్థల నుండి పాలసీలను తీసుకునే అవకాశం ఉంది మరియు నష్టం జరిగినప్పుడు, ఒకటి కంటే ఎక్కువ బీమా సంస్థల నుండి క్లెయిమ్ చేయవచ్చు. బీమా చేసిన వ్యక్తి జరిగిన నష్టపరిహారం నిరోధించేందుకు మాత్రమే పొందేందుకు మరియు అదే రిస్క్ కోసం మల్టిపుల్ బీమా పాలసీల వల్ల గెయిన్ /ప్రాఫిట్ పొందకుండా ఉండేలా సహకార సూత్రం (principle of contribution) వర్తింపజేసేందుకు ఈ సమాచారం అవసరం.

ఇంకా, వ్యక్తిగత ప్రమాద బీమాలో, బీమాదారు అదే బీమా చేసిన వ్యక్తి తీసుకున్న ఇతర PA పాలసీల క్రింద బీమా చేయబడిన మొత్తాన్ని బట్టి కవరేజీ మొత్తాన్ని (సమ్ అష్యూర్డ్) పరిమితం చేయాలనుకుంటారు.

**vii. నష్టం అనుభవం (Loss experience)**

ఒక ప్రపోజర్ బీమా చేయబడినా చేయబడకున్నా తాను /ఆమె అనుభవించిన అన్ని నష్టాల పూర్తి వివరాల్ని ప్రకటించవలసిందిగా కోరటం జరుగుతుంది. ఇది బీమాకు సంబంధించిన విషయం గురించి మరియు బీమా చేసిన వ్యక్తి గతంలో రిస్కుని ఎలా నిర్వహించాడు అనే దాని గురించి బీమా సంస్థకు సమాచారాన్ని అందిస్తుంది. అండర్‌రైటర్లు అటువంటి సమాధానాల నుండి ప్రమాదాన్ని బాగా అర్థం చేసుకోవచ్చు మరియు రిస్క్ ఇన్‌స్పెక్షన్లను నిర్వహించడం లేదా మరిన్ని వివరాలను సేకరించడంపై నిర్ణయం తీసుకోగలరు.

viii. బీమా చేసిన వారి ద్వారా డిక్లరేషస్ (Declaration by insured)

ప్రపోజల్ ఫారమ్ ఉద్దేశ్యం బీమా కంపెనీలకు మొత్తం వాస్తవ సమాచారాన్ని అందించడం కాబట్టి, **ఫారమ్‌లో బీమా చేసిన వ్యక్తి తాను ఇచ్చిన సమాధానాలు నిజమైనవీ మరియు ఖచ్చితమైనవని డిక్లరేషస్ ను కలిగి ఉంటుంది మరియు ఫారమ్ బీమా కాంట్రాక్ట్‌కి ఆధారం అని తాను అంగీకరిస్తున్నట్టు అర్థం.** ఏదైనా తప్పు సమాధానం రాయబడితే అది బీమా కంపెనీలకు ఒప్పందాన్ని రద్దు చేసే హక్కును ఇస్తుంది. అన్ని ప్రపోజల్ ఫారమ్‌లకూ సాధారణంగా ఉండే ఇతర విభాగాలు **సంతకం, తేదీ, మరియు కొన్ని సందర్భాల్లో ఏజెంట్ సిఫార్సుకు సంబంధించినవి.**

## B. ప్రపోజల్ అంగీకారం )అండర్‌రైటింగ్ (

ముందు చూసినట్లుగా, పూర్తయిన ప్రపోజల్ ఫారమ్ విస్తృతంగా క్రింది సమాచారాన్ని అందిస్తుంది:

- ✓ బీమా చేసిన వారి వివరాలు
- ✓ విషయం గురించిన వివరాలు
- ✓ ఏ కవర్ రకం అవసరం
- ✓ నిర్మాణ రకం (quality of construction), నాణ్యత, వయస్సు, ఫైర్  పరికరాల ఉనికి, భద్రత ఏర్పాట్లు మొదలైన వాటితో సహా సానుకూల మరియు ప్రతికూల భౌతిక లక్షణాల వివరాలు,
- ✓ బీమా మరియు నష్టాల, మునుపటి చరిత్ర

ఆస్తి, మోటారు లేదా కార్గో బీమా విషయంలో, రిస్క్ స్వభావం మరియు విలువపై ఆధారపడి, అంగీకారానికి ముందు రిస్క్ యొక్క ప్రీ- ఇన్ స్పెక్షన్ సర్వేని కూడా బీమా సంస్థ ఏర్పాటు చేయవచ్చు. ప్రపోజల్లో అందుబాటులో ఉన్న సమాచారం, రిస్క్ పరీక్ష రిపోర్టు, అదనపు ప్రశ్నావళికి సమాధానాలు మరియు ఇతర పత్రాల (బీమా కంపెనీ ద్వారా అడగబడేవి) ఆధారంగా బీమా కంపెనీలు తమ నిర్ణయాన్ని తీసుకుంటాయి. అప్పుడు బీమా కంపెనీ రిస్క్ ఫ్యాక్టర్‌కు వర్తించే రేటు గురించి నిర్ణయిస్తుంది మరియు వివిధ కొలమానాల ఆధారంగా ప్రీమియంను లెక్కిస్తుంది, అది బీమా చేసిన వ్యక్తికి తెలియజేయబడుతుంది. ప్రపోజల్స్ బీమా సంస్థ ద్వారా వేగంగానూ, సమర్థవంతంగానూ ప్రాసెస్ చేయబడతాయి మరియు వాటి  అన్ని నిర్ణయాలు వీలైనంత త్వరగా వ్రాతపూర్వకంగా తెలియజేయబడతాయి.

**నిర్వచనం**

**అండర్‌రైటింగ్**: పాలసీదారుల ప్రయోజనాల రక్షణ నిబంధనలు, 2017 ప్రకారం, కంపెనీ 15 రోజుల సమయంలో ప్రపోజల్ ని ప్రాసెస్ చేయాలి. ఏజెంట్ ఈ టైమ్‌లైన్ లను ట్రాక్ చేస్తూ, అంతర్గతంగా అనుసరించాలనీ బీమా చేస్తాడని భావింపబడుతున్న/బీమా చేయబడ్డ వ్యక్తితో కస్టమర్ సర్వీస్ రూపంగా అవసరమైనప్పుడల్లా తెలియజేయాలని ఆశింపబడుతుంది. ప్రపోజల్‌ని క్షుణ్ణంగా పరిశీలించి, అంగీకారం గురించి నిర్ణయించే ఈ మొత్తం ప్రక్రియను అండర్‌రైటింగ్ అంటారు.

*మీరేం నేర్చుకున్నారు* 1

పాలసీదారుల ప్రయోజనాల రక్షణ నిబంధనలు, 2017 ప్రకారం, బీమా కంపెనీ ___________ లోపల బీమా ప్రపోజల్ని ప్రాసెస్ చేయాలి.

I. 7 రోజులు

II. 15 రోజులు

III. 30 రోజులు

IV. 45 రోజులు

---

## C. ప్రీమియం రసీదు

**ప్రీమియం** అనేది బీమా కాంట్రాక్ట్ క్రింద, బీమా విషయానికి సంబంధించిన బీమా కోసం బీమా కంపెనీకి చెల్లించాల్సిన ప్రతిఫలం లేదా అమౌంట్. అధ్యాయం 4లో చర్చించినట్లుగా, బీమా చట్టంలోని సెక్షన్ 64 VB ప్రకారం **ప్రీమియం ముందుగానే బీమా కాంట్రాక్ట్ ప్రారంభ తేదీకి ముందే చెల్లించాలని ఏజెంట్ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.**

**ముఖ్యాంశాలు**

a) బీమా చట్టం-1938లోని సెక్షన్ 64 VB ప్రకారం, ప్రీమియం ముందుగానే అందుకోనంత వరకు లేదా నిర్ణీత పద్ధతిలో చెల్లించబడుతుందని హామీ ఇవ్వబడనంతవరకు లేదా ముందుగా డిపాజిట్ చేయబడనంత వరకు ఏ బీమా సంస్థా కూడా ఎలాంటి ప్రమాదాన్ని తీసుకోకూడదని నిర్దేశిస్తుంది. ఇన్సూరెన్స్ రూల్స్ 58 మరియు

59 కొన్ని పరిస్థితులలో ప్రీమియం అడ్వాన్స్ పేమెంట్ ఈ షరతుకు కొన్ని మినహాయింపులను పొందుపరిచినవి.

b) బీమా ఏజెంట్ బీమా పాలసీపై ప్రీమియంను బీమా సంస్థ తరపున సేకరిస్తే, అతను బ్యాంక్ మరియు పోస్టల్ సెలవులు మినహా వసూలు చేసిన ఇరవై నాలుగు గంటలలోపు తన కమీషన్ ను మినహాయించకుండా పూర్తిగా సేకరించిన ప్రీమియాన్ని బీమా కంపెనీలో డిపాజిట్ చేయాలి లేదా పోస్ట్ ద్వారా పంపాలి.

c) ప్రీమియం నగదు రూపేణా లేదా చెక్కు ద్వారా చెల్లించబడిన తేదీ నుండి మాత్రమే రిస్కుని పరిగణించవచ్చని కూడా చెప్పబడింది.

d) పోస్టల్ లేదా మనీ ఆర్డర్ లేదా పోస్ట్ ద్వారా పంపిన చెక్ ద్వారా ప్రీమియం పంపబడినప్పుడు, ఆ యా సందర్భాన్ని బట్టి మనీ ఆర్డర్ బుక్ చేయబడిన తేదీ లేదా చెక్ పోస్ట్ చేయబడిన తేదీన రిస్కును సంగ్రహించవచ్చు.

e) పాలసీని రద్దు చేయడం లేదా దాని నిబంధనలు మరియు షరతులను మార్చడం లేదా ఇతరత్రా కారణంగా బీమా చేసిన వ్యక్తికి ప్రీమియం ఏదైనా వాపసు చేయాల్సిన ఉంటే, దాన్ని బీమా కంపెనీ నేరుగా క్రాస్డ్ లేదా ఆర్డర్ చెక్ ద్వారా లేదా పోస్టల్ / మనీ ఆర్డర్ లేదా ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా చేసి సరైన రసీదును బీమా చేసిన వ్యక్తి నుండి బీమా కంపెనీ పొందాలి మరియు అటువంటి రిఫండ్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఏజెంట్ ఖాతాలో జమ చేయరాదు.

## D. కవర్ నోట్స్ /ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ /పాలసీ డాక్యుమెంట్

అండర్‌రైటింగ్ పూర్తయిన తర్వాత పాలసీ జారీ చేయడానికి కొంత సమయం పట్టవచ్చు. **పాలసీని సిద్ధం చేయడం పెండింగ్‌లో ఉన్నప్పుడు లేదా బీమా కోసం చర్చలు జరుగుతున్న సమయంలో తాత్కాలిక ప్రాతిపదికన కవర్ అందించడం అవసరం ఉన్నప్పుడు లేదా వర్తించే వాస్తవ రేటును నిర్ణయించడానికి స్థలాన్ని (premises) పరీక్ష చేస్తున్నప్పుడు,** పాలసీ క్రింద రక్షణను నిర్ధారించడానికి కవర్ నోట్ జారీ చేయబడుతుంది. ఇది కవర్ గురించిన వివరణను ఇస్తుంది. కొన్నిసార్లు, బీమా సంస్థలు కవర్ నోట్‌కు బదులుగా తాత్కాలిక బీమా కవర్‌ను నిర్ధారిస్తూ లేఖను జారీ చేస్తాయి.

కవర్ నోట్ స్టాంప్ చేయబడనప్పటికీ, కవర్ నోట్ పదజాలం సంబంధిత బీమా తరగతికి చెందిన బీమా కంపెనీ యొక్క పాలసీ సాధారణ నియమ నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉన్నాయని స్పష్టం చేస్తుంది. రిస్క్‌పై ఏవైనా వారంటీలు విధించబడితే, బీమా అటువంటి వారెంటీలకు లోబడి ఉంటుందని కవర్ నోట్‌లో

పేర్కొనబడుతుంది. ప్రత్యేక నిబంధనలు ఏవైనా వర్తిస్తే, కవర్ నోట్ వాటికి కూడా లోబడి ఉంటుంది. ఉదా. ఎగ్రీడ్ బ్యాంక్ క్లాజ్, డిక్లరేషన్ క్లాజ్ మొదలైనవి.

**కవర్ నోట్ లో క్రింది వివరాలు ఉంటాయి:**

a) బీమా చేసిన వ్యక్తి పేరు మరియు చిరునామా

b) సమ్ అష్యూర్డ్

c) బీమా చేయబడిన పిరియడ్

d) కవర్ చేయబడిన రిస్కు

e) రేటు మరియు ప్రీమియం: రేటు తెలియకపోతే, తాత్కాలిక ప్రీమియం

f) **కవర్ చేయబడిన రిస్కు వివరణ:** ఉదాహరణకు ఫైర్ కవర్ నోట్, భవనం గుర్తింపు వివరాలనీ, దాని కన్ స్ట్రక్షన్ మరియు ఆక్యుపెన్సీనీ సూచిస్తుంది.

g) కవర్ నోట్ క్రమ సంఖ్య

h) జారీ చేయబడిన తేది

i) **కవర్ నోట్ చెల్లుబాటు** సాధారణంగా పక్షం రోజుల పాటు గానీ లేక అరుదుగా 60రోజుల వరకు గానీ ఉంటుంది

**కవర్ నోట్స్ ప్రధానంగా మెరైన్ మరియు మోటారు వ్యాపార తరగతులలో ఉపయోగించబడతాయి.**

**1. మెరైన్ కవర్ నోట్స్**

పాలసీ జారీకి అవసరమైన స్టీమర్ పేరు, ప్యాకేజీల సంఖ్య లేదా ఖచ్చితమైన విలువ మొదలైన వివరాలు తెలియనప్పుడు ఇవి సాధారణంగా జారీ చేయబడతాయి. ఎగుమతులకు సంబంధించి కూడా, కవర్ నోట్ జారీ చేయబడవచ్చు. ఉదా. ఎగుమతిదారు ద్వారా రవాణా కోసం ఉద్దేశించిన నిర్దిష్ట పరిమాణంలో సరుకును రేవులకు పంపుతారు. తగినంత షిప్పింగ్ స్థలం లభించక, భద్రపరచడంలో ఇబ్బంది కారణంగా, ఉద్దేశించిన నౌక ద్వారా సరుకు రవాణా జరగదు. అందువల్ల, నిర్దిష్ట నౌక ద్వారా పంపబడే పరిమాణం తెలియదు. ఈ పరిస్థితులలో, పూర్తి వివరాలు అందుబాటులోకి వచ్చినప్పుడు మరియు బీమా కంపెనీకి తెలియజేసినప్పుడు రెగ్యులర్ పాలసీ జారీ చేయడానికి ముందు కవర్ నోట్ అవసరం కావచ్చు.

మెరైన్ కవర్ నోట్ ఈ క్రింది పంక్తులలో ఈ క్రింది వివరాలకు తగిన పదజాలంతో ఉండవచ్చు:

i. మెరైన్ కవర్ నోట్ నెంబర్

ii. జారీ చేసిన తేది

iii. బీమా చేసిన వ్యక్తి /సంస్థ పేరు

iv. కాలావధి చెల్లుబాటు

"అభ్యర్థించినట్లుగా, మీరు కంపెనీ పాలసీ యొక్క సాధారణ షరతులకు లోబడి రు.______________ వరకు కవర్ చేయబడతారు."

a) **నిబంధనలు** (క్లాజులు): ఇన్ స్టిట్యూట్ క్లాజ్‌ల ప్రకారం యుద్ధ SRCC సమ్మె, దొమ్మీ మొదలైన రిస్కులతో సహా ఇన్ స్టిట్యూట్ కార్గో క్లాజులు A, B లేదా C, కానీ 7 రోజుల రద్దు నోటీసుకు లోబడి ఉంటాయి.

b) షరతులు (**కండిషన్లు**): షిప్పింగ్ పత్రాలు అందగానే పాలసీ జారీ కోసం రసీదుపై సరఫరా చేయాల్సిన షిప్‌మెంట్ వివరాలు ఇవ్వాలి. డిక్లరేషన్ మరియు/లేదా స్టీమర్‌లో షిప్‌మెంట్‌కు ముందు నష్టం లేదా డేమేజి జరిగినప్పుడు, ఆ సరుకు విలువ వస్తువుల ప్రధాన ధర మరియు వాస్త**వంగా** అయ్యే ఖర్చులపై ఆధారపడుతుందని మరియు అంతమేరకే బీమా చేసిన వ్యక్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇందుమూలంగా అంగీకరించబడింది.

ఇన్ ల్యాండ్ (దేశంతర్గత) ట్రాన్సిట్‌కు సంబంధించి సాధారణంగా పాలసీ జారీకి అవసరమైన అన్ని సంబంధిత వివరాలు అందుబాటులో ఉండడం వల్ల కవర్ నోట్ చాలా అరుదుగా అవసరం అవుతుంది. అయితే, కొన్ని సందర్భాల్లో కవర్ నోట్‌లు జారీ చేయబడి, కార్గో, ట్రాన్సిట్ మొదలైన వాటి పూర్తి వివరణను అందిన తర్వాత పాలసీ ద్వారా మార్పిడి చేయబడవచ్చు.

**2. మోటార్ కవర్ నోట్స్**

ఇవి సంబంధిత కంపెనీలు సూచించిన ఫారమ్ లో జారీ చేయబడతాయి, మోటారు కవర్ నోట్ ఆపరేటివ్ క్లాజు క్రింది విధంగా చదవవచ్చు:

"క్రింద సూచించిన ఫారమ్‌లో వివరించబడిన బీమా చేసిన వ్యక్తి, అందులో వివరించిన మోటారు వాహనం(ల)కి సంబంధించి సాధారణంగా వర్తించే ....... పాలసీ (క్రింద పేర్కొన్న ఏవైనా ప్రత్యేక షరతులకు లోబడి) బీమా కోసం ప్రతిపాదించి మరియు రూ. .... మొత్తాన్ని ప్రీమియంగా చెల్లించిన తర్వాత మరియు కవర్‌ను కంపెనీ వ్రాతపూర్వక నోటీసు ద్వారా రద్దు చేయడం వల్ల బీమా ఆగిపోతే తప్ప, కంపెనీ నిబంధనల ప్రకారం ఆ రిస్క్

కవర్ చేయబడి ఉంటుంది మరియు ఆ విధంగా రద్దు చేయవలసి వస్తే మాత్రం బీమా కోసం చెల్లించాల్సిన ప్రీమియం దామాషా కొంత భాగం కంపెనీ రిస్కులో ఉన్న సమయానికి ఛార్జ్ చేయబడుతుంది."

మోటారు కవర్ నోట్ సాధారణంగా క్రింది వివరాలను కలిగి ఉంటుంది:

a) రిజిస్ట్రేషన్ గుర్తు మరియు సంఖ్య, లేదా బీమా చేయబడిన వాహనాల వివరణ/ క్యూబిక్ కెపాసిటీ/ మోసుకెళ్లే సామర్థ్యం/ తయారీ/ తయారీ సంవత్సరం, ఇంజిన్ నెంబర్, ఛాసిస్ నెంబర్

b) బీమా చేసిన వ్యక్తి పేరు మరియు చిరునామా

c) చట్టం ప్రయోజనం కోసం బీమా ప్రారంభించిన తేదీ మరియు సమయం. సమయం...., తేదీ....

d) బీమా గడువు ముగిసే తేదీ

e) డ్రైవింగ్ చేయడానికి అర్హులైన వ్యక్తులు లేదా వ్యక్తుల తరగతులు

f) వినియోగానికి పరిమితులు (లిమిటేషన్స్)

g) అదనపు రిస్కులు, ఏవైనా ఉంటే అవి.

మోటార్ కవర్ నోట్ మోటారు వాహనాల చట్టం, 1988లోని X మరియు XI అధ్యాయాల నిబంధనలకు అనుగుణంగా జారీ చేయబడిందని తెలియజేసే ధృవీకరణ పత్రాన్ని పొందుపరిచింది.

**ముఖ్యాంశాలు**

కవర్ నోట్ చెల్లుబాటును ఒకేసారి 15 రోజుల పాటు పొడిగించవచ్చు, కానీ ఏ సందర్భంలోనైనా కవర్ నోట్ మొత్తం చెల్లుబాటు పిరియడ్ అరవై రోజులకు మించకూడదు.

**గమనిక:** కవర్ నోట్ వర్డింగ్స్ బీమా సంస్థ నుండి బీమా సంస్థకు మారవచ్చు.

కవర్ నోట్స్ వాడకాన్ని చాలా కంపెనీలు నిరుత్సాహపరుస్తున్నాయి. ఆధునిక టెక్నాలజీ పాలసీ డాక్యుమెంట్‌ను వెంటనే జారీ చేయడానికి వీలు కల్పిస్తుంది.

### 3. బీమా సర్టిఫికెట్ - మోటార్ బీమా

రుజువు చేయవలసిన సందర్భాలలో బీమా సర్టిఫికెట్ చూపిస్తే అది బీమా ఉన్నట్టు తెరియబరుస్తుంది. ఉదాహరణకు మోటారు బీమాలో, పాలసీకి అదనంగా, మోటారు వాహనాల చట్టం ప్రకారం అవసరమైన బీమా సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **ఈ సర్టిఫికెట్ పోలీసు మరియు రిజిస్ట్రేషన్ అధికారులకు బీమా రుజువును**

**అందిస్తుంది.** ప్రైవేట్ కార్ల కోసం ముఖ్యమైన ఫీచర్లను చూపుతున్న ఒక నమూనా సర్టిఫికెట్ దిగువన చూపించబడింది.

మోటారు వాహనాల చట్టం, **1988**

**బీమా ధృవీకరణపత్రం**

సర్టిఫికెట్ నెం. పాలసీ నెం.

1. రిజిస్ట్రేషన్ గుర్తు మరియు సంఖ్య, రిజిస్ట్రేషన్ స్థలం, ఇంజన్ నెం./ఛాసిస్ నెం./ తయారీ/తయారీ సంవత్సరం.
2. బాడీ రకం/ C.C/ సీటింగ్ కెపాసిటీ/ నెట్ ప్రీమియం/ రిజిస్ట్రేషన్ అథారిటీ పేరు,
3. భౌగోళిక ప్రాంతం - భారతదేశం. `
4. బీమా చేసిన వ్యక్తి వెల్లడించిన విలువ (IDV)
5. బీమా చేసినవారి పేరు వ్యాపారం లేదా వృత్తి పేరు మరియు చిరునామా.
6. చట్ట ప్రయోజనం కోసం బీమా ప్రారంభించిన ప్రభావవంతమైన తేదీ. .......... నుండి .......... 'O' గంటల నుంచి
7. బీమా గడువు ముగిసే తేదీ: ............... అర్ధరాత్రి
8. డ్రైవ్ చేయడానికి అర్హులైన వ్యక్తులు లేదా వ్యక్తుల తరగతులు.

క్రింది వాటిలో ఎవరైనా:

(a) బీమా చేయబడినవారు:

(b) బీమా చేసిన వ్యక్తి ఆర్డర్‌పై లేదా అతని అనుమతితో డ్రైవింగ్ చేస్తున్న ఎవరైనా వేరే వ్యక్తి

డ్రైవింగ్ చేసే వ్యక్తి ప్రమాద సమయంలో సమర్థవంతమైన డ్రైవింగ్ లైసెన్సుని కలిగి ఉండి, మరియు అలాంటి లైసెన్సుని కలిగి ఉండటానికీ లేదా పొందటానికీ అనర్హుడు కాకుండా ఉండాలి. ఆమోదయోగ్యమైన లెర్నర్ లైసెన్స్ కలిగి ఉన్న వ్యక్తి కూడా వాహనాన్ని నడపవచ్చు కానీ అలాంటి వ్యక్తి సెంట్రల్ మోటారు వాహనాల నియమాలు 1989లోని రూల్ 3 అవసరాన్ని సంతృప్తిపరచాలి.

**వినియోగానికి పరిమితులు**

పాలసీలో ఇవి తప్ప అన్ని ఇతర ప్రయోజనాల కోసం కవర్ అవుతుంది :

(a) హైర్ (Hire) లేదా రివార్డు;

(b) సరుకుల రవాణా (పర్సనల్ లగేజి కాకుండా)

(c) ఆర్గనైజ్డ్ రేసింగ్,

(d) రేస్ మేకింగ్ making,

(e) స్పీడ్ టెస్టింగ్

(f) రిలయబిలిటీ ట్రయల్స్

(g) మోటార్ ట్రేడ్ కు సంబంధించి ఏదైనా ప్రయోజనం.

ఈ సర్టిఫికేట్‌కు సంబంధించిన పాలసీ అలాగే ఈ సర్టిఫికెట్ ఆఫ్ ఇన్సూరెన్స్ మోటారు వాహనాల చట్టం, 1988లోని చాప్టర్ X మరియు అధ్యాయం XIలోని నిబంధనలకు అనుగుణంగా జారీ చేయబడిందని నేను/మేము దీని ద్వారా ధృవీకరిస్తున్నాము

పరిశీలించబడినవి .

(అధీకృత బీమా సంస్థ)

**సంబంధిత అధికారుల పరిశీలన (scrutiny) కోసం వాహనంలో ఎల్లవేళలా మోటారు ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ తీసుకెళ్లాలి.**

**4. పాలసీ డాక్యుమెంట్**

**పాలసీ అనేది బీమా కాంట్రాక్ట్‌కి సంబంధించిన సాక్ష్యాన్ని అందించే అధికారిక డాక్యుమెంట్.** ఈ డాక్యుమెంట్ ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899లోని నిబంధనలకు అనుగుణంగా స్టాంప్ చేయబడాలి.

సాధారణ బీమా పాలసీ సాధారణంగా వీటిని కలిగి ఉంటుంది:

a) సబ్జెక్ట్ విషయంలో బీమా చేయదగిన ఆసక్తి ఉన్న బీమా చేసిన వ్యక్తి లేదా ఇతర వ్యక్తి యొక్క పేరు(లు) మరియు చిరునామా(లు) మరియు;

b) బీమా చేయబడిన ఆస్తి లేదా ఆసక్తి పూర్తి వివరణ;

c) పాలసీ క్రింద బీమా చేయబడిన ఆస్తి లేదా పాలసీ క్రింద బీమా చేయబడిన ఆసక్తుల మరియు తగిన చోట, సంబంధిత బీమా విలువలు;

d) బీమా పిరియడ్;

e) బీమా మొత్తాలు (Sums insured);

f) కవర్ చేయబడ్డ ప్రమాదాలు మరియు మినహాయింపులు (exclusions);

g) ఏదైనా వర్తించే అదనం/తగ్గింపు (excess/deductible);

h) చెల్లించవలసిన ప్రీమియం మరియు ప్రీమియం తాత్కాలికంగా సర్దుబాటు చేయబడిన చోట, ప్రీమియం సర్దుబాటు ఆధారం;

i) పాలసీ నిబంధనలు, షరతులు మరియు వారెంటీలు;

j) పాలసీ క్రింద క్లెయిమ్‌కు దారితీసే అవకాశం ఉన్న ఆకస్మికత (కంటింజెన్సీ) సంభవించినప్పుడు బీమా చేసిన వ్యక్తి తీసుకోవలసిన చర్య;

k) క్లెయిమ్‌కు దారితీసే సంఘటన జరిగినప్పుడు బీమా **చేసిన** విషయానికి సంబంధించి బీమా చేసిన వ్యక్తి యొక్క బాధ్యతలు మరియు ఆ పరిస్థితులలో బీమా కంపెనీ హక్కులు;

l) ఏవైనా ప్రత్యేక నిబంధనలు,;

m) తప్పు సమాచారం ఇవ్వడం, మోసగించడం, వాస్తవాలను వెల్లడి చేయకపోవడం లేదా బీమా చేసిన వ్యక్తి సహకరించకపోవడం వంటి కారణాలతో పాలసీని రద్దు చేసే నిబంధన;

n) పాలసీకి సంబంధించి అన్ని సమాచారాలూ పంపాల్సిన బీమా కంపెనీ చిరునామా;

o) యాడ్-ఆన్ కవర్లు మరియు/ లేదా ఎండార్స్‌మెంట్స్ (ఆమోదాలు) ఏవైనా ఉంటే వాటి వివరాలు;

p) ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం (Redressal mechanism) మరియు అంబుడ్స్‌మన్ చిరునామా వివరాలు

### *మీరేం నేర్చుకున్నారు* 1

కవర్ నోట్స్‌కు సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది నిజం?

I. జీవిత బీమాలో కవర్ నోట్లు ప్రధానంగా ఉపయోగించబడతాయి

II. సాధారణ బీమా అన్ని కేటగిరీల్లోనూ కవర్ నోట్‌లు ప్రధానంగా ఉపయోగించబడతాయి

III. కవర్ నోట్స్ ప్రధానంగా ఆరోగ్య బీమాలో ఉపయోగించబడతాయి

IV. సాధారణ బీమా మెరైన్ మరియు మోటారు తరగతులలో కవర్ నోట్లు ప్రధానంగా ఉపయోగించబడతాయి

## E. వారెంటీలు

**వారంటీ అనేది పాలసీలో స్పష్టంగా పేర్కొన్న షరతు, కాంట్రాక్ట్ చెల్లుబాటు కోసం** దీనికి **అక్షరాలా కట్టుబడి ఉండాలి. వారంటీ అనేది వేరే ప్రత్యేక డాక్యుమెంట్ కాదు. ఇది కవర్ నోట్స్ మరియు పాలసీ డాక్యుమెంట్ రెండింటిలోనూ భాగం.** ఇది కాంట్రాక్ట్‌కి ఒక ముందస్తు షరతు. ఇది రిస్కుకి సంబంధించినది అవునా కాదా అనే దానితో సంబంధం లేకుండా ఖచ్చితంగా, అక్షరాలా తప్పనిసరిగా పాటించాలి, అందుకు అనుగుణంగా వ్యవహరించాలి. ఒక వారంటీని ఉల్లంఘించినట్లయితే, ఉల్లంఘన నిర్దిష్ట నష్టానికి కారణం కాలేదని లేదా దోహదపడలేదని స్పష్టంగా నిర్ధారించబడినప్పుడు కూడా బీమా కంపెనీల ఇష్టానుసారం పాలసీ రద్దు చేయబడవచ్చు. ఏదేమైనప్పటికీ, ఆచరణలో, వారంటీ ఉల్లంఘన పూర్తిగా సాంకేతిక స్వభావాన్ని కలిగి ఉండి, ఏ విధంగానూ నష్టానికి దోహదం చేయకపోతే లేదా తీవ్రతరం చేయకపోతే, కంపెనీ పాలసీ మరియు నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం బీమా కంపెనీలు తమ అభీష్టానుసారం క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయవచ్చు.

**1. ఫైర్ ఇన్సూరెన్స్ వారెంటీలు (కొన్ని ఉదాహరణలు) క్రింద ఇవ్వబడ్డాయి**

పాలసీ అమలు సమయంలో బీమా చేయబడిన ఆవరణలో ఎలాంటి ప్రమాదకరమైన వస్తువులూ నిల్వ చేయబడవని హామీ ఇవ్వబడింది.

**సైలెంట్ రిస్క్:** బీమా చేయబడిన ఆవరణలో వరుసగా 30 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఎటువంటి తయారీ కార్యకలాపాలు నిర్వహించబడవని హామీ ఇవ్వబడింది (Warranted).

**సిగరెట్ ఫిల్టర్ తయారీ:** ఆవరణలో $30^{0}C$ కంటే తక్కువ ఫ్లాష్ పాయింట్‌ని కలిగి ఉండే ద్రావకాలు (solvents) ఉపయోగించబడవు/ నిల్వ చేయబడవని హామీ ఇవ్వబడింది.

**2.** మెరైన్ ఇన్సూరెన్సులో, వారంటీ ఈ క్రింది విధంగా నిర్వచించబడింది: "ప్రామిసరీ వారెంటీ, అంటే, హామీ ఇచ్చిన వ్యక్తి కొన్ని నిర్దిష్టమైన పనిని చేయవలసి ఉంటుంది లేదా చేయకూడదని లేదా కొన్ని షరతులు నెరవేర్చబడతాయని చేపట్టే వారంటీ, లేదా దీని ద్వారా అతను నిర్దిష్ట వాస్తవాల ఉనికిని ధృవీకరిస్తాడు లేదా తిరస్కరిస్తాడు."

**మెరైన్ కార్గో ఇన్సూరెన్సులో**, వస్తువులు (ఉదా. టీ) టిన్ -లైన్డ్ కేస్‌లలో ప్యాక్ చేయవలసిందిగా **ఒక వారంటీ** చేర్చబడుతుంది (inserted). మెరైన్ హల్ ఇన్సూరెన్సులో, బీమా చేయబడిన నౌక ఒక నిర్దిష్ట ప్రాంతంలో నావిగేట్ చేయదని వారంటీని చొప్పించడం ద్వారా, బీమా కంపెనీకి తాను కవర్ అందించడానికి అంగీకరించిన రిస్క్ గురించి ఒక అవగాహన ఉండేలా చేస్తుంది. వారంటీని ఉల్లంఘించినట్లయితే (breach), మొదట

అంగీకరించిన రిస్క్ మారిపోతుంది కాబట్టి, ఉల్లంఘన తేదీ నుండి తదుపరి బాధ్యత నుండి తనను తాను విడుదల చేసుకోవడానికి బీమా కంపెనీ అనుమతి లభిస్తుంది.

3. **బర్గ్లరీ ఇన్సూరెన్సులో**, ఆస్తికి ఇరవై నాలుగు గంటల పాటు వాచ్‌మెన్ కాపలాగా ఉండాలని హామీ ఇవ్వబడుతుంది. పాలసీకి అనుబంధించబడిన వారెంటీలకు కట్టుబడి ఉంటే మాత్రమే పాలసీ రేట్లు, నిబంధనలు మరియు షరతులు, మార్పు లేకుండా కొనసాగుతాయి.

## *మీరేం నేర్చుకున్నారు 2*

వారంటీకి సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?

I. వారంటీ అనేది పాలసీలో ఎప్పుడూ పేర్కొనని షరతు

II. పాలసీ డాక్యుమెంట్‌లో వారంటీ ఒక భాగం

III. ఒక వారంటీ ఎల్లప్పుడూ బీమా చేసిన వ్యక్తికి విడిగా తెలియజేయబడుతుంది మరియు పాలసీ డాక్యుమెంట్‌లో భాగం కాకూడదు

IV. వారంటీని ఉల్లంఘించినప్పటికీ క్లెయిమ్‌లు చెల్లించబడతాయి

---

## F. ఆమోదాలు (Endorsements)

పాలసీలను స్టాండర్డ్ ఫారమ్ లో జారీ చేయడమనేది బీమా సంస్థలు ఆనవాయితీగా చేస్తుంటాయి; కొన్ని ప్రమాదాలను కవర్ చేస్తుంటాయి, మరియు మరికొన్నింటిని మినహాయిస్తుంటాయి.

### నిర్వచనం

పాలసీ జారీ చేసే సమయంలో లేదా పాలసీ పిరియడ్ లో నిర్దిష్ట నిబంధనలు మరియు షరతులను సవరించాల్సిన అవసరం ఉన్నట్లయితే, ఆ ఎండార్స్‌మెంట్ అనే డాక్యుమెంట్ ద్వారా సవరణలుమార్పులను సెట్ చేయడం / .జరుగుతుంది

---

ఇది పాలసీకి అటాచ్ చేయబడుతుంది మరియు దానిలో భాగమవుతుంది. పాలసీ, మరియు ఎండార్స్‌మెంట్ కలిసి కాంట్రాక్ట్‌కి సాక్ష్యం. మార్పులు/సవరణలను రికార్డ్ చేయడానికి పాలసీ అమల్లో ఉన్న సమయంలో ఎండార్స్‌మెంట్లు కూడా జారీ చేయబడతాయి.

ముఖ్యమైన సమాచారం మారినప్పుడల్లా, బీమా చేసిన వ్యక్తి దీనిని గమనించి, ఆ బీమా కంపెనీకి తెలియజేసి ఎండార్స్‌మెంట్ ద్వారా బీమా కాంట్రాక్ట్‌లో భాగంగా పొందుపరిచే అవకాశం బీమా కంపెనీకి సలహా ఇవ్వాలి.

పాలసీ క్రింద సాధారణంగా వీటికి సంబంధించిన ఎండార్స్‌మెంట్లు అవసరం:

a) సమ్ అష్యూర్డ్ లో వ్యత్యాసాలు/ మార్పులు

b) అమ్మకం, తనఖా మొదలైన వాటి ద్వారా ఇన్సూరబుల్ ఇంట్రస్ట్ లో మార్పు

c) అదనపు ప్రమాదాలను కవర్ చేయడానికి బీమా పొడిగింపు/ పాలసీ పిరియడ్ పొడిగింపు

d) రిస్కులో మార్పు, ఉదా. ఫైర్ ఇన్సూరెన్సులో కన్ స్ట్రక్షన్ (construction) మార్పు, లేదా బిల్డింగ్ వాడకంలో మార్పు

e) ఆస్తిని మరొక ప్రదేశానికి బదిలీ చేయడం

f) బీమా రద్దు

g) పేరు లేదా చిరునామాలో మార్పు మొదలైనవి.

| |
|---|
| **నమూనా )Specimen(** |

ఉదాహరణగా చెప్పడానికి, కొన్ని ఎండార్స్‌మెంట్ నమూనా వర్డింగ్స్ (పదాలు) క్రింద చూపించబడ్డాయి:

**రద్దు (Cancellation)**

బీమా చేసిన వ్యక్తి అభ్యర్థన మేరకు ఈ పాలసీ ద్వారా బీమా .......... నుండి రద్దు చేయబడినట్లు ప్రకటించబడింది. బీమా ............ నెలల కాలం పైగా అమల్లో ఉన్నందువల్ల, బీమా చేసిన వ్యక్తికి ఎలాంటి వాపసూ (refund) చెల్లించబడదు.

**స్టాక్ వేల్యూ కవర్‌లో పెరుగుదల:**

"ఈ పాలసీ ద్వారా కవర్ చేయబడిన స్టాక్ విలువ ఎక్కువైందని బీమా చేసిన వ్యక్తి తెలియజేయడం వల్ల, బీమా మొత్తాన్ని తదనుగుణంగా రూ. ........ లకు మార్చినట్లు ఇందుమూలంగా అంగీకరిస్తున్నాము. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

పై (వివరించండి) రూ.

పై (వివరించండి) రూ.

ఇందుమూలంగా అదనపు ప్రీమియం ఛార్జ్ చేయబడినది

అదనపు వార్షిక ప్రీమియం రూ........

మొత్తం బీమా ఇప్పుడు రూ.     .......

పాలసీ నిబంధనలు (terms), ప్రావిజన్స్ మరియు షరతులకు లోబడి ఎటువంటి మార్పూ లేదు.

**మెరైన్ పాలసీలో అదనపు ప్రమాదాన్ని (extraneous peril) చేర్చడానికి కవర్ పొడిగింపు**

బీమా చేసిన వ్యక్తి అభ్యర్థన మేరకు, పైన పేర్కొన్న పాలసీ క్రింద బ్రేకేజ్ (విరిగిపోవడం) రిస్కుని చేర్చడానికి ఇందుమూలంగా అంగీకరించబడింది.

అందుకుగాను అదనపు ప్రీమియం క్రింద రూ.          వసూలు చేయబడినది.

## మీరేం నేర్చుకున్నారు *4*

పాలసీ నిర్దిష్ట నిబంధనలూ, షరతులను జారీ చేసే సమయంలో లేదా పాలసీ పిరియడ్ లో సవరించాల్సిన అవసరం ఉన్నట్లయితే __________ ద్వారా సవరణలను సెట్ చేయడం జరుగుతుంది.

I. వారంటీ

II. ఎండార్స్‌మెంట్

III. మార్పు (Alteration)

IV. సవరణలు సాధ్యం కావు

## G. పాలసీల వివరణ )Interpretation of policies(

బీమా ఒప్పందాలు వ్రాతపూర్వకంగా వ్యక్తీకరించబడతాయి మరియు బీమా పాలసీ పదాలు బీమా కంపెనీలచే రూపొందించబడతాయి. ఈ పాలసీలు వివిధ న్యాయస్థానాల ద్వారా నిర్దిష్ట పద్ధతిలో చేయబడ్డ నిర్మాణం లేదా వివరణ (ఇంటర్‌ప్రెట్) నియమాల అనుసారం వివరించబడాలి. **ఈ కన్ స్ట్రక్షన్ (కన్ స్ట్రక్షన్ ) లో అతి ముఖ్యమైన నియమం ఏమిటంటే, పార్టీల లక్ష్యం తప్పనిసరిగా ప్రబలంగా ఉండాలి, మరియు ఈ లక్ష్యం పాలసీలోనే వ్యక్తం కావాలి.** పాలసీ అస్పష్టమైన పద్ధతిలో జారీ చేయబడితే, పాలసీని డ్రాఫ్ట్ చేసింది బీమా కంపెనీ కనుక, సాధారణ సూత్రం ప్రకారం బీమా చేసిన వ్యక్తికి అనుకూలంగానూ మరియు బీమా సంస్థకు వ్యతిరేకంగానూ న్యాయస్థానాలు వ్యాఖ్యానిస్తాయి.

పాలసీ వర్డింగ్స్ క్రింది నియమాల ప్రకారం అర్థం చేసుకోబడతాయి, వివరించబడతాయి:

a) అలా చేయడంలో ఏదైనా తేడా (inconsistency) ఉన్న చోట తప్ప ప్రత్యక్ష షరతు అప్రత్యక్ష షరతుని (implied condition) వెనక్కి నెట్టుతుంది.

b) స్టాండర్డ్ ప్రింటెడ్ పాలసీ ఫారమ్ లోనూ మరియు టైప్ చేసిన లేదా చేతితో వ్రాసిన భాగాల మధ్య వైరుధ్యం ఏర్పడినప్పుడు, టైప్ చేసిన లేదా చేతితో వ్రాసిన భాగం నిర్దిష్ట కాంట్రాక్ట్‌లోని పార్టీల ఉద్దేశాన్ని వ్యక్తీకరిస్తున్నట్టు పరిగణించబడుతుంది, వాటి అర్థం ఆ కాంట్రాక్ట్‌లోని వాస్తవంగా ప్రింట్ అయిన పదాలను ఓవర్ రూల్ (రద్దు) చేస్తుంది.

c) ఒక ఆమోదం ఒప్పందంలోని ఇతర భాగాలకు విరుద్ధంగా ఉంటే, ఎండార్స్‌మెంట్ తరువాతి డాక్యుమెంట్ కాబట్టి దాని అర్థం ప్రబలంగా ఉంటుంది.

d) విరుద్ధంగా ఉన్న చోట సాధారణంగా ముద్రించబడిన పదాలను ఇటాలిక్స్‌లోని క్లాజులు ఓవర్-రైడ్ చేస్తాయి.

e) పాలసీ బాడీలోని పదాల కంటే పాలసీ మార్జిన్ లో ప్రింట్ చేయబడిన లేదా టైప్ చేసిన క్లాజులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

f) పాలసీకి ఎటాచ్ చేయబడిన లేదా పేస్ట్ చేయబడిన క్లాజులు పాలసీ బాడీలోని మార్జినల్ క్లాజులు మరియు క్లాజులు రెండింటినీ రద్దు చేస్తాయి.

g) ముద్రించబడిన పదాలను టైప్ చేసిన పదాలు లేదా ఇంక్ చేసిన రబ్బరు స్టాంప్ ద్వారా ముద్ర చేయబడిన పదాలు రద్దు చేస్తాయి.

h) టైప్ చేసిన లేదా రబ్బర్ స్టాంప్‌తో ముద్రించిన పదాల కంటే చేతివ్రాతకు ప్రాధాన్యత ఉంటుంది.

i) చివరగా, ఏదైనా విరుద్ధత ఉండి లేదా స్పష్టత లేకుంటే సాధారణ వ్యాకరణమూ, విరామ చిహ్నాలూ వర్తించబడతాయి.

## ముఖ్యాంశాలు

**1. పాలసీల** నిర్మాణం

కన్ స్ట్రక్షన్ ప్రధాన నియమం ఏమిటంటే, కాంట్రాక్ట్‌లోని పక్షాల ఉద్దేశం తప్పనిసరిగా ప్రబలం (prevail)గా ఉండాలి, ఆ ఉద్దేశాన్ని పాలసీ డాక్యుమెంట్ నుండి సేకరించాలి మరియు దానికి జోడించిన ప్రపోజల్ ఫారమ్, క్లాజులు, ఎండార్స్‌మెంట్‌లు, వారెంటీలు మొదలైనవాటిని సేకరించి కాంట్రాక్టులో భాగంగా రూపొందించాలి.

**2. వర్డింగ్స్ అర్థం**

**ఉపయోగించిన పదాల్ని వాటి సాధారణ మరియు జనాదరణ పొందిన అర్థంలో, అర్థం చేసుకోవాలి. పదాలకు ఉపయోగించాల్సిన అర్థం వీధిలో సాధారణ మనిషి కూడా అర్థం చేసుకునే అర్థం. అందువలన, "అగ్ని" అంటే అర్థం నిప్పు లేదా మంట.**

**అయితే మరోవైపు, వాక్యం సందర్భం వేరే విధంగా సూచించకపోతే, సాధారణ వ్యాపారం లేదా వాణిజ్య అర్థాన్ని కలిగి ఉన్న పదాలు ఆ అర్థంతోనే పరిగణించబడతాయి.** భారతీయ శిక్షాస్మృతిలో "దొంగతనం" వంటి పదాలు న్యాయపరంగా నిర్వచించబడిన చోట, ఆ నిర్వచనంలోని అర్థం ఉపయోగించబడుతుంది.

**బీమా పాలసీలలో ఉపయోగించే అనేక పదాలు మునుపటి చట్టపరమైన నిర్ణయాలకు సంబంధించినవి మరియు ఉన్నత న్యాయస్థానం ఆ నిర్ణయాలకు**, దిగువ **కోర్టులు కట్టుబడి ఉంటాయి. సాంకేతిక పదాలకు విరుద్ధమైన సూచన ఉంటే తప్ప**, ఏదైనా **ఎల్లప్పుడూ సాంకేతిక అర్థాన్ని అందించాలి.**

## H. రెన్యువల్ నోటీసు Renewal Notice

**నాన్ -లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చాలా వరకు వార్షిక ప్రాతిపదికన బీమా చేయబడతాయి.**

బీమా చేసిన వ్యక్తికి అతని పాలసీ గడువు నిర్దిష్ట తేదీలో ముగుస్తుందని సలహా ఇవ్వాల్సిన ఎలాంటి చట్టపరమైన బాధ్యతా బీమా కంపెనీలకి లేనప్పటికీ, మర్యాద కోసం, మరియు ఆరోగ్యకరమైన వ్యాపార సాధనలో భాగంగా, బీమా కంపెనీలు గడువు తేదీకి ముందుగానే రెన్యువల్ నోటీసును జారీ చేసి, పాలసీ రెన్యువల్ చేసుకోమని ఆహ్వానిస్తాయి. బీమా చేసిన మొత్తం (sum insured), వార్షిక ప్రీమియం మొదలైన పాలసీకి సంబంధించిన అన్ని సంబంధిత వివరాలను నోటీసులో పొందుపరుస్తారు. అందులో రిస్క్‌లో ఏదైనా వాస్తవ మార్పులు ఉంటే బీమా చేసిన వ్యక్తి తమకి తెలియజేయాలని సూచించే గమనికను చేర్చడం కూడా ఆచారం.

**మోటారు రెన్యువల్ నోటీసులో, ఉదాహరణకు, ప్రస్తుత అవసరాల దృష్ట్యా బీమా మొత్తాన్ని (అనగా వాహనం బీమా చేసినవారి డిక్లేర్డ్ విలువ) సవరించాల్సి ఉంటుందని బీమా చేసినవారి దృష్టికి తీసుకురావాలి.**

ప్రీమియం ముందుగా చెల్లించనంత వరకూ ఎటువంటి రిస్క్‌నీ ఆమోదించలేము అనే చట్టబద్ధమైన నిబంధన కూడా బీమా చేసిన వ్యక్తి దృష్టికి తీసుకురావాలి.

## మీరేం నేర్చుకున్నారు *5*

రెన్యువల్ నోటీసుకు సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?

I. నిబంధనల ప్రకారం, పాలసీ గడువు ముగియడానికి 30 రోజుల ముందు, బీమా చేసిన వ్యక్తికి రెన్యువల్ నోటీసును పంపాల్సిన చట్టపరమైన బాధ్యత బీమా కంపెనీలకు ఉంది.

II. నిబంధనల ప్రకారం, పాలసీ గడువు ముగియడానికి 15 రోజుల ముందు, బీమా చేసిన వారికి రెన్యువల్ నోటీసును పంపాల్సిన చట్టపరమైన బాధ్యత బీమా కంపెనీలకు ఉంది.

III. నిబంధనల ప్రకారం, పాలసీ గడువు ముగియడానికి *7* రోజుల ముందు, బీమా చేసిన వారికి రెన్యువల్ నోటీసును పంపాల్సిన చట్టపరమైన బాధ్యత బీమా కంపెనీలకు ఉంది.

IV. నిబంధనల ప్రకారం, పాలసీ గడువు ముగిసేలోపు బీమా కంపెనీకి రెన్యువల్ నోటీసును పంపాల్సిన చట్టపరమైన బాధ్యత బీమా కంపెనీలకు లేదు.

---

## సారాంశం

a) డాక్యుమెంటేషన్ లోని మొదటి దశ తప్పనిసరిగా ప్రపోజల్ ఫారాల ద్వారా బీమా చేయబడిన వ్యక్తి అతని గురించి/ఆమె గురించి తెలియజేయడం

b) పాలసీ ప్రారంభానికి ముందే అసలు వాస్తవ సమాచారాన్ని వెల్లడి చేయాల్సిన అవసరం ఉంది మరియు అది కాంట్రాక్టు ముగిసిన తర్వాత కూడా కొనసాగుతుంది

c) బీమా కంపెనీలు సాధారణంగా బీమా చేసేవారు సంతకం చేయడానికి ప్రపోజల్ ఫారమ్ చివరిలో డిక్లరేషన్ ను జోడిస్తాయి

d) ప్రపోజల్ ఫారమ్‌లోని అంశాలు:

   i. ప్రపోజర్ పూర్తి పేరు

   ii. ప్రపోజర్ చిరునామా మరియు సంప్రదింపు వివరాలు

   iii. ప్రపోజర్ యొక్క వృత్తి, ఉద్యోగం లేదా వ్యాపారం

iv. బీమా చేయవలసిన విషయం వివరాలు మరియు గుర్తింపు

v. సమ్ ఇన్ ష్యూర్డ్ (బీమా చేసిన మొత్తం)

vi. మునుపటి మరియు ప్రస్తుత బీమా

vii. గతంలోని నష్టాల (Loss) అనుభవం

viii. బీమా చేసిన వ్యక్తి ద్వారా డిక్లరేషన్

e) మధ్యవర్తిగా వ్యవహరించే ఏజెంట్, రిస్క్ గురించిన మొత్తం వాస్తవ సమాచారాన్ని బీమా చేసిన వ్యక్తి బీమా సంస్థకు అందించారని నిర్ధారించుకోవాల్సిన బాధ్యత ఉంటుంది.

f) ప్రపోజల్ ని క్షుణ్ణంగా పరిశీలించి, అంగీకారం గురించి నిర్ణయించే ప్రక్రియను అండర్‌రైటింగ్ అంటారు.

g) ప్రీమియం అనేది బీమా ఒప్పందం ప్రకారం, బీమా విషయానికి సంబంధించిన బీమా కోసం బీమా సంస్థకు బీమా చేసిన వ్యక్తి చెల్లించిన కన్సిడరేషన్ లేదా మొత్తం.

h) ప్రీమియం చెల్లింపును నగదు, ఏదైనా గుర్తింపు పొందిన బ్యాంకింగ్ నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్, పోస్టల్ మనీ ఆర్డర్, క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్, ఇంటర్నెట్, ఇ-ట్రాన్స్‌ఫర్, డైరెక్ట్ క్రెడిట్ లేదా ఎప్పటికప్పుడు IRDAI ఆమోదించిన ఏదైనా ఇతర పద్ధతి ద్వారా చేయవచ్చు.

i) పాలసీ తయారీ పెండింగ్‌లో ఉన్నప్పుడు లేదా బీమా కోసం చర్చలు జరుగుతున్నప్పుడు మరియు తాత్కాలిక ప్రాతిపదికన బీమా రక్షణను అందించడం అవసరం ఉన్నప్పుడు కవర్ నోట్ జారీ చేయబడుతుంది.

j) మెరైన్ మరియు మోటారు వ్యాపారానికి సంబంధించిన తరగతులలో కవర్ నోట్లు ప్రధానంగా ఉపయోగించబడతాయి.

k) రుజువు అవసరమైన సందర్భాలలో బీమా సర్టిఫికెట్ బీమా ఉన్నట్టు తెలియజేస్తుంది.

l) పాలసీ అనేది బీమా ఒప్పందానికి సంబంధించిన సాక్ష్యాన్ని అందించే అధికారిక (formal) డాక్యుమెంట్.

m) వారంటీ అనేది పాలసీలో స్పష్టంగా పేర్కొన్న షరతు, ఇది కాంట్రాక్టు చెల్లుబాటు కోసం అక్షరాలా పాటించాలి.

n) పాలసీలో నిర్దిష్ట నిబంధనలు మరియు షరతులను జారీ చేసే సమయంలో లేదా పాలసీ పిరియడ్ ని సవరించాల్సిన అవసరం ఉన్నట్లయితే, అది ఎండార్స్‌మెంట్ అనే డాక్యుమెంట్ ద్వారా సవరణలు/మార్పులను సెట్ చేయడం ద్వారా జరుగుతుంది.

o) పాలసీ నిర్మాణంలో అతి ముఖ్యమైన నియమం ఏమిటంటే, పార్టీల లక్ష్యం తప్పనిసరిగా ప్రబలంగా ఉండాలి మరియు ఆ లక్ష్యం పాలసీలోనే వ్యక్తం కావాలి.

| **కీలక పదాలు** |
|---|

a) **పాలసీ ఫారమ్**

b) **ప్రీమియం అడ్వాన్స్ పేమెంట్**

c) **కవర్ నోట్**

d) **ఇష్యూరెన్స్ సర్టిఫికెట్**

e) **రెన్యువల్ నోటీసు**

f) **వారంటీ**

| **మీరేం నేర్చుకున్నారుసమాధానాలు-** |
|---|

**జవాబు 1** - **సరైన ఎంపిక** II.

**జవాబు 2** - **సరైన ఎంపిక** IV.

**జవాబు 3** - **సరైన ఎంపిక** II.

**జవాబు 4** - **సరైన ఎంపిక** II.

**జవాబు 5** - **సరైన ఎంపిక** IV.

# అధ్యాయం G-02

# అండర్‌రైటింగ్ మరియు రేట్ మేకింగ్

**అధ్యాయ పరిచయం**

**మనం సాధారణ బీమాకు సంబంధించిన వివిధ భావనలూ మరియు సూత్రాలనూ నేర్చుకున్నాము. అండర్‌రైటింగ్ అనేది బీమా కంపెనీ ప్రమాదాన్ని అంగీకరించాలా వద్దా అని నిర్ణయించే ప్రక్రియ. దీని కోసం, అండర్‌రైటర్లు ప్రమాదాన్ని విశ్లేషిస్తారు. ఆ రిస్కు ఎంత ప్రమాదకరమో మరియు ప్రీమియంగా ఎంత డబ్బు వసూలు చేయాలో వారికి అర్థమవుతుంది. కొన్నిసార్లు ప్రమాదాలను మెరుగుపరచడానికి షరతులకు లోబడి మాత్రమే రిస్కులను అంగీకరించవచ్చు. ఈ కోణాలన్నీ ఈ అధ్యాయంలో చర్చించబడ్డాయి.**

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. భౌతిక ప్రమాదాలు )Physical Hazards(

B. భౌతిక ప్రమాదాలు మేనేజ్‌మెంట్ ప్రాముఖ్యత రిస్క్-, నిబంధనలు )Clausesమరియు రేటింగ్ (

C. అదనపు )Excess) తగ్గింపుల/(Deductibles ను నిర్ణయించడం(మరియు కవర్‌ను పరిమితం చేయడం

D. మోరల్ హజార్డ్

E. సమ్ ఇష్యూర్డ్ ని  ఫిక్స్ చేయడం

**ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు ఇవి చేయగలరు:**

1. **భౌతిక ప్రమాదాలను అర్థం చేసుకోవడం**
2. **అండర్‌రైటింగ్‌ని ఒక ఫంక్షన్ గా** అవగాహన **పొందడం**
3. **రిస్కుని తగ్గించడానికి అండర్‌రైటర్లు ఉపయోగించే పద్ధతులు**
4. **సమ్ ఇష్యూర్డ్  ఎలా నిర్ణయించబడిందో అర్థం చేసుకోవడం.**

## A. భౌతిక ప్రమాదాలు )Physical Hazards(

ఆస్తి మరియు వ్యక్తులు గురయ్యే వివిధ ప్రమాదాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడం అండర్‌రైటింగ్‌కు చాలా అవసరం.

ప్రపోజల్ ఫారమ్‌లో ఇచ్చిన సమాచారం నుండి భౌతిక ప్రమాదాన్ని నిర్ధారించవచ్చు. ఇది ఒక సర్వే లేదా ప్రమాదం పరీక్ష ద్వారా బాగా నిర్ధారించబడుతుంది. బీమాకి చెందిన వివిధ కేటగిరీలలో భౌతిక ప్రమాదానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఇలా ఉన్నాయి.

**a)** అగ్ని **(Fire)**

i. **కన్ స్ట్రక్షన్ :** కన్ స్ట్రక్షన్ అనేది గోడలు మరియు పైకప్పులో ఉపయోగించే నిర్మాణ సామగ్రిని సూచిస్తుంది. కలప భవనం కంటే కాంక్రీట్ భవనం మెరుగైనది.

ii. **ఎత్తు:** అంతస్థుల సంఖ్య ఎంత ఎక్కువ ఉంటే, మంటలను ఆర్పడంలో ఇబ్బందులు ఉన్నందున అంత ఎక్కువ ప్రమాదం. అంతేకాకుండా, ఎక్కువ సంఖ్యలో పై అంతస్తులు కూలిపోయే ప్రమాదం ఉన్నందున తాకిడి వల్ల భారీ నష్టం సంభవించే రిస్క్ ఉంది.

iii. **ఫ్లోరింగ్ స్వభావం:** చెక్క అంతస్తులు అగ్నికి ఆజ్యం పోస్తాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదం ఆ సమయంలో సంభవించినప్పుడు చెక్క అంతస్తులు సులభంగా కూలిపోతాయి, పై అంతస్తుల నుండి యంత్రాలు లేదా వస్తువులు పడిపోయినపుడు దిగువ అంతస్తులలోని ఆస్తికి నష్టం వాటిల్లుతుంది.

iv. **ఆక్యుపెన్సీ:** ఒక భవనం వాడకం (నివాసం ఉన్నవారు) మరియు అది ఎందు కోసం ఉపయోగపడుతున్నది. ఆక్యుపెన్సీ వల్ల వివిధ రకాల రిస్కులు తలెత్తుతాయి.

v. **జ్వలన (మండే) స్వభావం వల్ల ప్రమాదం (Ignition hazard):** రసాయనాలు ఉత్పాదన చేయబడే లేదా పెద్ద పరిమాణంలో ఉపయోగించే భవనాలు గణనీయమైన జ్వలన ప్రమాదాన్ని కలిగి ఉంటాయి. టింబర్ యార్డ్ అత్యధిక జ్వలనశీల ప్రమాదాన్ని కలిగి ఉంటుంది, ఎందుకంటే ఒకసారి మంటలు ప్రారంభమైతే, కలప త్వరగా కాలిపోతుంది. మంటలు సంభవించినప్పుడు సామాగ్రి ఎక్కువగా దెబ్బతినే అవకాశం ఉంది.

ఉదాహరణకు, కాగితం, దుస్తులు మొదలైనవి అగ్ని ప్రమాదానికి మాత్రమే కాకుండా నీరు, వేడి మొదలైన వాటి వల్ల కూడా దెబ్బతింటాయి.

vi. **తయారీ ప్రక్రియ**: రాత్రి సమయంలో పని చేస్తే, కృత్రిమ లైట్ల వాడకం, యంత్రాల నిరంతర ఉపయోగం ఘర్షణకు దారితీయడం మరియు అలసట కారణంగా వర్కర్లు అజాగ్రత్తగా ఉండటం వల్ల ప్రమాదం పెరుగుతుంది.

vii. **రిస్క్ ఉన్న ప్రదేశ పరిస్థితి:** రద్దీగా ఉండే ప్రదేశంలో, ప్రమాదకరమైన ప్రాంగణానికి చుట్టుప్రక్కల ఉండడం, మరియు అగ్నిమాపక దళం నుండి దూరం భౌతిక ప్రమాదానికి ఉదాహరణ.

**b)** మెరైన్

i. **ఓడ వయస్సు, కండిషన్ :** పాత ఓడలు ఇన్ఫీరియర్ రిస్కుతో ఉంటాయి.

ii. **చేయాల్సిన ప్రయాణం:** ప్రయాణ మార్గం, లోడింగ్, అన్ లోడింగ్ పరిస్థితులు, ఓడరేవులలో గిడ్డంగుల **(వేర్‌హౌసింగ్)** సౌకర్యాలు పరిశీలించాల్సిన విషయాలు.

iii. **సరుకు స్వభావం:** అధిక విలువ కలిగిన వస్తువులు దొంగతనానికి గురవుతాయి; యంత్రాలు రవాణాలో విరిగిపోయే అవకాశం ఉంటుంది.

iv. **ప్యాకింగ్ చేసే పద్ధతి**: సంచులలోని సరుకు కంటే బేళ్లలో ప్యాక్ చేసిన కార్గో ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. మల్టీ, సింగిల్ బ్యాగ్‌ల కంటే డబుల్ బ్యాగ్‌లు సురక్షితమైనవి. సెకండ్ హ్యాండ్ డ్రమ్స్ లోని లిక్విడ్ కార్గో అధ్వాన్న భౌతిక ప్రమాదాన్ని (**bad physical hazard**) కలిగిస్తుంది.

**c) మోటార్**

i. **వాహనం వయస్సు మరియు పరిస్థితి:** పాత వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.

ii. **వాహన రకం:** స్పోర్ట్స్ కార్లలో ఎక్కువ భౌతిక ప్రమాదాలు ఉంటాయి.

**d)** దొంగతనం (**Burglary**)

i. **స్టాక్‌ల స్వభావం:** తక్కువ మొత్తంలో అధిక విలువ కలిగిన వస్తువులు (ఉదా. ఆభరణాలు) మరియు సులభంగా అమ్మడానికి వీలైన వస్తువులు బ్యాడ్ రిస్కులుగా పరిగణించబడతాయి.

ii. పరిస్థితి: పై అంతస్తు ప్రమాదాల కంటే గ్రౌండ్ ఫ్లోర్ ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి: ఏకాంత ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ నివాసాలు ప్రమాదకరమైనవి.

iii. నిర్మాణ ప్రమాదం: ఎక్కువ తలుపులు, మరియు కిటికీలు చెడ్డ రిస్కుగా పరిగణించబడతాయి.

**e) వ్యక్తిగత ప్రమాదం (Personal accident)**

i. **వ్యక్తి వయస్సు:** పెద్దవయసు వచ్చిన వృద్ధులు ప్రమాదాలకు గురవుతారు; అంతేకాకుండా ప్రమాదం జరిగినప్పుడు వారు కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది.

ii. **వృత్తి స్వభావం:** జాకీలు, మైనింగ్ ఇంజనీర్లు, మాన్యువల్ కార్మికులు చెడు భౌతిక ప్రమాదానికి ఉదాహరణలు.

iii. **ఆరోగ్యం మరియు శారీరక స్థితి:** డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు శరీరానికి గాయం అయినప్పుడు సర్జికల్ ట్రీట్‌మెంట్‌కి స్పందించకపోవచ్చు.

**B. భౌతిక ప్రమాదాలు మేనేజ్‌మెంట్ ప్రాముఖ్యత రిస్క్ -, నిబంధనలు మరియు రేటింగ్**

అండర్‌రైటర్లు భౌతిక ప్రమాదాలతో డీల్ చేయడానికి క్రింది పద్ధతులను ఉపయోగిస్తారు:

- ✓ ప్రీమియం లోడింగ్
- ✓ పాలసీపై వారంటీలను అప్లై చేయడం
- ✓ నిర్దిష్ట నిబంధనలను వర్తింపజేయడం
- ✓ అదనం/తగ్గింపుల విధింపు
- ✓ మంజూరు చేయబడిన కవర్‌ను పరిమితం చేయడం
- ✓ కవర్‌ని తిరస్కరించడం.

**a) ప్రీమియం లోడింగ్ (Loading of premium)**

రిస్క్ ఎక్స్‌పోజర్‌లో కొన్ని ప్రతికూల లక్షణాలు (adverse features) ఉండవచ్చు, అందు కోసం అండర్‌రైటర్లు దానిని అంగీకరించే ముందు అదనపు ప్రీమియం వసూలు చేయాలని నిర్ణయించుకోవచ్చు. ప్రీమియంను లోడ్ చేయడం ద్వారా క్లెయిమ్‌ల అధిక సంభావ్యత లేదా పెద్ద క్లెయిమ్‌లు సంభవించడం పరిగణనలోకి తీసుకోబడుతుంది.

**ఉదాహరణ**

నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే లైనర్లు లేదా ఇతర నౌకల ద్వారా రవాణా చేయబడిన కార్గోకు సాధారణ ప్రీమియం రేటు వసూలు చేయబడుతుంది. అయితే, పాత లేదా తక్కువ బరువున్న (చిన్న) ఓడ సరుకును రవాణా చేస్తే అదనపు ప్రీమియం వసూలు చేయబడుతుంది.

వ్యక్తిగత ప్రమాద బీమాలో, బీమా చేయబడిన వ్యక్తి పర్వతారోహణ, చక్రాలపై పందెం (racing on wheels), బిగ్ గేమ్ హంటింగ్ మొదలైన ప్రమాదకర కార్యకలాపాలలో పాల్గొంటే అదనపు ప్రీమియం వసూలు చేయబడుతుంది.

కొన్ని సార్లు మోటారు బీమా లేదా ఆరోగ్య బీమా పాలసీల విషయంలో చేసినట్లు, ప్రతికూల క్లెయిమ్‌ల (adverse claims ratio) నిష్పత్తి కారణంగా ప్రీమియం లోడ్ చేయడం కూడా జరుగుతుంది.

---

**b) వారెంటీల విధింపు (Imposition of warranties)**

భౌతిక ప్రమాదాన్ని తగ్గించడానికి బీమా సంస్థలు తగిన వారంటీలను పొందుపరుస్తాయి. కొన్ని ఉదాహరణలు క్రింద ఇవ్వబడ్డాయి.

| **ఉదాహరణ** |
|---|

i. మెరైన్ కార్గో: వస్తువులు (ఉదా. టీ) టిన్ లైన్డ్ కేస్‌లలో ప్యాక్ చేయడం అనివార్యం చేస్తూ వారంటీ చొప్పించబడుతుంది.

ii. దొంగతనం (**Burglary**): ఆస్తిని ఇరవై నాలుగు గంటలపాటు వాచ్‌మెన్ కాపలా ఉంచడానికి వారంటీ ఇవ్వబడింది.

iii. నిప్పు (**Fire**): ఫైర్ ఇన్సూరెన్సులో స్థలాన్ని సాధారణ పని గంటలకు మించి ఉపయోగించకూడదని వారంటీ ఇవ్వబడింది.

iv. మోటారు: స్పీడ్ టెస్టింగ్ లేదా రేసింగ్ కోసం వాహనం ఉపయోగించబడదని వారంటీ ఇవ్వబడింది.

| **ఉదాహరణ** |
|---|

**మెరైన్ కార్గో**: భాగాలకు చిన్న నష్టం వల్ల ఖరీదైన యంత్రాలు నిర్మాణాత్మక మొత్తం నష్టాన్ని కలిగిస్తాయి. అటువంటి యంత్రాలు రీప్లేస్‌మెంట్ క్లాజ్‌కి లోబడి ఉంటాయి, ఇది ఏదైనా విరిగిన భాగాన్ని మార్చడం, అందుకోసం పంపడం మరియు తిరిగి అమర్చడం వంటి ఖర్చులకు మాత్రమే అండర్‌రైటర్ బాధ్యతను పరిమితం చేస్తుంది.

కాస్ట్ పైపులు, హార్డ్ బోర్డు కొన్నిసార్లు అంచుల వద్ద మాత్రమే దెబ్బతింటాయి. కాస్ట్ పైపులు, హార్డ్ బోర్డ్ మొదలైన వాటిపై మెరైన్ పాలసీలు, దెబ్బతిన్న భాగాన్ని కత్తిరించి, మిగిలిన మొత్తాన్ని ఉపయోగించాలనే కటింగ్ క్లాజ్ వారంటీకు పరిమితం చేస్తాయి.

---

**c) అదనం/ తగ్గింపులను నిర్ణయించడం మరియు కవర్‌ను పరిమితం చేయడం (Deciding on Excess/ Deductibles and Restricting the Cover)**

నష్టమొత్తం మినహాయించదగిన/అదనంగా పేర్కొన్నదానిని మించిపోయినప్పుడు, 'అదనపు' (excess) నిబంధన క్రింద మిగిలిన మొత్తం మాత్రమే చెల్లించబడుతుంది. పరిమితి కంటే తక్కువ నష్టం చెల్లించబడదు.

ఈ నిబంధనల లక్ష్యం చిన్న క్లెయిమ్‌లను తొలగించడం. బీమా చేసిన వ్యక్తి నష్టంలో కొంత భాగాన్ని భరించేలా చేయబడ్డాడు కాబట్టి, అతను మరింత శ్రద్ధ వహించడానికీ మరియు నష్ట నివారణ విధానాల్ని అనుసరించడానికీ ప్రోత్సహించబడతాడు.

| ఉదాహరణ |
|---|

i. **మోటారు:** పాత మోటారు వాహనం కోసం ప్రపోజల్ పూర్తి కవర్ కోసం ఆమోదించబడదు కానీ బీమా సంస్థలు నియంత్రిత కవర్‌ను, అంటే థర్డ్ పార్టీ కవర్ మాత్రమే అందిస్తాయి.

ii. **వ్యక్తిగత ప్రమాదం (Personal accident):** అంగీకారయోగ్యమైన వయస్సు గరిష్ఠ పరిమితిని దాటిన పర్సనల్ యాక్సిడెంట్ ప్రపోజర్ పూర్తి కవర్‌కి బదులుగా మరణ ప్రమాదానికి మాత్రమే అంటే వైకల్య ప్రయోజనాల (comprehensive terms) తో సహా, కవర్ చేయబడవచ్చు.

**d) తగ్గింపులు (Discounts)**

రిస్క్ అనుకూలంగా (favourable) ఉంటే తక్కువ రేట్లు వసూలు చేయబడతాయి లేదా సాధారణ ప్రీమియంలో తగ్గింపు ఇవ్వబడుతుంది. ఫైర్ ఇన్సూరెన్సులో రిస్క్‌ని మెరుగుపరచడానికి క్రింది ఫీచర్‌లు దోహదపడతాయి.

i. ఆవరణలో స్ప్రింక్లర్ వ్యవస్థ నెలకొల్పడం
ii. కాంపౌండ్ లో హైడ్రాంట్ వ్యవస్థ నెలకొల్పడం
iii. బకెట్లు, పోర్టబుల్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు మాన్యువల్ ఫైర్ పంప్‌లతో కూడిన హ్యాండ్ అప్లయన్సు(ఉపకరణా) ల నెలకొల్పడం
iv. ఆటోమేటిక్ ఫైర్ అలారం నెలకొల్పడం

| ఉదాహరణ |
|---|

**మోటారు బీమా** క్రింద మోటారు సైకిల్ ను ఎల్లప్పుడూ సైడ్-కార్‌తో ఉపయోగించినట్లయితే ప్రీమియంలో తగ్గింపు అందించబడుతుంది, ఎందుకంటే వాహనం ఎక్కువ స్థిరత్వం కారణంగా ఈ ఫీచర్ మెరుగైన రిస్క్‌ని మెరుగుపరుస్తుంది.

**మెరైన్ బీమా (marine insurance)** లో, "ఫుల్ లోడ్" కంటైనర్‌కు ప్రీమియంపై తగ్గింపును ఇవ్వడాన్ని బీమా కంపెనీ పరిగణించవచ్చు, ఎందుకంటే ఇది దొంగతనం జరిగే సందర్భాల్నీ మరియు కొరత (shortage)నీ తగ్గిస్తుంది.

గ్రూప్ వ్యక్తిగత ప్రమాద కవర్ క్రింద, పెద్ద సమూహం కవరేజీకి తగ్గింపులు ఇవ్వబడతాయి, ఇది బీమా సంస్థ పరిపాలనాపరమైన పనినీ మరియు ఖర్చుల్నీ తగ్గిస్తుంది.

---

**e) నో క్లెయిమ్ బోనస్ (No claim bonus (NCB)**

పొందగలిగే గరిష్ట బోనస్‌కు పరిమితితో ప్రతి క్లెయిమ్ రహిత రెన్యువల్ సంవత్సరానికి నిర్దిష్ట శాతం బోనస్‌గా ఇవ్వబడుతుంది. క్లెయిమ్ ఫ్రీ సంవత్సరాల కోసం మొత్తం సమూహానికి లేదా మోటార్ వెహికల్ ఓన్ డ్యామేజ్ పాలసీ హోల్డర్‌లకు, వారి కొంత వచ్చే క్లెయిమ్ నిష్పత్తిని బట్టి, రెన్యువల్ సమయంలో మాత్రమే మొత్తం ప్రీమియంపై మినహాయింపు ద్వారా ఇది అనుమతించబడుతుంది.

**నో క్లెయిమ్ బోనస్ అనేది అండర్‌రైటింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు రేటింగ్ సిస్టమ్‌లలో అంతర్భాగంగా ఉండే (integral part) శక్తివంతమైన వ్యూహం.** ఈ బోనస్ బీమా చేసిన వ్యక్తిలో నైతిక ప్రమాద (moral hazard) కారకాలను గుర్తిస్తుంది. మోటారు ఇన్సూరెన్సులో మెరుగైన డ్రైవింగ్ నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా లేదా హెల్త్ పాలసీలలో అతని ఆరోగ్యాన్ని మెరుగ్గా చూసుకోవడం వంటి వాటి ద్వారా క్లెయిమ్‌లను నమోదు చేయనందుకు బీమా చేసిన వ్యక్తికి ఇది ప్రతిఫలం అందిస్తుంది.

**f)** తిరస్కరణ **(Declinature)**

కాగల భౌతిక ప్రమాదం (physical hazard) చాలా తీవ్రమైనదైతే, ఆ రిస్కు బీమా చేయబడదు మరియు తిరస్కరించబడుతుంది. వారి గత నష్ట అనుభవం, ప్రమాదాల పరిజ్ఞానం మరియు మొత్తం అండర్‌రైటింగ్ పాలసీ ఆధారంగా, బీమా సంస్థలు ప్రతి తరగతి బీమాలో తిరస్కరించాల్సిన నష్టాల జాబితాను రూపొందించాయి.

## C. **నైతిక ప్రమాదం )**Moral hazard**(**

నైతిక ప్రమాదం క్రింది మార్గాల్లో తలెత్తవచ్చు:

**a)** అనైతికత **(Dishonesty)**

అనైతిక ప్రమాదానికి ఒక విపరీతమైన ఉదాహరణ ఏమిటంటే, బీమా చేసిన వ్యక్తి క్లెయిమ్‌ను సృష్టి చేయడం లేదా క్లెయిమ్ చేయాలనే దురుద్దేశ్యంతో బీమా తీసుకోవడం. బీమా చేసిన వ్యక్తి నిజాయతీపరుడైన కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే, నష్టాన్ని ఎదుర్కోవడానికి నష్టం కలిగినట్టు చూపించవచ్చు.

**b) అజాగ్రత్త (Carelessness)**

నష్టం పట్ల ఉదాసీనత అజాగ్రత్తకు ఉదాహరణ. బీమా ఉందనే భరోసా కారణంగా, బీమా చేయబడిన వ్యక్తి బీమా చేయబడిన ఆస్తి పట్ల అజాగ్రత్త వైఖరిని అవలంబించవచ్చు.

తెలివైనవాడూ, మరియు తర్కబద్ధంగా ఆలోచించే వ్యక్తీ బీమా చేయని పక్షంలో తన ఆస్తి పట్ల బీమా ఎంత శ్రద్ధ వహిస్తాడో బీమా చేసిన తర్వాత కూడా అలాంటి శ్రద్ధ వహించకపోతే మోరల్ హజార్డ్ సంతృప్తికరంగా లేదని అర్థం.

**c) పారిశ్రామిక సంబంధాలు (Industrial relations)**

యజమాని-ఉద్యోగి సంబంధం ఒక చెడు నైతిక ప్రమాదాన్ని (bad moral hazard) కలిగి ఉండవచ్చు.

**d) తప్పు క్లెయిమ్స్ (Wrong claims)**

క్లెయిమ్‌లు వచ్చినప్పుడు ఈ రకమైన నైతిక ప్రమాదం తలెత్తుతుంది. బీమా చేయబడిన వ్యక్తి ఉద్దేశపూర్వకంగా నష్టాన్ని కలిగించకపోవచ్చు, కానీ ఒకసారి నష్టం సంభవించినప్పుడు, అతను నష్టపరిహార సూత్రాన్ని పూర్తిగా విస్మరిస్తూ, అసమంజసంగా అధిక మొత్తంలో పరిహారాన్ని డిమాండ్ చేయడానికి ప్రయత్నించవచ్చు.

**సమాచారం Information**

**సబ్-లిమిట్స్ (Sub-limits):** పెంచిన బిల్లుల (inflated bills) ను అరికట్టడానికి గది ఖర్చులు, శస్త్రచికిత్సా విధానాలు లేదా డాక్టర్ ఫీజుల కోసం బీమా కంపెనీ మొత్తం చెల్లింపుపై పరిమితిని విధించవచ్చు.

---

బీమా చేసిన వ్యక్తి మోరల్ హజార్డ్ అనుమానించబడినట్లయితే, ఏజెంట్ అటువంటి ప్రపోజల్స్ ని బీమా కంపెనీకి అందించకూడదు లేదా తీసుకురాకూడదు. ఆమె/అతడు కూడా అటువంటి సమస్యలను బీమా కంపెనీ అధికారుల ముందు తీసుకురావాలి.

**1. షార్ట్ పిరియడ్ స్కేల్స్ (Short period scales)**

సాధారణంగా, ప్రీమియం రేట్లు పన్నెండు నెలల కాలానికి కోట్ చేయబడతాయి. పాలసీని తక్కువ పిరియడ్ కి తీసుకుంటే, ప్రీమియం ప్రత్యేక స్కేల్ ప్రకారం ఛార్జ్ చేయబడుతుంది, దీనిని షార్ట్ పీరియడ్ స్కేల్ అంటారు. స్వల్ప కాల బీమా కోసం వసూలు చేయదగిన ప్రీమియం దామాషా ప్రాతిపదికన (proportionate basis) ఉండదు.

**స్వల్ప కాల స్కేల్స్ అవసరం (Need for short period scales)**

a) 12 నెలల పిరియడ్ లో లేదా తక్కువ పిరియడ్ లో పాలసీ ఇష్యూలో ఉండే ఖర్చులు దాదాపు ఒకే విధంగా ఉంటాయి కాబట్టి ఈ రేట్లు వర్తిస్తాయి.

b) ఇంకా, వార్షిక పాలసీకి సంవత్సరానికి ఒకసారి మాత్రమే రెన్యువల్ ప్రక్రియ అవసరమవుతుంది, అయితే స్వల్ప కాల బీమాలు తరచుగా రెన్యువల్స్ ని కలిగి ఉంటాయి. దామాషా ప్రీమియం అనుమతించబడితే, బీమా చేసిన వ్యక్తి స్వల్ప కాల పిరియడ్ పాలసీలను తీసుకోవడం కొనసాగించే ధోరణి ఉంటుంది. అందువల్ల వాయిదాలలో ప్రీమియంలను చెల్లించే అవకాశం లభిస్తుంది.

c) అంతేకాకుండా, కొన్ని బీమాలు కాలానుగుణంగా ఉంటాయి మరియు ఆ సీజన్ లో ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ప్రమాదం ఎక్కువగా ఉన్న సమయంలో కొన్నిసార్లు బీమాలు తీసుకోబడతాయి. తద్వారా బీమా కంపెనీలకు వ్యతిరేకంగా ఎంపిక జరుగుతుంది. బీమా కంపెనీలకు వ్యతిరేకంగా అటువంటి ఎంపికను నిరోధించడానికి స్వల్ప కాల ప్రమాణాలు రూపొందించబడ్డాయి. బీమా చేసిన వ్యక్తి వార్షిక బీమాను రద్దు చేసినప్పుడు కూడా అవి వర్తిస్తాయి. ఆ సందర్భంలో బీమా సంస్థ రిస్క్‌లో ఉన్న కాలానికి ప్రీమియంను స్వల్ప పిరియడ్ లో ఉంచడం ద్వారా రీఫండ్ చేయబడుతుంది.

**కనీస ప్రీమియం**

ప్రతి పాలసీ క్రింద కనీస ప్రీమియం వసూలు చేయడం ఆనవాయితీగా ఉంటుంది, తద్వారా పాలసీని జారీ చేసే పరిపాలనాపరమైన ఖర్చులు కవర్ చేయబడతాయి.

**మీరేం నేర్చుకున్నారు *1***

ఒక ఏజెంట్ నైతిక ప్రమాదాన్ని (moral hazard) గుర్తించినప్పుడు ఆమె నుండి ఏమి ఆశించబడుతుంది?

I. మునుపటిలాగే బీమాను కొనసాగించండి

II. అదే విషయాన్ని బీమా సంస్థకు నివేదించండి

III. క్లెయిమ్‌లలో వాటా కోసం అడగండి

IV. చూసి చూడనట్టు ఉండండి

## D. బీమా మొత్తాన్ని ఫిక్స్ చేయడం )Fixing the Sum Insured(

పాలసీ షరతు ప్రకారం బీమా కంపెనీ నష్టపరిహారం చెల్లించే గరిష్ట మొత్తం ఇది. బీమా చేయబడిన వ్యక్తి నష్టపరిహారం పరిమితిని ఎంచుకోవడంలో చాలా జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే అది క్లెయిమ్ సమయంలో తిరిగి చెల్లించబడే గరిష్ట మొత్తం.

సమ్ ఇష్యూర్డ్ ఎల్లప్పుడూ బీమా చేసిన వ్యక్తిచే నిర్ణయించబడుతుంది. ఈ మొత్తంపైనే పాలసీ క్రింద నిర్ధారించబడుతుంది.

ఇది ఆస్తి వాస్తవ విలువకు ప్రతినిధిగా ఉండాలి. ఓవర్ ఇన్సూరెన్స్ ఉన్నట్లయితే, బీమా చేసిన వ్యక్తికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు మరియు బీమా విలువ తక్కువగా ఉన్నట్లయితే, దామాషా ప్రకారం క్లెయిమ్ తగ్గుతుంది.

**బీమా మొత్తాన్ని నిర్ణయించడం (Deciding the sum insured)**

వ్యాపారంలో ప్రతి కేటగిరీ క్రింద, బీమా చేయబడిన మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు గుర్తుంచుకోవలసిన క్రింది అంశాలను బీమా చేసిన వ్యక్తికి సూచించాలి:

a) **వ్యక్తిగత ప్రమాద బీమా:** కంపెనీ అందించే సమ్ ఇష్యూర్డ్ నిర్ణీత మొత్తం కావచ్చు లేదా బీమా చేసిన వ్యక్తి ఆదాయంపై కూడా ఆధారపడి ఉంటుంది. కొన్ని బీమా కంపెనీలు ఒక నిర్దిష్ట వైకల్యానికి బీమా చేసిన వ్యక్తి నెలవారీ ఆదాయానికి 60 రెట్లు లేదా 100 రెట్లు సమానమైన ప్రయోజనాన్ని అందించవచ్చు. అత్యధిక మొత్తంపై గరిష్ట పరిమితి లేదా 'క్యాప్' ఉండవచ్చు. పరిహారం కంపెనీని బట్టి మారవచ్చు. గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలలో, ప్రతి బీమా చేసిన వ్యక్తికి సమ్ ఇష్యూర్డ్ విడిగా నిర్ణయించబడవచ్చు లేదా బీమా చేయబడిన వ్యక్తికి చెల్లించబడే వేతనాలకు లింక్ చేయబడవచ్చు.

b) **మోటారు బీమా**: మోటారు బీమా విషయంలో బీమా చేయబడిన మొత్తం బీమా చేయబడిన వ్యక్తి డిక్లేర్డ్ విలువ [IDV]. ఇది వాహనం విలువ, ఇది ఒకప్పటి ఇండియా మోటార్ టారిఫ్‌లో సూచించిన విధంగా తరుగుదల (depreciation) శాతంతో వాహనం తయారీదారు జాబితా చేసిన ప్రస్తుత అమ్మకపు ధరను సర్దుబాటు చేయడం ద్వారా నిర్ణయించబడుతుంది. తయారీదారుచే జాబితా చేయబడిన విక్రయ ధరలో రిజిస్ట్రేషన్ మరియు బీమా మినహా స్థానిక సుంకాలు/పన్నులు ఉంటాయి.

IDV = (తయారీదారుచే జాబితా చేయబడిన అమ్మకపు ధర - తరుగుదల) + (లిస్టెడ్ విక్రయ ధరలో చేర్చబడని ఉపకరణాలు-తరుగుదల). ఇది రిజిస్ట్రేషన్ మరియు బీమా ఖర్చులను మినహాయిస్తుంది.

కాలం చెల్లిన లేదా 5 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాల IDV బీమా కంపెనీ మరియు బీమా చేసిన వ్యక్తి మధ్య పరస్పర అవగాహన ద్వారా లెక్కించబడుతుంది. తరుగుదల పద్ధతికి బదులు, సర్వేయర్లు, కార్ డీలర్లు మొదలైన వారి ద్వారా వాహనం స్థితిని అంచనా వేయడం ద్వారా పాత కార్ల IDV వస్తుంది.

IDV అనేది వాహనం దొంగిలించబడినప్పుడు లేదా సంపూర్ణ నష్టాన్ని చవిచూసినప్పుడు ఇచ్చే పరిహారం మొత్తం. అందువల్ల కారు యొక్క మార్కెట్ విలువకు సమీపంలో ఉన్న IDVని పొందడానికి ఇది సిఫార్సు చేయబడింది. బీమా చేసిన వ్యక్తికి IDVని తగ్గించడానికి బీమా సంస్థలు 5% నుండి 10% పరిధిని అందిస్తాయి. తక్కువ IDV అంటే తక్కువ ప్రీమియం.

c) ఫైర్ ఇన్సూరెన్స్: ఫైర్ ఇన్సూరెన్సులో బిల్డింగ్‌లు/ప్లాంట్, మెషినరీ, ఫిక్స్చర్‌ల కోసం నష్టపరిహారం లేదా కొత్తదాని విలువ ఆధారంగా బీమా మొత్తాన్ని నిర్ణయించవచ్చు. వస్తువు ధర నుంచి తరుగుదల తీసేసి వాటి మార్కెట్ విలువ ఆధారంగా కంటెంట్‌లు కవర్ చేయబడతాయి. (కొత్తదాని (Reinstatement) విలువ చాప్టర్ 28లో వివరించబడింది - వాణిజ్య బీమా)

d) స్టాక్స్ ఇన్సూరెన్స్: స్టాక్స్ విషయంలో, సమ్ ఇష్యూర్డ్ వాటి మార్కెట్ విలువ. నష్టపోయిన తర్వాత, దెబ్బతిన్న ముడి పదార్థాన్ని రిప్లేస్ చేయడానికి ఈ స్టాక్‌లను మార్కెట్‌లో కొనుగోలు చేయగలిగిన ధరపై బీమా చేసిన వ్యక్తికి పరిహారం చెల్లించబడుతుంది.

e) **మెరైన్ కార్గో ఇన్సూరెన్స్:** ఇది అంగీకరించబడిన విలువగల పాలసీ మరియు కాంట్రాక్ట్ సమయంలో బీమా కంపెనీకీ, బీమా చేసిన వ్యక్తికీ మధ్య కాంట్రాక్ట్ ప్రకారం దీని సమ్ ఇష్యూర్డ్ ఉంటుంది. సాధారణంగా ఇది కమోడిటీ విలువతో పాటు బీమా + రవాణా ఖర్చు అంటే CIF విలువను కలిగి ఉంటుంది.

f) **మెరైన్ హల్ ఇన్సూరెన్స్:** మెరైన్ హల్ ఇన్సూరెన్సులో, కాంట్రాక్ట్ ప్రారంభంలో బీమా చేసిన వ్యక్తికీ మరియు బీమా కంపెనీకీ మధ్య అంగీకరించబడిన మొత్తం సమ్ ఇష్యూర్డ్ విలువ. హల్ /ఓడను పరీక్ష చేసిన తర్వాత ఈ విలువ ధృవీకరించబడిన వాల్యూయర్ ద్వారా నిర్ణయించబడుతుంది.

g) **లయబిలిటీ ఇన్సూరెన్స్:** లయబిలిటీ పాలసీల విషయంలో, పారిశ్రామిక యూనిట్ల లయబిలిటీ సంస్థల ఎక్స్‌పోజర్ స్థాయి, భౌగోళిక వ్యాప్తి (geographical spread) ఆధారంగా బీమా చేయదగ్గ మొత్తం నిర్ధారింపబడుతుంది. అదనపు చట్టపరమైన ఖర్చులు కూడా క్లెయిమ్ పరిహారంలో భాగంగా ఉండవచ్చు. పైన పేర్కొన్న పారామితుల ఆధారంగా బీమా చేసిన వ్యక్తి ద్వారా సమ్ ఇష్యూర్డ్ నిర్ణయించబడుతుంది.

## మీరేం నేర్చుకున్నారు 2

ఒక వైద్యుడు తనపై వచ్చే నిర్లక్ష్యానికి సంబంధించిన ఎటువంటి క్లెయిమ్‌ల నుంచి అయినా తనను తాను రక్షించుకోవడానికి తీసుకోదగ్గ బీమా తెలియజేయండి.

I. వ్యక్తిగత ప్రమాద బీమా

II. ప్రొఫెషనల్ లయబిలిటీ ఇన్సూరెన్సు

III. మెరైన్ హల్ బీమా

IV. ఆరోగ్య బీమా

## సారాంశం

a) రిస్క్‌లను వర్గీకరించే ప్రక్రియ మరియు అవి ఏ కేటగిరీలోకి వస్తాయో నిర్ణయించడం రేట్ మేకింగ్‌కి ముఖ్యమైనది.

b) అండర్‌రైటింగ్ అనేది బీమా కోసం అందించే రిస్క్ ఆమోదయోగ్యమైనదా కాదో తేల్చి, ఆమోదించాల్సి ఉంటే ఏ రేటు, ఏ నిబంధనలు, షరతులతో బీమా కవర్ ఆమోదించబడాలో నిర్ణయించే ప్రక్రియ..

c) రేటు అనేది బీమా చేయవలసిన యూనిట్ ధర.

d) బీమా ధర తగినంతగానూ, సహేతుకంగానూ ఉండేలా చూడడం రేటు మేకింగ్ ప్రాథమిక లక్ష్యం.

e) ఖర్చులు, నిల్వలు మరియు లాభాలను అందించడానికి 'ప్యూర్ ప్రీమియం'కు శాతాలను జోడించడం ద్వారా తగిన విధంగా లోడ్ చేయబడుతుంది లేదా పెంచబడుతుంది.

f) బీమా పరిభాషలో హజార్డ్ అనే పదం, ప్రమాదం నుంచి ఉత్పన్నమయ్యే నష్టాన్ని సృష్టించే లేదా పెంచే పరిస్థితులు లేదా ఫీచర్లు, లక్షణాలను సూచిస్తుంది.

g) తగ్గింపు/అదనపు నిబంధనలను విధించడం యొక్క లక్ష్యం చిన్న క్లెయిమ్‌లను తొలగించడం.

h) అండర్‌రైటింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి నో క్లెయిమ్ బోనస్ శక్తివంతమైన వ్యూహం ఇది రేటింగ్ సిస్టమ్‌లలో అంతర్భాగంగా ఉంటుంది.

i) పాలసీ షరతు ప్రకారం సమ్ ఇష్యూర్డ్ బీమా కంపెనీ నష్టపరిహారంగా చెల్లించే గరిష్ట మొత్తం.

**కీలక పదాలు**

a) అండర్‌రైటింగ్

b) రేటు మేకింగ్

c) భౌతిక ప్రమాదాలు

d) నైతిక ప్రమాదాలు

e) నష్టపరిహారం

f) ప్రీమియం లోడ్ చేయడం

g) వారెంటీలు

h) తగ్గింపులు

i) అదనం

**మీరేం నేర్చుకున్నారుసమాధానాలు-**

**జవాబు 1** - సరైన ఎంపిక II.

**జవాబు 2** - సరైన ఎంపిక II.

# అధ్యాయం G-03

# వ్యక్తిగత మరియు రిటైల్ బీమా

**అధ్యాయ పరిచయం**

మునుపటి అధ్యాయాలలో మనం సాధారణ బీమాకు సంబంధించిన వివిధ భావనలు మరియు సూత్రాలను నేర్చుకున్నాము. సాధారణ బీమా ప్రొడక్ట్స్ వివిధ మార్కెట్లలో విభిన్నంగా వర్గీకరించబడతాయి. కొందరు వాటిని ఆస్తి (property), ప్రమాదాలు (casualty), బాధ్యత (liability) గా వర్గీకరిస్తారు. ఇతర చోట్ల, అవి ఫైర్, మెరైన్, మోటారు మరియు మిసిలేనియస్‌గా వర్గీకరించబడ్డాయి. ఈ అధ్యాయంలో, రిటైల్ కస్టమర్‌లు కొనుగోలు చేసే వ్యక్తిగత ప్రమాదం, ప్రయాణం, ఇల్లు, షాప్ కీపర్లు, మోటారు బీమా వంటి సాధారణ ప్రొడక్ట్స్ చర్చించబడ్డాయి.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. రిటైల్ ఇన్సూరెన్స్ ప్రొడక్టులు

B. 'ఆల్ రిస్క్‌లు' మరియు 'నేమ్డ్ పెరిల్స్' బీమా పాలసీ

C. ప్యాకేజీ పాలసీలు

D. దుకాణదారుడి బీమా

E. గృహస్థు బీమా

F. సమ్ ఇష్యూర్డ్ మరియు ప్రీమియం

G. మోటార్ ఇన్సూరెన్స్

**ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు ఇవి చేయగలరు:**

1. గృహస్థుల బీమాను వివరించడం
2. షాప్ బీమా కవర్‌ను సిద్ధం చేయడం
3. మోటారు బీమా గురించి చర్చించడం

## A. రిటైల్ బీమా ప్రొడక్ట్స్ )Retail Insurance Products(

నిర్దిష్ట ఆసక్తుల కోసం వ్యక్తుల కోసం కొనుగోలు చేయబడే కొన్ని బీమా ప్రొడక్ట్స్ ఉన్నాయి. అటువంటి బీమాలకు చిన్న వాణిజ్య లేదా వ్యాపార ఆసక్తులు ఉన్నప్పటికీ, ఇవి సాధారణంగా వ్యక్తులకు విక్రయించబడతాయి. కొన్ని మార్కెట్లలో వీటిని 'స్మాల్ టిక్కెట్' పాలసీలు లేదా 'రిటైల్ పాలసీలు' లేదా 'రిటైల్ ప్రొడక్ట్స్' అంటారు. ఇల్లు, మోటారు కార్లు, ద్విచక్ర వాహనాలు, దుకాణాలు వంటి చిన్న వ్యాపారాలు మొదలైన వాటికి సంబంధించిన బీమాలు ఈ వర్గంలోకి వస్తాయి. ఈ ప్రొడక్ట్స్ సాధారణంగా వ్యక్తిగత బీమా పాలసీలు విక్రయించే అదే ఏజెంట్లు/పంపిణీ ఛానెళ్ల ద్వారా విక్రయించబడతాయి, ఎందుకంటే కొనుగోలుదారులు కూడా తప్పనిసరిగా అదే వినియోగదారు విభాగాని (consumer segment)కి చెందినవారు.

## B. 'ఆల్ రిస్కులు' మరియు 'నేమ్డ్ పెరిల్స్' బీమా పాలసీ

సాధారణ బీమా పాలసీలను స్థూలంగా రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చు:

- ✓ నేమ్డ్ పెరిల్ పాలసీలు
- ✓ ఆల్ రిస్క్ పాలసీలు

i. "ఆల్ రిస్క్స్" అంటే బీమా కాంట్రాక్ట్ ప్రత్యేకంగా మినహాయించని ఏ రిస్కునైనా నిబంధనలు, షరతులకు లోబడి కవర్ చేస్తుంది.

ii. ఆల్ -రిస్క్ ఇన్సూరెన్స్ అనేది అందుబాటులో ఉన్న అత్యంత సమగ్రమైన కవరేజ్. అందువల్ల ఇది ఇతర రకాల పాలసీల కంటే దామాషా ప్రకారం ఎక్కువ ధర నిర్ణయించబడుతుంది మరియు ఈ రకమైన బీమా ధర క్లెయిమ్ సంభావ్యత (probability)తో కొలుస్తారు.

iii. నేమ్డ్ పెరిల్ పాలసీలు అంటే, కవర్ చేయబడిన ప్రమాదాలు ప్రత్యేకంగా పేర్కొనబడినవీ మరియు నిర్వచించబడినవి.

## C. ప్యాకేజీ విధానాలు )Package policies(

i. ప్యాకేజీ కవర్లు ఒకే డాక్యుమెంట్ క్రింద కవర్ల కాంబినేషన్ ని అందిస్తాయి.

ii. ఉదాహరణకు హౌస్ హోల్డర్స్ పాలసీ, షాప్‌కీపర్ పాలసీ, ఆఫీస్ ప్యాకేజీ పాలసీ మొదలైన కవర్‌లు ఉన్నాయి. ఒక పాలసీ క్రింద, భవనాలు, కంటెంట్స్ మొదలైన వాటితో సహా వివిధ భౌతిక ఆస్తులను కవర్ చేయడానికి ప్రయత్నిస్తాయి.

iii. ఇటువంటి పాలసీలలో కొన్ని వ్యక్తిగత కవర్లు లేదా బాధ్యత కవర్లు కూడా ఉండవచ్చు.

iv. ప్యాకేజీ కవర్‌లు అన్ని విభాగాలకు సాధారణ నిబంధనలు, షరతులు, పాలసీలోని నిర్దిష్ట విభాగానికి నిర్దిష్ట నిబంధనలను కలిగి ఉండవచ్చు.

## D. షాప్‌కీపర్ బీమా )Shopkeeper's Insurance(

ఒక షాప్ యజమాని వ్యాపారాన్ని పునఃప్రారంభించడానికి పెద్ద మొత్తంలో డబ్బును కలిగి ఉన్న కార్పొరేట్ హౌస్ ఓనర్ లాంటి వాడు కాదు. ఒక్క దుర్ఘటన జరిగిందంటే తమ దుకాణాన్ని మూసివేయడానికి దారితీయవచ్చు మరియు బహుశా ఆమె/అతని కుటుంబాన్ని నాశనం చేయవచ్చు. తిరిగి చెల్లించాల్సిన బ్యాంకు రుణాలు కూడా ఉండవచ్చు. దుకాణ యజమాని కార్యకలాపాల వల్ల ప్రజల్లో ఎవరైనా వ్యక్తిగతంగా గాయపడడం లేదా ఆమె/అతని ఆస్తికి నష్టం జరిగే అవకాశం ఎల్లప్పుడూ ఉంటుంది. నష్టపరిహారం చెల్లించడానికి షాప్ యజమానిని కోర్టు బాధ్యుడిగా చేస్తుంది. అలాంటి పరిస్థితులు దుకాణదారుని కూడా నాశనం చేస్తాయి. కాబట్టి, ఈ జీవనోపాధిని కాపాడుకోవడం చాలా అవసరం.

వ్యాపార దుకాణం/రిటైల్ వ్యాపారంలో ఇటువంటి అనేక అంశాలను కవర్ చేయడానికి షాప్‌కీపర్ బీమా పాలసీలు రూపొందించబడ్డాయి. పురాతన వస్తువుల (antique) దుకాణం, బార్బర్‌షాప్, బ్యూటీ పార్లర్, బుక్‌స్టోర్, డిపార్ట్‌మెంట్ స్టోర్, డ్రై క్లీనర్‌లు, గిఫ్ట్ షాప్, ఫార్మసీ, స్టేషనరీ షాప్, టాయ్ షాప్, దుస్తుల స్టోర్ మొదలైన అనేక రకాల షాపుల నిర్దిష్ట ప్రయోజనాలను కవర్ చేయడానికి కస్టమైజ్ చేయబడిన పాలసీలు ఉన్నాయి.

### 1. దుకాణదారుడి బీమా దేనికి వర్తిస్తుంది?

రిటైల్ వ్యాపారంలోని నిర్దిష్ట అంశాలను రక్షించడానికి కవర్ అందించడానికి ఈ పాలసీని రూపొందించవచ్చు. ఇది సాధారణంగా అగ్నిప్రమాదం, భూకంపం, వరదలు లేదా దురాగతం, దొంగతనం నష్టం కారణంగా షాప్ భవనం మరియు అందులోని వస్తువులకు జరిగిన నష్టాన్ని కవర్ చేస్తుంది; షాప్ బీమాలో వ్యాపార అంతరాయ రక్షణ (interruption protection) కూడా ఉంటుంది. వ్యాపార కార్యకలాపాలకు అంతరాయం కలిగించే ఊహించని ప్రమాదం సంభవించినప్పుడు ఏదైనా ఆదాయ నష్టం లేదా అదనపు వ్యయాన్ని ఇది కవర్ చేస్తుంది. బీమా చేసిన వ్యక్తి/అతని కార్యకలాపాల పరిధిని బట్టి కవరేజీని ఎంచుకోవచ్చు.

బీమా చేసిన వ్యక్తి ఎంచుకోగల అదనపు కవర్‌ల విషయంలో ఒక బీమా సంస్థకూ మరో బీమా సంస్థకూ మధ్య తేడాలు ఉండవచ్చు మరియు నాన్ -లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల సంబంధిత వెబ్‌సైట్‌ల నుండి వీటిని తెలుసుకోవచ్చు. వాటిల్లో కొన్ని:

i. **దొంగతనాలు మరియు ఇంట్లోదూరడం:** హౌస్‌బ్రేకింగ్, దొంగతనం మరియు చోరీకి ఆఫీసు కంటెంట్ కవర్

ii. **మెషినరీ బ్రేక్‌డౌన్** : ఎలక్ట్రికల్ /మెకానికల్ ఉపకరణాల పనిచేయకపోవడం కోసం కవర్

iii. ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు ఉపకరణాలు:

- ✓ ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు ఆల్ -రిస్క్ కవర్‌ను అందిస్తుంది
- ✓ ఎలక్ట్రానిక్ ఇన్ స్టాలేషన్ ల నష్టానికి కవర్

iv. **మనీ ఇన్సూరెన్స్**: ఈ క్రింది చోట్ల ప్రమాదం కారణంగా డబ్బు నష్టం జరిగితే కవరేజీని అందిస్తుంది :

- ✓ వ్యాపార ఆవరణ నుండి బ్యాంకుకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు
- ✓ వ్యాపార ఆవరణలో ఉన్న సేఫ్
- ✓ వ్యాపార ఆవరణలో ఉన్న టిల్ (బాక్స్/ డ్రాయర్/ కౌంటర్).

v. **సామాను**: అధికారిక ప్రయోజనాల కోసం ప్రయాణంలో ఉన్నప్పుడు సామాను పోగొట్టుకున్నందుకు పరిహారం

vi. ఫిక్స్‌డ్ ప్లేట్ గ్లాస్ మరియు శానిటరీ ఫిట్టింగ్‌లు ప్రమాదవశాత్తూ వీటికి జరిగే నష్టాన్ని కవర్ చేస్తాయి:

- ✓ ఫిక్స్‌డ్ ప్లేట్ గ్లాస్
- ✓ శానిటరీ ఫిట్టింగ్‌లు
- ✓ నియాన్ సైన్ / గ్లో సైన్ / హోర్డింగ్

vii. **వ్యక్తిగత ప్రమాదం**

viii. నమ్మకద్రోహం **/ ఉద్యోగుల నిజాయితీ లేనితనం**: ఉద్యోగుల నిజాయితీ లేని చర్యల వల్ల కలిగే ఆర్థిక నష్టం లేదా భౌతిక నష్టాన్ని కవర్ చేస్తుంది.

ix. **చట్టపరమైన బాధ్యత (Legal Liability)**:

- ✓ ఉద్యోగ సమయంలోనూ మరియు ఉద్యోగ కారణంగా సంభవించే ప్రమాదాలకు పరిహారం
- ✓ థర్డ్ పార్టీలకు చట్టపరమైన బాధ్యత కోసం కవర్ అందిస్తుంది.

అగ్ని/దోపిడీ/ సామాను/ ప్లేట్ గ్లాస్/ ఫిడిలిటీ గ్యారెంటీ/ వర్క్‌మెన్ కాంపెన్సేషన్ మరియు పబ్లిక్ లయబిలిటీ పాలసీలు (తదుపరి అధ్యాయానికి సంబంధించినవి) కూడా విడిగా తీసుకోవచ్చు.

ఉగ్రవాదం (Terrorism) కవర్ కూడా కలపబడవచ్చు. మినహాయింపులు (exclusions) సాధారణంగా హౌస్ హోల్డర్స్ బీమాలో మాదిరిగానే ఉంటాయి.

---

## E. గృహస్థుల బీమా )Householder's Insurance(

హౌస్ హోల్డర్స్ (గృహస్థుల) బీమా పాలసీ క్రింద కవరేజీలు చాలా విస్తృతంగా ఉంటాయి. ఇది సాధారణంగా గృహస్థు అన్ని అవసరాలకు సంబంధించిన ప్యాకేజీ.

మంటలు, మెరుపులు, ప్రేలుడు, విమానం పడిపోవడం/దానివల్ల తీవ్ర నష్టం (సాధారణంగా FLEXA అని పిలుస్తారు) వంటి నష్టాలు సాధారణంగా కవర్ చేయబడతాయి; తుఫాను, గాలిదుమారం, వరదలు, మరియు ఉప్పెన (inundation), సాధారణంగా STFI అని పిలుస్తారు); మరియు దొంగతనం. కవరేజ్ కంపెనీ నుండి కంపెనీకి మరియు పాలసీ నుండి పాలసీకి భిన్నంగా ఉంటుంది.

భవనంతో పాటు, ఇది ఇంటిలోని వస్తువుల దొంగతనం, ఇంట్లోకి చొరబడడం, చోరీ, వ్యక్తిగత వస్తువుల దొంగతనం (larceny) జరిగినపుడు కవర్ చేస్తుంది. ఆభరణాలు ధరించినప్పుడు లేదా లాక్ చేయబడిన సేఫ్‌లో ఉంచినప్పుడు కూడా గృహస్థుల బీమా క్రింద బీమా చేయవచ్చు. హౌస్ హోల్డ్ అప్లయన్సెస్, ఎలక్ట్రానిక్ అప్లయన్సెస్ యొక్క, ఎలక్ట్రికల్, మెకానికల్ దోషాలకి కూడా కవర్ ఇవ్వబడుతుంది.

అదేవిధంగా, హౌస్ హోల్డ్ బీమా ప్యాకేజీ వ్యక్తిగత సామాను కోల్పోవడం, ప్రయాణ సమయంలో పోగొట్టుకోవడం లేదా పొరుగువారికి/విజిటర్స్ కి సంబంధించిన న్యాయపరమైన బాధ్యతలు కూడా గృహస్తుల బీమా ప్యాకేజీలో భాగమై ఉండవచ్చు. కొన్ని బీమా సంస్థలు పెడల్ సైకిల్, వ్యక్తిగత ప్రమాదం మరియు వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ (పరిహారం) కోసం కూడా కవరేజీని అందిస్తాయి.

IRDAI 1 ఏప్రిల్ , 2021 నుండి అమలులోకి వచ్చే ఒక స్టాండర్డ్ ప్రొడక్టుని ప్రవేశపెట్టింది. అది 10 సంవత్సరాల పిరియడ్ తో ఉన్న భారత్ గృహ రక్షా పాలసీ. ఇది ఫైర్, దాని అనుబంధ ప్రమాదాల బీమా వ్యాపారాన్ని నిర్వహించే సాధారణ బీమా సంస్థలన్నీ తప్పనిసరిగా అందించాలి.

**భారత్ గృహ రక్ష (ఇల్లు, ఇంటి వస్తువుల కోసం ఉద్దేశించబడింది)** పాలసీ అగ్ని ప్రమాదం, ప్రకృతి వైపరీత్యాలు, అడవి, పొదలు అంటుకోవడం, తాకిడి నష్టం, అల్లర్లు, సమ్మె, దురాగతాలు, తీవ్రవాదం (terrorism), పైపులు పగిలిపోవడం, వాటర్ ట్యాంకలు పొంగిపొర్లడం, ఆటోమేటిక్ స్ప్రింక్లర్ ఇన్ స్టలేషన్ ల నుంచి లీకేజ్ మరియు దొంగతనం వంటి అనేక రకాల ప్రమాదాలు జరి గినపుడు కవర్ అందిస్తుంది. ఈ పైన పేర్కొన్న సంఘటనలలో ఏదైనా సంభవించిన 7 రోజులలోపు తెలియజేయాలి. ఈ పాలసీ 1 నుండి 10 సంవత్సరాల వరకు ఉంటుంది.

గృహ భవనంతో పాటు, భవనంలో ఉన్న కంటెంట్స్ కూడా ఆటోమేటిక్ గా(వివరాల ప్రకటన అవసరం లేకుండా) కూడా సమ్ ఇష్యూర్డ్‌లో 20% వరకూ, భవనం గరిష్టంగా రూ.10 లక్షలకు లోబడి పాలసీ కవర్ చేస్తుంది. వివరాలను ప్రకటించడం ద్వారా జనరల్ కంటెంట్స్ కోసం అధిక బీమా మొత్తాన్ని కూడా ఎంచుకోవచ్చు.

పాలసీ రెండు ఐచ్ఛిక కవర్లను అందిస్తుంది, అవి (i) ఆభరణాలు మరియు అరుదైన వస్తువులు, వాటి కోసం బీమా; మరియు (ii) పాలసీ క్రింద బీమా చేయబడిన ప్రమాదం కారణంగా బీమా చేయబడిన వ్యక్తి మరియు జీవిత భాగస్వామి వ్యక్తిగత ప్రమాదం.

పాలసీ అండర్‌ఇన్సూరెన్సుకు పూర్తిగా మినహాయింపు ఇస్తుంది. అంటే, పాలసీదారు డిక్లేర్ చేసిన సమ్ ఇష్యూర్డ్ ఆస్తికి ప్రకటించాల్సిన దాని కంటే తక్కువగా ఉంటే, పాలసీదారు క్లెయిమ్ దామాషా ప్రకారం పరిష్కరించబడదు కానీ ప్రకటించబడిన సమ్ ఇష్యూర్డ్  వరకు లభిస్తుంది.

---

## F. సమ్ ఇష్యూర్డ్ మరియు ప్రీమియం (Sum Insured and Premium)

పారిశ్రామిక యూనిట్లు లేదా కార్యాలయాలు ఆస్తుల విలువను చూపే ఖాతాల పుస్తకాలను నిర్వహిస్తాయి, కాబట్టి, బీమా మొత్తాన్ని చేరుకోవడం కష్టం కాదు. దుకాణం మరియు ఇంటి విషయంలో ఇది ఎల్లప్పుడూ సాధ్యం కాకపోవచ్చు.

గృహస్థుల బీమా క్రింద ఇప్పటికే పేర్కొన్నట్లుగా, సాధారణంగా, బీమా మొత్తాన్ని ఫిక్సింగ్ చేయడానికి రెండు పద్ధతులు ఉన్నాయి, అవి. మార్కెట్ విలువ మరియు రీఇన్‌స్టేట్‌మెంట్/రిప్లేస్మెంట్ విలువ.

డబ్బు, సామాను, వ్యక్తిగత ప్రమాదం వంటి అదనపు కవరేజీ కోసం ప్రీమియం బీమా మొత్తం మరియు ఎంచుకున్న కవర్లపై ఆధారపడి ఉంటుంది.

**సమ్ ఇష్యూర్డ్) ఎలా ఫిక్స్ చేస్తారు?**

i. సాధారణంగా, ఫైర్ ఇన్సూరెన్స్ కోసం, బీమా మొత్తాన్ని నిర్ణయించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి. ఒకటి మార్కెట్ విలువ (MV) మరియు మరొకటి రీఇన్‌స్టేట్‌మెంట్ వేల్యూ (RIV). M.V. విషయంలో, నష్టం జరిగినప్పుడు, ఆస్తి వయస్సును బట్టి తరుగుదల విధించబడుతుంది. ఈ పద్ధతి ప్రకారం, ఆస్తిని రిప్లేస్ చేయడానికి బీమా చేసిన వ్యక్తికి తగినంత మొత్తం చెల్లించబడదు.

ii. RIV పద్ధతిలో, బీమా కంపెనీ సమ్ ఇష్యూర్డ్‌కి లోబడి రిప్లేస్‌మెంట్ ఖర్చును చెల్లిస్తుంది. ఈ పద్ధతిలో, ఎటువంటి తరుగుదల విధించబడదు. ఒక షరతు ఏమిటంటే, క్లెయిమ్ పొందడానికి దెబ్బతిన్న

ఆస్తిని మరమ్మతులు చేయాలి/రిప్లేస్ చేయాలి. RIV పద్ధతి స్థిర ఆస్తులకు మాత్రమే అనుమతించబడుతుందనీ మరియు ప్రక్రియలో ఉన్న స్టాక్‌లు మరియు స్టాక్‌ల వంటి ఇతర ఆస్తులకు కాదని గమనించవచ్చు.

చాలా పాలసీలు భవనాన్ని దాని పునర్నిర్మాణం కోసం బీమా చేస్తాయి, దీనిని 'రీఇన్‌స్టేట్‌మెంట్ వేల్యూ' అంటారు (మరియు 'మార్కెట్ విలువ'పై కాదు). రీఇన్‌స్టేట్‌మెంట్ వేల్యూ అనేది ఇల్లు దెబ్బతిన్నట్లయితే దానిని పునర్నిర్మించడానికి అయ్యే ఖర్చు. మరోవైపు, మార్కెట్ విలువ మాత్రం ఆస్తి వయస్సు, తరుగుదల మొదలైన అంశాలపై ఆధారపడి ఉంటుంది.

బీమా మొత్తం సాధారణంగా బీమా చేయబడిన ఇంటి కట్టడాన్ని చదరపు అడుగుకు నిర్మాణ రేటుతో గుణించడం ద్వారా లెక్కించబడుతుంది. ఇంటిలోని వస్తువులు - ఫర్నిచర్, మన్నికైన వస్తువులు, బట్టలు, పాత్రలు మొదలైనవి - మార్కెట్ విలువ ఆధారంగా అంటే తరుగుదల తర్వాత సారూప్య (similar) వస్తువుల ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా లెక్కించబడతాయి.

ప్రీమియం బీమా చేయబడిన విలువ మరియు తీసుకున్న కవరేజీపై ఆధారపడి ఉంటుంది

**మీరేం నేర్చుకున్నారు *1***

ప్యాకేజీ విధానానికి సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?

I. ప్యాకేజీ పాలసీ సింగిల్ డాక్యుమెంట్ క్రింద కవర్ల కాంబినేషన్ ని అందిస్తుంది

II. ప్యాకేజీ పాలసీ భవనాల వంటి భౌతిక ఆస్తుల (physical assets) ను మాత్రమే కవర్ చేస్తుంది

III. నేమ్డ్ పెరిల్ పాలసీ లేదా ప్యాకేజీ పాలసీ అదే ధరకు వస్తుంది.

IV. నేమ్డ్ పెరిల్ పాలసీలను మాత్రమే కొనుగోలు చేయవచ్చు మరియు ప్యాకేజీ పాలసీలు అందుబాటులో ఉండవు.

## నిర్వచనం

కొన్ని ముఖ్యమైన నిర్వచనాలు

a) దొంగతనం అంటే అక్కడి నుండి కంటెంట్స్ ని దొంగిలించే ఉద్దేశంతో బీమా చేయబడిన ఆవరణలోకి ఊహించని రీతిలోనూ అనధికారికంగానూ దూకుడుగానూ మరియు గుర్తించదగిన మార్గాల ద్వారా ప్రవేశించడం లేదా నిష్క్రమించడం.

b) **హౌస్ బ్రేకింగ్** అంటే నేరం చేసే ఉద్దేశ్యంతో ఇంట్లోకి అనుమతి లేకుండా ప్రవేశించడం.

c) **దోపిడీ (Robbery)** అంటే దూకుడుగా హింసాత్మక మార్గాలను బీమా చేయబడిన వ్యక్తి మరియు/లేదా బీమా చేయబడిన ఉద్యోగులపై ఉపయోగించి బీమా చేసిన ఆవరణలో వస్తువులను దొంగిలించడం.

d) **సేఫ్** అంటే విలువైన వస్తువులను సురక్షితంగానూ భద్రంగానూ నిల్వ చేయడం కోసం రూపొందించిన బీమా చేసిన వ్యక్తి ఆవరణలో బలమైన క్యాబినెట్ మరియు దాని అందుబాటు కూడా పరిమితంగా ఉంటుంది.

e) దొంగతనం అనేది అన్ని నేరాలకు సాధారణ పదం, దీనిలో ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా మరియు మోసపూరితంగా మరొకరి ఆస్తిని అనుమతి లేదా సమ్మతి లేకుండా మరియు ఉపయోగం లేదా స్వంత విక్రయాని (potential sale) కి మార్చాలనే ఉద్దేశ్యంతో తీసుకుంటాడు. **థెఫ్ట్** (దొంగతనం) అంటే 'లార్సెనీ'కి పర్యాయపదం.

## మీరేం నేర్చుకున్నారు *2*

దుకాణదారు ప్యాకేజీ పాలసీ క్రింద, బీమా చేసిన వ్యక్తి అదనపు 'ఫిక్స్డ్ ప్లేట్ గ్లాస్ మరియు శానిటరీ ఫిట్టింగ్స్' కవర్‌ని ఎంచుకోవచ్చు. ఇది క్రింది వాటిలో ప్రమాదవశాత్తూ జరిగిన నష్టాన్ని కవర్ చేస్తుంది?

I. ఫిక్స్డ్ ప్లేట్ గ్లాస్

II. సానిటరీ ఫిట్టింగ్స్

III. నియాన్ సైన్స్ (సంకేతాలు)

IV. పైన ఉన్నవన్నీ

## G. మోటార్ ఇన్సూరెన్స్

ఈ పరిస్థితి గురించి ఆలోచించండి: రేవతి తన పొదుపు మొత్తాన్నీ పెట్టి కొత్త కారు కొని డ్రైవ్ కోసం వెళ్లింది. ఎక్కడి నుంచో ఓ కుక్క అడ్డుగా వచ్చేసరికి దానిని ఢీకొట్టకుండా ఉండేందుకు రేవతి ఒక్కసారిగా పక్కకు తిప్పి డివైడర్‌పై నుంచి దూసుకెళ్లి మరో కారును ఢీకొట్టి రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని గాయపరిచింది. ఒక్క సంఘటన ఫలితంగా రేవతి సొంత కారు, పబ్లిక్ ప్రాపర్టీ, మరో కారుకు నష్టం వాటిల్లడంతో పాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి.

ఈ దృష్టాంతంలో, రేవతికి కారు ఇన్సూరెన్స్ లేకపోతే, ఆమె కారుని కొనుగోలు చేయడానికి అయ్యే ఖర్చు కంటే చాలా ఎక్కువ చెల్లించాల్సి రావచ్చు.

- ✓ రేవతి లేదా అలాంటి వారి వద్ద చెల్లించడానికి అంత డబ్బు ఉంటుందా?
- ✓ రేవతి చర్యలకు, అవతలి పార్టీ యొక్క బీమా చెల్లించాలా?
- ✓ వారికి బీమా లేకపోతే ఏం చేయాలి?

అందుకే మన దేశపు చట్టాలు థర్డ్-పార్టీ లయబిలిటీ ఇన్సూరెన్సుని కలిగి ఉండటం తప్పనిసరి చేసింది. మోటారు బీమా ఇటువంటి ప్రమాదాలు జరగకుండా నిరోధించలేనప్పటికీ, ఇది యజమానికి ఆర్థిక సురక్షణని అందిస్తుంది.

ప్రమాదమే కాకుండా, కారు దొంగిలించబడవచ్చు, ప్రమాదంలో పాడైపోవచ్చు లేదా అగ్నిప్రమాదంలో ధ్వంసం చేయబడవచ్చు. అప్పుడు యజమాని ఆర్థికంగా నష్టపోతాడు.

మోటారు బీమా తప్పనిసరిగా వాహన యజమాని మాత్రమే తీసుకోవాలి (అనగా భారతదేశంలోని ప్రాంతీయ రవాణా అథారిటీలో వాహనం ఎవరి పేరు మీద రిజిస్టర్ చేయబడిందో వారు).

## ముఖ్యాంశాలు

**తప్పనిసరి థర్డ్ పార్టీ బీమా (Mandatory Third Party Insurance)**

మోటారు వాహనాల చట్టం, 1988 ప్రకారం, పబ్లిక్ రోడ్లపై తిరిగే ప్రతి వాహనం యజమాని తప్పనిసరిగా బీమా పాలసీని తీసుకోవడం, ఆ ఖర్చులను కవర్ చేయడం తప్పనిసరి, ప్రమాదవశాత్తు మరణం, శారీరక గాయం లేదా ఆస్తి నష్టం యజమాని థర్డ్ పార్టీకి నష్టపరిహారంగా చెల్లించడానికి చట్టబద్ధంగా బాధ్యత వహిస్తాడు. అటువంటి బీమాకు రుజువుగా వాహనంలో బీమా సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి.

## 1. మోటారు బీమా కవరేజ్

దేశంలో వాహనాల సంఖ్య అధికంగా ఉంది. ప్రతిరోజూ కొత్త వాహనాలు రోడ్డుపైకి వస్తున్నాయి. వాటిలో కొన్ని చాలా ఖరీదైనవి కూడా. భారతదేశంలో, వాహనాలు వ్యర్థం కావనీ, కేవలం చేతులు మారుతూ ఉంటాయనీ ప్రజలు అంటుంటారు. అంటే పాత వాహనాలు రోడ్లపై కొనసాగుతున్నాయి, వాటికి తోడు కొత్త వాహనాలు వచ్చేస్తున్నాయి. వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్ల విస్తీర్ణం (డ్రైవింగ్ కోసం స్థలం) పెరగడం లేదు. రోడ్డుపై నడిచే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని పోలీసులు, ఆస్పత్రి గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాద బాధితులకు న్యాయస్థానాల ద్వారా అందజేసే పరిహారాలు పెరుగుతున్నాయి. వాహనాల మరమ్మతు ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. **ఇవన్నీ దేశంలో మోటారు బీమా ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయి.**

ప్రమాదాలు మరియు కొన్ని ఇతర కారణాల వల్ల వాహనాల నష్టం మరియు వాటికి కలిగే దెబ్బలకు మోటారు బీమా వర్తిస్తుంది. మోటారు బీమా తమ వాహనాల వల్ల కలిగే ప్రమాదాల బాధితులకు పరిహారం చెల్లించడానికి వాహన యజమానుల చట్టపరమైన బాధ్యతను కూడా కవర్ చేస్తుంది.

ప్రభుత్వ ఆదేశం ఉన్నప్పటికీ, దేశంలోని అన్ని వాహనాలూ బీమా చేయబడటం లేదు.

మోటార్ ఇన్సూరెన్స్ పబ్లిక్ రోడ్లపై తిరిగే అన్ని రకాల వాహనాలను కవర్ చేస్తుంది:

- ✓ ద్విచక్ర వాహనాలు (టూ వీలర్లు)
- ✓ ప్రైవేట్ కార్లు
- ✓ అన్ని రకాల వాణిజ్య వాహనాలు: సరకు రవాణా, ప్రయాణీకుల రవాణా
- ✓ వివిధ ఇతర రకాల వాహనాలు ఉదా. క్రేన్లు,
- ✓ మోటార్ ట్రేడ్ (షోరూమ్‌లు, గ్యారేజీలలో వాహనాలు)

**'థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్-'**

ఇతర పార్టీ చట్టపరమైన చర్యల నుండి రక్షణ కోసం కొనుగోలు చేయబడిన బీమా పాలసీ ఇది. థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ అనేది ఒక ఇన్సూరెన్స్ కంపెనీ (సెకండ్ పార్టీ) నుండి బీమా చేయబడిన వ్యక్తి (మొదటి పార్టీ) ద్వారా బీమా చేయబడిన వ్యక్తి చర్యల వల్ల ఉత్పన్నమయ్యే బాధ్యత కోసం మరొక పార్టీ క్లెయిమ్‌ల (థర్డ్ పార్టీ) నుండి రక్షణ కోసం కొనుగోలు చేయబడుతుంది.

థర్డ్ పార్టీ బీమాను 'లయబిలిటీ ఇన్సూరెన్స్' అని కూడా అంటారు.

మార్కెట్లో ప్రసిద్ధి చెందిన రెండు ముఖ్యమైన రకాల కవర్లు క్రింద చర్చించబడ్డాయి:

**యాక్ట్ [చట్టానికి మాత్రమే తగిన] ఓన్లీ పాలసీ:** మోటారు వాహనాల చట్టం ప్రకారం, పబ్లిక్ ప్రదేశాల్లో తిరిగే ఏ వాహనమైనా థర్డ్ పార్టీకి సంబంధించిన బాధ్యతలను బీమా చేయడం తప్పనిసరి.

పరిహారాన్ని చెల్లించడానికి వాహన యజమాని చట్టపరమైన బాధ్యతను మాత్రమే పాలసీ కవర్ చేస్తుంది:

- ✓ థర్డ్ పార్టీ శారీరిక గాయం లేదా మరణం
- ✓ థర్డ్ పార్టీ ఆస్తి నష్టం

మరణం లేదా గాయం మరియు నష్టానికి సంబంధించి అపరిమితమైన మొత్తపు బాధ్యత కవర్ చేయబడుతుంది.

మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబ్యునల్ (MACT)లో మోటారు ప్రమాదం కారణంగా మరణించిన లేదా గాయపడిన థర్డ్ పార్టీ బాధితులకు పరిహారం కోసం క్లెయిమ్‌లను ఫిర్యాదుదారు దాఖలు చేయాలి.

**'కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంట్ )CPA) ఇన్సూరెన్స్'**

IRDAI ఓనర్-డ్రైవర్ కోసం ఒక స్టాండ్-అలోన్ కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంట్ )CPA) ఇన్సూరెన్స్ కవర్‌ని 1 జనవరి 2019 నుండి అమలు చేయడానికి అనుమతించింది. వాహనాన్ని నడుపుతున్నప్పుడు, బీమా చేయబడిన వాహనంలో ఎక్కి/దిగేవారు లేదా ప్రయాణించేవారితో సహా కో-డ్రైవర్ గా ఓనర్-డ్రైవర్‌కు కవర్ అందించబడుతుంది. అయితే, పాలసీహోల్డర్ **లయబిలిటీ ఓన్లీ పాలసీ** లేదా **ప్యాకేజీ పాలసీ**లో భాగంగా CPA కవర్‌ని ఎంచుకోవచ్చు. పాలసీదారు స్టాండ్-ఎలోన్ CPA పాలసీని ఎంచుకునే సందర్భంలో, లయబిలిటీలో ప్యాకేజీ పాలసీలో భాగంగా అందించే CPA కవర్ లేదా తొలగించబడుతుంది.

**ప్యాకేజీ (థర్డ్ పార్టీ బాధ్యత + సొంత నష్టం) :కాంప్రహెన్సిప్ పాలసీ /**

పైన పేర్కొన్న వాటితో పాటు, నిర్దేశిత ప్రమాదాల కారణంగా బీమా చేయబడిన వాహనానికి జరిగే నష్టం లేదా డేమేజి (మోటారు వాహనాలకు స్వంత నష్టం అని పిలుస్తారు) కూడా పాలసీలోని ఇతర నిబంధనలు, షరతులతో ప్రకటించిన విలువకు (IDV అని పిలుస్తారు - పైన చర్చించబడింది) లోబడి కవర్ చేయబడుతుంది. ఈ ప్రమాదాలలో కొన్ని అగ్ని ప్రమాదం, దొంగతనం, అల్లర్లు, సమ్మె, భూకంపం, వరదలు, యాక్సిడెంట్లు మొదలైనవి.

కొన్ని బీమా సంస్థలు ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి వర్క్ షాప్‌కు వెళ్ళే ఛార్జీలను కూడా చెల్లించవచ్చు. **యాక్ట్** (లయబిలిటీ) **ఓన్లీ** పాలసీ క్రింద మంజూరు చేయబడిన కంపల్సరీ కవర్‌తో పాటు, అగ్ని ప్రమాదం

మరియు/లేదా దొంగతనాల ప్రమాదాన్ని మాత్రమే కవర్ చేసే పరిమిత (restricted) కవర్ కూడా అందుబాటులో ఉంది.

ఈ పాలసీ వాహనంలో అమర్చిన ఉపకరణాలకు నష్టం లేదా డేమేజినీ, ప్రయాణీకుల కోసం ప్రైవేట్ కార్ పాలసీల క్రింద వ్యక్తిగత ప్రమాద కవర్, పెయిడ్ డ్రైవర్‌నీ కవర్ చేస్తుంది; వాణిజ్య వాహనాలలో ఉద్యోగులు మరియు కిరాయి చెల్లించని ప్రయాణీకులకు చట్టపరమైన బాధ్యతని కవర్ చేస్తుంది. బీమా సంస్థలు ఉచిత అత్యవసర సేవలను కూడా అందిస్తాయి లేదా బ్రేక్ డౌన్ అయినప్పుడు వేరే కారును పంపిస్తాయి.

**2. మినహాయింపులు (Exclusions)**

పాలసీల క్రింద కొన్ని ముఖ్యమైన మినహాయింపులు చెల్లుబాటు కాని డ్రైవింగ్ లైసెన్స్ తో లేదా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అరుగుదల, బ్రేక్‌డౌన్ లు, పర్యవసాన నష్టం (consequential loss) మొదలైనవి `ఉపయోగించడానికి పరిమితులు' (ఉదా. ప్రైవేట్ కారును టాక్సీగా ఉపయోగించడం) ఉల్లంఘించి వాహన వినియోగం కూడా కవర్ చేయబడదు.

**3. సమ్ ఇష్యూర్డ్ మరియు ప్రీమియం (Sum Insured and Premium)**

మోటారు పాలసీలో వాహనం బీమా మొత్తం ఇన్సూర్డ్ డిక్లేర్డ్ వాల్యూ (IDV)గా సూచించబడుతుంది.

వాహనం దొంగిలించబడినప్పుడు లేదా ప్రమాదంలో మరమ్మతులకు వీలుకాని విధంగా నష్టం జరిగితే, క్లెయిమ్ మొత్తం IDV ఆధారంగా నిర్ణయించబడుతుంది.

రేటింగ్/ప్రీమియం లెక్కింపు అనేది బీమా చేసిన వ్యక్తి డిక్లేర్డ్ విలువ, క్యూబిక్ కెపాసిటీ, భౌగోళిక జోన్ , వాహనం వయస్సు మొదలైన అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**మీరేం నేర్చుకున్నారు *3***

మోటారు బీమా ఎవరి పేరుతో తీసుకోవాలి?

I. రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీలో రిజిస్టర్ చేయబడిన వాహన యజమాని పేరు మీద

II. వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి యజమానికి భిన్నంగా ఉన్నట్లయితే, వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి పేరు మీద, ప్రాంతీయ రవాణా అథారిటీ ఆమోదానికి లోబడి

III. వాహన యజమానితో సహా వాహన యజమాని కుటుంబ సభ్యులెవరైనా పేరు మీద, ప్రాంతీయ రవాణా అథారిటీ ఆమోదానికి లోబడి

IV. వాహనం యజమాని కాకుండా మరెవరైనా నడుపుతుంటే, వాహన యజమాని పేరుపై ప్రైమరీ పాలసీ ఉండాలి, మరియు వాహనం నడుపుతున్న వ్యక్తులందరి పేర్లపై అదనపు పాలసీలను కొనుగోలు చేయాలి.

**సారాంశం**

a) పాలసీలో పేర్కొన్న ప్రమాదాలు లేదా సంఘటనల నుండి బీమా చేయబడిన ఆస్తికి కలిగే నష్టాలపై మాత్రమే గృహస్థుల బీమా పాలసీ కవరేజీని అందిస్తుంది. కవర్ చేయబడిన ప్రమాదాలు స్పష్టంగా వివరించబడతాయి.

b) గృహస్థుల బీమా నిర్మాణం (కన్‌స్ట్రక్షన్ ), దానిలోని వస్తువులకు అగ్ని ప్రమాదాన్నీ మరియు అల్లర్లు, పైపులు పగిలిపోవడం, భూకంపాలు మొదలైన వాటిని కవర్ చేస్తుంది. కట్టడంతో పాటుగా, ఇది కంటెంట్స్‌ని బర్గ్లరీ, చోరీ, లార్సెనీ, దొంగతనం వంటి వాటికి సంబంధించిన కవర్ చేస్తుంది.

c) ప్యాకేజీ కవర్‌లు ఒకే డాక్యుమెంట్ క్రింద కవర్ల కాంబినేషన్ ని  అందిస్తాయి.

d) గృహస్థుల బీమా పాలసీకి సాధారణంగా బీమా మొత్తాన్ని నిర్ణయించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి: మార్కెట్ విలువ (MV) మరియు రీఇన్ స్టేట్‌మెంట్ విలువ (RIV).

e) షాప్ కీపర్స్ బీమా సాధారణంగా అగ్ని ప్రమాదం, భూకంపం, వరదలు లేదా దురాగతాల కారణంగానూ షాప్ భవనం, దానిలోని వస్తువులకు నష్టం కలిగితేనూ దొంగతనం జరిగితేనూ కూడా కవర్ చేస్తుంది. షాప్ ఇన్సూరెన్స్ లో వ్యాపారానికి కూడా చేర్చవచ్చు.

f) ప్రమాదాలు మరియు కొన్ని ఇతర కారణాల వల్ల వాహనాలకు నష్టం మరియు వాటికి జరిగే దెబ్బలను మోటారు ఇన్సూరెన్స్ కవర్ చేస్తుంది. మోటారు ఇన్సూరెన్స్, వారి వాహనాల వల్ల కలిగే ప్రమాదాల బాధితులకు పరిహారం చెల్లించడానికి వాహన యజమానుల చట్టపరమైన బాధ్యతను కూడా కవర్ చేస్తుంది. వాహనాన్ని నడుపుతున్నప్పుడు, బీమా చేయబడిన వాహనంలో ఎక్కి/దిగేవారు లేదా ప్రయాణించేవారితో సహా కో-డ్రైవర్‌గా ఓనర్-డ్రైవర్‌కు కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంట్ కవర్ అందించబడుతుంది.

**కీలక పదాలు**

a) హౌస్ హోల్డర్ల బీమా

b) షాప్ కీపర్ బీమా

c) మోటార్ బీమా

**మీరేం నేర్చుకున్నారుసమాధానాలు-**

**జవాబు 1** - **సరైన ఎంపిక** I.

**జవాబు 2** - **సరైన ఎంపిక** IV.

**జవాబు 3** - **సరైన ఎంపిక** I.

# అధ్యాయం G-04

# కమర్షియల్ ఇన్సూరెన్స్

**అధ్యాయ పరిచయం**

మునుపటి అధ్యాయంలో వ్యక్తులు మరియు కుటుంబాలు ఎదుర్కొంటున్న నష్టాలను కవర్ చేసే వివిధ రకాల బీమా ప్రొడక్ట్స్ ని మనం తెలుసుకున్నాం. ఇతర రక్షణ అవసరాలను కలిగి ఉన్న మరొక కస్టమర్ల సమూహం ఉంది. ఇవి వివిధ రకాల వస్తువులు, సేవలు అందించే వ్యవహరించే వాణిజ్య/వ్యాపార కంపెనీలు/సంస్థలు. ఈ అధ్యాయంలో ఈ సెగ్మెంట్ ద్వారా ఎదుర్కొనబడే రిస్కుల్ని కవర్ చేయడానికి అందుబాటులో ఉన్న బీమా ప్రొడక్ట్స్ ని పరిశీలిద్దాం.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

*క్రింది బీమా లైన్స్ లో బేసిక్స్ ని అర్థం చేసుకోండి:*

A. ఆస్తిఅగ్ని బీమా / )Property/ Fire Insurance(

B. వ్యాపార అంతరాయ బీమా )Business Interruption Insurance(

C. దొంగల బీమాదొంగతనం )Burglary Insurance(

D. మనీ ఇన్సూరెన్స్)Money Insurance(

E. ఫిడిలిటీ గ్యారెంటీ బీమా )Fidelity Guarantee Insurance(

F. బ్యాంకర్స్ నష్టపరిహారం బీమా )Bankers Indemnity Insurance(

G. జ్యువెలర్స్ బ్లాక్ పాలసీ )Jewelers' Block Policy(

H. ఇంజనీరింగ్ ఇన్సూరెన్స్ )Engineering Insurance(

I. ఇండస్ట్రియల్ ఆల్ రిస్క్ ఇన్సూరెన్స్ )Industrial All Risks Insurance(

J. మెరైన్ ఇన్సూరెన్స్ )Marine Insurance(

K. లయబిలిటీ బీమా పాలసీలు )Liability Insurance policies(

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు చర్చించబడిన ఈ 11 రకాల బీమాల ప్రాముఖ్యతనీ, వాటి ప్రాథమిక ప్రయోజనాలను అర్థం చేసుకుంటారు.

## A. ఆస్తిఅగ్ని బీమా / Property/ Fire Insurance

వాణిజ్య సంస్థలు (Commercial enterprises) విస్తృతంగా రెండు రకాలుగా విభజించబడ్డాయి:

- ✓ చిన్న మరియు మధ్య తరహా సంస్థలు [SMEలు] (Small and Medium Enterprises [SMEs]
  - భారత్ సూక్ష్మ పాలసీ (Bharat Sookshma Policy)
  - భారత్ లఘు పాలసీ (Bharat Laghu Policy)
- ✓ పెద్ద వ్యాపార సంస్థలు Large Business Enterprises
  - స్టాండర్డ్ ఫైర్ అండ్ స్పెషల్ పెరిల్స్ పాలసీ (SFSP), IAR మొదలైనవి.

చారిత్రాత్మకంగా, ఈ కస్టమర్ల అవసరాలను తీర్చడం ద్వారా సాధారణ బీమా రంగం ఎక్కువగా అభివృద్ధి చెందింది.

సాధారణ బీమా ప్రొడక్ట్స్ ని వాణిజ్య సంస్థలకు విక్రయిస్తున్నపుడు వారి అవసరాలనూ, బీమా ప్రొడక్ట్స్ ని జాగ్రత్తగా సరిపోల్చడం అవసరం. అందుబాటులో ఉన్న ప్రొడక్ట్స్ పై ఏజెంట్లకు సరైన అవగాహన ఉండాలి. ఈ సాధారణ బీమా ప్రొడక్ట్స్ లో కొన్నింటిని క్లుప్తంగా పరిశీలిద్దాం.

### 1. స్టాండర్డ్ ఫైర్ అండ్ స్పెషల్ పెరిల్స్ పాలసీ (SFSP)

ఫైర్ ఇన్సూరెన్స్ పాలసీ వాణిజ్య సంస్థలకు మరియు ఆస్తి యజమానికి, ట్రస్ట్‌లో లేదా కమీషన్ రూపంలో ఆస్తిని కలిగి ఉన్న వ్యక్తికి మరియు ఆస్తిపై ఫైనాన్షియల్ ఇంట్రస్ట్ ఉన్న వ్యక్తులు/ఆర్థిక సంస్థలకు అనుకూలంగా ఉంటుంది.

భవనాలు, ప్లాంట్ అండ్ మెషినరీ, ఫర్నిచర్, ఫిక్చర్‌లు, ఫిట్టింగ్‌లు, ఇంకా ఇతర కంటెంట్స్, స్టాక్‌లు, మరియు స్టాక్ ఇన్ ప్రోసెస్ సప్లయర్లు/కస్టమర్ ఆవరణలోని స్టాక్‌లతో సహా నిర్దిష్ట ఆవరణలో ఉన్న అన్ని స్థిర, చర ఆస్తులన్నీ.

ప్రత్యేకంగా డిక్లేర్ చేయబడితే, ట్రస్ట్‌లో ఉంచబడిన స్టాక్‌లు, మరమ్మతుల కోసం ఆవరణ నుండి తాత్కాలికంగా తొలగించబడిన యంత్రాలకు బీమా చేయవచ్చు. వ్యాపారాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి దెబ్బతిన్న ఆస్తిని పునర్నిర్మించడానికీ మరియు పునరుద్ధరించడానికి మానిటరీ రిలీఫ్ అవసరం. ఇక్కడే ఫైర్ ఇన్సూరెన్సు తన పాత్రను పోషిస్తుంది.

### 1.1 స్టాండర్డ్ ఫైర్ పాలసీ ఏమి కవర్ చేస్తుంది?

సాంప్రదాయకంగా ఫైర్ పాలసీ (పూర్వపు ఆల్ ఇండియా ఫైర్ టారిఫ్ ప్రకారం) ద్వారా కవర్ చేయబడిన కొన్ని ప్రమాదాలు క్రింద చర్చించబడ్డాయి.

వాణిజ్య సంస్థల కోసం ఫైర్ పాలసీ ఈ క్రింది ప్రమాదాలను కవర్ చేస్తుంది:

- ✓ అగ్ని ప్రమాదం
- ✓ పిడుగుపాటు
- ✓ ఎక్స్‌ప్లోజన్ /ఇంప్లోజన్
- ✓ అల్లర్లు సమ్మె మరియు దురాగతాలు (malicious damage)
- ✓ తాకిడి నష్టం
- ✓ ఎయిర్‌క్రాఫ్ట్ నష్టం
- ✓ తుఫాను, గాలివాన, సుడిగుండం (సైక్లోన్ ), టైఫూన్ , హరికేన్ , టోర్నడో (సుడిగాలి), వరద, ముంపు (inundation)
- ✓ క్రుంగిపోవటం, మట్టి చరియలూ విరిగిపడడం (ల్యాండ్ స్లైడ్ ), కొండచరియలు విరిగిపడటం (రాక్ స్లైడ్)
- ✓ నీటి ట్యాంకులు, ఉపకరణాలు (apparatus), పైపులు పగిలిపోవడం, పొంగిపొర్లడం
- ✓ క్షిపణి (మిస్సైల్ ) పరీక్ష కార్యకలాపాలు
- ✓ ఆటోమేటిక్ స్ప్రింక్లర్ ఇన్ స్టాలేషన్ నుండి లీకేజీలు
- ✓ బుష్ ఫైర్

వ్యక్తిగత, రిటైల్ తరహా బీమాల నుంచి వాణిజ్య బీమాను వేరు చేసే రెండు ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి.

a) సంస్థలు లేదా వ్యాపార సంస్థల బీమా అవసరాలు వ్యక్తుల కంటే చాలా పెద్దవి. కారణం ఏమిటంటే, వాణిజ్య సంస్థ ఆస్తుల విలువ ఒక వ్యక్తి ఆస్తుల కంటే చాలా పెద్దది. వారి నష్టం లేదా డేమేజి కంపెనీ మనుగడ మీదా, భవిష్యత్తు మీదా ప్రతికూల ప్రభావం చూపుతుంది.

b) వాణిజ్య సంస్థ బీమా కోసం డిమాండ్ తరచుగా చట్టపరమైన లేదా ఇతర అవసరాల ద్వారా తప్పనిసరిగా కావాల్సి వస్తుంది లేదా అవసరమవుతుంది. ఉదాహరణకు, బ్యాంకు రుణం ద్వారా ప్లాంట్స్, ఆస్తులను

ఏర్పాటు చేసినప్పుడు, వారి బీమా రుణానికి షరతుగా ఉండవచ్చు. భారతదేశంలోని అనేక కార్పొరేట్ సంస్థలు ప్రొఫెషనల్ గా నడుస్తున్న కంపెనీలు, వాటిలో అనేకం బహుళజాతి సంస్థలు.

వారు తమ ఆస్తులను రక్షించుకోవడానికి తగిన రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యూహాలు మరియు బీమాతో సహా ప్రపంచ నాణ్యతా ప్రమాణాలను అనుసరించాల్సిన అవసరం ఉంది.

పైన పేర్కొన్న ప్రమాదాల వల్ల ఏర్పడే ఏదైనా నష్టం కొన్ని మినహాయింపులకు లోబడి పాలసీ ద్వారా కవర్ చేయబడుతుంది.

## 1.1. సవరించిన స్టాండర్డ్ అగ్ని మరియు ప్రత్యేక ప్రమాదాల (SFSP) పాలసీలు (Revised Standard Fire and Special Perils (SFSP) Policies):

IRDAI ఏప్రిల్ 1, 2021 నుండి అమలులోకి వచ్చే మార్గదర్శకాలను జారీ చేసింది, దీని ద్వారా స్టాండర్డ్ ఫైర్ అండ్ స్పెషల్ పెరిల్స్ (SFSP) పాలసీని క్రింద ఇవ్వబడిన రిస్క్‌కి రెండు స్టాండర్డ్ ప్రొడక్ట్స్‌తో బదిలీ చేయడం జరిగింది. ఇవి ఫైర్, అనుబంధిత ఇన్సూరెన్స్ బిజినెస్ చేసే అన్ని సాధారణ బీమా సంస్థలచే తప్పనిసరిగా అందించబడతాయి.

**i. భారత్ సూక్ష్మ ఉద్యమ్ సురక్షా (రిస్క్‌లో ఉన్న అమౌంట్ రూ. 5 కోట్ల వరకు విలువ ఉన్న సంస్థల కోసం ఉద్దేశించబడింది)-MSMEల ఆర్థిక రక్షణ కోసం రూపొందించబడింది.**

ఈ పాలసీ ఎంటర్‌ప్రైజెస్ కి చెందిన బిల్డింగ్/స్ట్రక్చర్‌లు, ప్లాంట్, మెషినరీ, స్టాక్, మరియు ఇతర ఆస్తులకు కవర్‌ను అందిస్తుంది, ఇక్కడ ఒక ప్రదేశంలో అన్ని జమా చేయదగ్గ ఆస్తుల కేటగిరీల్లో రిస్క్‌లో ఉన్న వాటి విలువ రూ. 5 కోట్లు మించరాదు. ఈ పాలసీ కూడా నివాసాల కోసం ఉద్దేశించిన పాలసీకి సమానమైన విస్తృత శ్రేణి (wide range) కి చెందిన రిస్కులకి కవర్‌ని అందిస్తుంది.

ఈ పాలసీ ప్రాథమిక కవరేజీకి అదనంగా అనేక ఇన్ -బిల్ట్ కవర్‌లను కలిగి ఉంది — మార్పులు, చేర్పులు లేదా పొడిగింపుల కోసం కవర్, ఫ్లోటర్ ప్రాతిపదికన స్టాక్‌ల కోసం కవర్, స్టాక్‌ల తాత్కాలిక తొలగింపు కోసం కవర్, స్పెసిఫిక్ (నిర్దిష్ట) కంటెంట్స్ కోసం కవర్, స్టార్ట్-అప్ ఖర్చుల (నష్టాన్ని అనుసరించి) కోసం కవర్, ఆర్కిటెక్ట్‌లు, సర్వేయర్‌లు, అలాగే కన్సల్టింగ్ ఇంజనీర్లకు ప్రొఫెషనల్ ఫీజు చెల్లింపు కోసం కవర్, శిథిలాల (debris) తొలగింపు ఖర్చు అలాగే మునిసిపల్ నిబంధనల ద్వారా నిర్బంధించబడిన ఖర్చులు, మొదలైనవి.

ఆఫీసులు, హోటళ్లు, పరిశ్రమలు, స్టోరేజీ రిస్క్‌లు మొదలైన సూక్ష్మ స్థాయి సంస్థలు (micro level enterprises) ఈ పాలసీని తీసుకోవచ్చు. 15% మేరకు పాలసీ అండర్‌ఇన్సూరెన్స్ మాఫీ చేయబడింది. భారత్

సూక్ష్మ ఉద్యమ్ (Bharat Sookshma Udyam) పాలసీలు ఎండార్స్‌మెంట్ ద్వారా పాలసీ పిరియడ్ లో బీమా విలువని పెంచడానికి అనుమతిస్తాయి.

ii. **భారత్ లఘు ఉద్యమ్ సురక్ష** (రిస్కులో ఉన్న మొత్తం విలువ రూ. 5 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వరకు ఉన్న సంస్థల కోసం ఉద్దేశించబడింది) MSMEల ఆర్థిక రక్షణ కోసం రూపొందించబడింది.

ఈ పాలసీ ఎంటర్‌ప్రైజెస్ కి చెందిన బిల్డింగ్‌లు/స్ట్రక్చర్‌లు, ప్లాంట్ మరియు మెషినరీ, స్టాక్ మరియు ఇతర ఆస్తులకు కవరేజీని అందిస్తుంది, పాలసీ ప్రారంభ తేదీ నాటికి ఒక ప్రదేశంలో గల అన్ని బీమా చేయదగ్గ ఆస్తుల కేటగిరీల్లో రిస్క్ మొత్తం విలువ రూ.5 కోట్లకు మించవచ్చు, కానీ 50 కోట్ల రూ. కి మించకూడదు. ఈ పాలసీ పైన పేర్కొన్న మైక్రో లెవల్ ఎంటర్‌ప్రైజెస్ కోసం పాలసీ అందించే అన్ని ఇన్ -బిల్ట్ కవర్‌లను కూడా కలిగి ఉంది. బీమా అందించే కవర్లు కూడా మైక్రో లెవెల్ ఎంటర్‌ప్రైజెస్ కోసం ఉద్దేశించిన పాలసీని పోలి ఉంటాయి.

ఆఫీస్‌లు, హోటళ్లు, పరిశ్రమలు, స్టోరేజీ రిస్క్‌లు మొదలైన అన్ని రకాల రిస్క్‌ల కోసం పాలసీని తీసుకోవచ్చు. భారత్ లఘు ఉద్యమ్ పాలసీలు ఎండార్స్‌మెంట్ ద్వారా పాలసీ పిరియడ్ లో బీమా విలువని పెంచడానికి అనుమతిస్తాయి.

**iii. ఫైర్ పాలసీల క్రింద మినహాయింపులు (Exclusions under Fire Policies)**

బీమా కంపెనీలు సాంప్రదాయకంగా ఫైర్ పాలసీల పరిధి నుండి క్రింది వాటిని మినహాయించాయి.

**మినహాయించబడిన ప్రమాదాల (excepted perils) కారణంగా నష్టాలు. ఉదా.**

i. యుద్ధం మరియు యుద్ధం వంటి కార్యకలాపాలు మరియు
ii. అణు ప్రమాదాలు (Nuclear perils)
iii. అయనీకరణం, రేడియేషన్ (Ionisation, radiation)
iv. కాలుష్యం (Pollution) మరియు మాలిన్యం (contamination) వల్ల నష్టాలు

**జనరల్ ఇన్సూరెన్సులోని ఇతర పాలసీల ద్వారా కవర్ చేయబడిన ప్రమాదాలు (Perils)**

i. యంత్రాలు పాడవడం (Machinery Breakdown)
ii. వ్యాపార అంతరాయం (Business Interruption)

**iv. యాడ్-ఆన్ కవర్లు (Add-on Covers)**

అయితే భూకంపం కారణంగా, అగ్ని ప్రమాదం, షాక్ వంటి కొన్ని ప్రమాదాలను అదనపు ప్రీమియం చెల్లింపు ద్వారా కవర్ చేయవచ్చు; బీమా చేయబడిన ప్రమాదాల ఫలితంగా విద్యుత్ వైఫల్యం కారణంగా కోల్డ్ స్టోరేజీలలో స్టాక్ పాడవడం, శిధిలాల తొలగింపులో అదనపు వ్యయం, ఆర్కిటెక్ట్, కన్సల్టింగ్ ఇంజనీర్లకి చెల్లించాల్సిన ఫీజు

పాలసీ ద్వారా కవర్ చేయబడిన మొత్తానికి మించి ఉంటుంది, అటవీ మంటలు, ఆకస్మిక దహనం (spontaneous combustion), సొంత వాహనాల కారణంగా ఇంపాక్ట్ డేమేజి; తీవ్రవాదం వంటి కొన్ని ప్రమాదాలను అదనపు ప్రీమియం చెల్లింపు ద్వారా కవర్ చేయవచ్చు;

**v. ఫైర్ పాలసీలో వివిధ రకాలు (Variants of Fire policy)**

ఫైర్ పాలసీలు సాధారణంగా 12 నెలల కాలానికి జారీ చేయబడతాయి. నివాసాల (dwellings) కోసం మాత్రమే, బీమా కంపెనీలు లాంగ్ టర్మ్ అంటే 12 నెలల కంటే ఎక్కువ కాలానికి పాలసీలను అందిస్తాయి. కొన్ని సందర్భాల్లో షార్ట్ పీరియడ్ పాలసీలు కూడా జారీ చేయబడతాయి, వీటికి స్వల్ప కాల ప్రమాణాలు వర్తిస్తాయి.

a. **మార్కెట్ వేల్యూ, రీఇన్ స్టేట్‌మెంట్ వేల్యూ పాలసీలు**: నష్టం జరిగినప్పుడు, బీమా కంపెనీ సాధారణంగా మార్కెట్ విలువను [తరుగుదల విలువ] చెల్లిస్తారు. అయితే, రీఇన్‌స్టేట్‌మెంట్ వాల్యూ పాలసీ క్రింద, బీమా కంపెనీలు దెబ్బతిన్న ఆస్తిని అదే రకమైన కొత్త ఆస్తి ద్వారా రిప్లేస్ చేయడానికి అయ్యే ఖర్చును చెల్లిస్తారు.

   భవనాలు, ప్లాంట్, మెషినరీ మరియు ఫర్నీచర్, ఫిక్చర్, ఫిట్టింగ్‌లను కవర్ చేయడానికి రీఇన్ స్టేట్‌మెంట్ వేల్యూ పాలసీలు జారీ చేయబడతాయి. సాధారణంగా మార్కెట్ విలువ ఆధారంగా కవర్ చేయబడిన స్టాక్‌లను కవర్ చేయడానికి రీఇన్‌స్టేట్‌మెంట్ వేల్యూ పాలసీలు జారీ చేయబడవు.

b. **డిక్లరేషన్ పాలసీ**: గిడ్డంగిలో స్టాక్స్ విలువలలో తరచుగా వచ్చే హెచ్చుతగ్గులు పూర్తిగా కవర్ చేయడానికి, డిక్లరేషన్ పాలసీ కొన్ని షరతులకు లోబడి మంజూరు చేయబడుతుంది. పాలసీ పిరియడ్ లో గోడౌన్ లో నిల్వ చేయబడుతుందని అంచనా వేయబడిన సరుకు విలువ  అత్యధికంగా ఉండాలి. ఈ విలువపై తాత్కాలిక ప్రీమియం ఛార్జ్ చేయబడుతుంది. పాలసీ అమలు సమయంలో, బీమా చేసిన వ్యక్తి తన స్టాక్‌ల విలువను అంగీకరించిన కాలవ్యవధిలో ప్రకటించాలి. పాలసీ పిరియడ్  ముగింపులో ప్రీమియంతో పాటు ఇది సర్దుబాటు చేయబడుతుంది.

c. **ఫ్లోటర్ పాలసీలు:** ఒక సమ్ ఇష్యూర్డ్  క్రింద వివిధ నిర్దిష్ట ప్రదేశాలలో నిల్వ చేయబడిన వస్తువుల కవర్ల కోసం ఫ్లోటర్ పాలసీలు జారీ చేయబడవచ్చు. నిర్దిష్టంగా పేర్కొనబడని లొకేషన్లు కవర్ చేయబడవు. ప్రీమియం రేటు ఏదైనా ఒక ప్రదేశంలో బీమా చేయబడిన స్టాక్‌లకు వర్తించే అత్యధిక రేటు కన్నా 10% అధికంగా ఉంటుంది. బీమా చేయబడిన మొత్తం అనేక స్థానాల్లో 'ఫ్లోట్' అయినందున వీటిని ఫైర్ ఫ్లోటర్ పాలసీలు అని కూడా అంటారు.

**vi. ప్రీమియం రేటింగ్ వీటిపై ఆధారపడి ఉంటుంది:**

a) ఆక్యుపెన్సీ రకం, పారిశ్రామికమా లేదా మరేదైనానా.

b) పారిశ్రామిక సముదాయం (industrial complex)లో ఉన్న మొత్తం ఆస్తికి అక్కడ తయారయ్యే ఉత్పాదనల (లు) ఆధారంగా ఒకే రేటు వసూలు చేయబడుతుంది.

c) పారిశ్రామిక సముదాయాల వెలుపల ఉన్న సౌకర్యాలు వాటి వాటి ఆక్యుపెన్సీ స్వభావాన్ని బట్టి రేట్ చేయబడతాయి.

d) సరకు నిల్వ చేసే ప్రాంతాలు వస్తువుల ప్రమాదకర స్వభావం ఆధారంగా రేట్ చేయబడతాయి.

e) "యాడ్ ఆన్ " కవర్‌లను చేర్చడానికి అదనపు ప్రీమియం ఛార్జ్ చేయబడుతుంది.

f) ఆవరణకు చెందిన గత క్లెయిమ్‌ల చరిత్ర & అగ్నిమాపక సౌకర్యాల ఆధారంగా ప్రీమియంలో తగ్గింపు ఇవ్వబడుతుంది.

g) అల్లర్లు, సమ్మె, దురాగతం (malicious damage) కవర్లు మరియు వరద సమూహం ప్రమాదాల (flood group perils) ను తొలగించడం ద్వారా ప్రీమియం తగ్గించుకోవచ్చు.

రేటింగ్ పాటర్న్ ఒక బీమా సంస్థకీ, మరో బీమా సంస్థకీ తేడా ఉండ వచ్చు.

## మీరేం నేర్చుకున్నారు *1*

వాణిజ్య సంస్థల కోసం ఫైర్ పాలసీ _________ ప్రమాదాన్ని కవర్ చేస్తుంది

I. హైవేపై వాహనం దగ్ధం

II. ఓడలో మంటలు

III. ఫ్యాక్టరీలో పేలుడు

IV. అగ్ని ప్రమాదం కారణంగా ఆసుపత్రిలో చేరడం

---

## B. వ్యాపార అంతరాయ బీమా (Business Interruption Insurance)

బిజినెస్ ఇంటరప్షన్ ఇన్సూరెన్సుని కాన్సిక్వెన్షియల్ లాస్ ఇన్సూరెన్సు లేదా లాస్ ఆఫ్ ప్రాఫిట్ ఇన్సూరెన్స్ అని కూడా అంటారు.

ఫైర్ ఇన్సూరెన్స్, బీమా చేసిన ప్రమాదాల కారణంగా భవనం, ప్లాంట్, మెషినరీ ఫిక్చర్‌లు, ఫిట్టింగ్‌లు, అమ్మకపు సరుకులు (merchandise goods) మొదలైన వాటికి సంబంధించిన వస్తువుల నష్టం లేదా ఆస్తి నష్టం లేదా డేమేజికి, పరిహారం అందిస్తుంది. **ఇది ప్రమాద కారణంగా జరిగిన అంతరాయం (interruption) సమయంలో**

**బీమా చేయబడిన వ్యాపారానికి పూర్తి లేదా పాక్షిక అంతరాయానికి దారితీయవచ్చు**, ఫలితంగా వివిధ ఆర్థిక నష్టాలు సంభవించవచ్చు.

**వ్యాపార అంతరాయ (Business Interruption) పాలసీ క్రింద కవరేజ్**

పర్యవసానమైన నష్టం (CL) పాలసీ [వ్యాపార అంతరాయం (BI)] అనేది స్థూల లాభం (gross profit)గా పిలవబడే నష్టానికి పరిహారాన్ని అందిస్తుంది – ఇందులో నికర లాభం (Net Profit) మరియు స్టాండింగ్ తప్పనిసరి ఖర్చులతో పాటుగా, తుది నష్టాన్ని తగ్గించడానికి వీలైనంత త్వరగా వ్యాపారాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి బీమా చేసిన వ్యక్తి ఖర్చు ఉంటుంది. కవర్ చేయబడిన ప్రమాదాలూ షరతులూ ఫైర్ పాలసీలో కవర్ చేయబడిన వాటికి సమానంగా ఉంటాయి.

**ఉదాహరణ**

కార్ల తయారీదారుల ప్లాంట్‌కు అగ్ని ప్రమాదం సంభవించినట్లయితే, ఉత్పాదనలో జరిగే నష్టం తయారీదారుకు వచ్చే ఆదాయాన్ని కోల్పోయేలా చేస్తుంది. ఈ ఆదాయ నష్టంతో పాటు అదనంగా పెరిగే ఖర్చుల్ని కూడా బీమా చేయవచ్చు. కాకపోతే అది బీమా చేయబడిన ప్రమాదం (peril insured) అయి ఉండాలి.

---

స్టాండర్డ్ ఫైర్ మరియు స్పెషల్ పెరిల్స్ పాలసీ క్రింద క్లెయిమ్ ఉన్నట్లయితే మాత్రమే ఈ పాలసీ క్రింద క్లెయిమ్‌లు అనుమతించబడతాయి కాబట్టి ఈ పాలసీని స్టాండర్డ్ అగ్ని ప్రమాదం మరియు ప్రత్యేక ప్రమాదాల (special perils) పాలసీతో కలిపి మాత్రమే తీసుకోవచ్చు.

## మీరేం నేర్చుకున్నారు *2*

వ్యాపార అంతరాయ బీమా(business interruption insurance) పాలసీని ____________తో కలిపి మాత్రమే తీసుకోవచ్చు.

I. స్టాండర్డ్ ఫైర్ మరియు స్పెషల్ పెరిల్స్ బీమా పాలసీ

II. స్టాండర్డ్ మెరైన్ బీమా పాలసీ

III. స్టాండర్డ్ మోటార్ బీమా పాలసీ

IV. స్టాండర్డ్ ఆరోగ్య బీమా పాలసీ

---

## C. దొంగతనం బీమా )Burglary Insurance(

ఈ పాలసీ ఫ్యాక్టరీలు, దుకాణాలు, కార్యాలయాలు, గిడ్డంగులు (warehouses), గోడౌన్ ల వంటి వ్యాపార ప్రాంగణాల కోసం ఉద్దేశించబడింది, వీటిలో స్టాక్‌లు, వస్తువులు, ఫర్నిచర్ ఫిక్చర్స్, లాక్ చేయబడిన సేఫ్‌లోని క్యాష్ దొంగిలించబడవచ్చు. పాలసీలో కవర్ పరిధి స్పష్టంగా వ్యక్తీకరించబడింది.

**బర్గలరీ (దోపిడీ) బీమా పరిధిలోకి వచ్చే ప్రమాదాలు**

a) ఆవరణలోకి బలవంతంగానూ, హింసాత్మకంగానూ ప్రవేశించిన తర్వాత లేదా ఆవరణలో నుండి బలవంతంగా, మరియు హింసాత్మకంగా నిష్క్రమించినపుడు ఆస్తి నష్టం చేయడం లేదా దోపిడీ చేయడం.

b) దొంగతనం వల్ల బీమా చేయబడిన ఆస్తి లేదా ప్రాంగణానికి నష్టం. బీమా చేయబడిన ప్రాపర్టీని బీమా చేయబడిన ఆవరణలో పోగొట్టుకున్నప్పుడు మాత్రమే కవర్ చేయబడుతుంది, మరే ఇతర చోటు నుంచి అయినా అయితే కవర్ చేయబడదు.

క్యాష్ కవర్: దోపిడీ కవర్‌లో ముఖ్యమైన భాగం క్యాష్ కవర్. క్యాష్ సేఫ్ లో భద్రపరచబడినప్పుడు మాత్రమే ఇది పని చేస్తుంది, ఈ సేఫ్ బర్గలర్ ప్రూఫ్, అప్రూవ్డ్ మేక్ మరియు డిజైన్ ది అయి ఉండాలి. క్యాష్ కవర్ మంజూరు చేయడానికి వర్తించే సాధారణ షరతులు క్రింద ఇవ్వబడ్డాయి:

a) తెరవడానికి అసలు తాళంచెవిని ఉపయోగించిన తర్వాత సేఫ్ నుండి కోల్పోయిన క్యాష్ కవర్ అవదు. హింసాత్మకంగానూ లేదా బెదిరింపుల ద్వారానూ లేదా బలవంతపు మార్గాల ద్వారా అటువంటి తాళంచెవిని పొందిన పరిస్థితిలో మాత్రమే కవర్ చేయబడుతుంది. దీనిని సాధారణంగా "కీ క్లాజ్" అంటారు.

b) సేఫ్‌లో ఉన్న క్యాష్ మొత్తాల పూర్తి జాబితా సేఫ్ కాకుండా వేరే చోట భద్రంగా ఉంచాలి. బీమా కంపెనీ బాధ్యత అటువంటి రికార్డుల ద్వారా చూపబడిన వాస్తవ మొత్తానికి పరిమితం చేయబడుతుంది.

### 1. మొదటి నష్ట బీమా (First Loss Insurance)

ఎక్కువ మొత్తంలో తక్కువ విలువ ఉన్న సందర్భాలలో, (బేళ్లలో పత్తి, ధాన్యం, చక్కెర మొదలైనవి) ఒకేసారి మొత్తం స్టాక్‌ను కోల్పోయే ప్రమాదం చాలా అరుదుగా పరిగణించబడుతుంది. దొంగిలించడగల సరుకు విలువ సంభావ్య గరిష్ట నష్టం (probable maximum loss/PML)గా నిర్ధారించబడుతుంది. మరియు ఈ గరిష్ట సంభావ్య నష్టానికి పూర్తి ప్రీమియం ఛార్జ్ చేయబడుతుంది మరియు PML మొత్తం స్టాక్‌పై ఆధారపడినందున మిగిలిన స్టాక్‌పై పూర్తి ప్రీమియంలో నిర్దిష్ట శాతం ఛార్జ్ చేయబడుతుంది. రెండవ

దొంగతనం వెనువెంటనే జరగకపోవచ్చు లేదా బీమా చేసిన వ్యక్తి అది మళ్లీ జరిగే అవకాశం లేకుండా అదనపు భద్రతా చర్యలు తీసుకోవచ్చని భావించడం ఇందుకు కారణం.

2. ఫైర్ ఇన్సూరెన్స్ మాదిరిగానే స్టాక్‌లకు సంబంధించి డిక్లరేషన్ కవర్ మరియు ఫ్లోటర్ కవర్ కూడా సాధ్యమే.

**3. మినహాయింపులు (Exclusions)**

ఈ పాలసీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు లేదా ఆవరణలో చట్టబద్ధంగా ఉన్న ఇతర వ్యక్తులు చేసే దొంగతనాన్ని కవర్ చేయదు లేదా లార్సెనీ లేదా సాధారణ దొంగతనాన్ని కవర్ చేయదు. ఇది ఫైర్ లేదా ప్లేట్ గ్లాస్ పాలసీ ద్వారా కవర్ చేయబడిన నష్టాలను కూడా మినహాయిస్తుంది.

**4. పొడిగింపులు (Extensions)**

అదనపు ప్రీమియంతో అల్లర్లు, సమ్మెలు మరియు తీవ్రవాద ప్రమాదాలను కవర్ చేయడానికి పాలసీని పొడిగించవచ్చు.

**5. ప్రీమియం**

దోపిడీ పాలసీకి ప్రీమియం రేట్లు బీమా చేయబడిన ఆస్తి స్వభావం, బీమా చేసిన వ్యక్తి నైతిక ప్రమాదం, భవనాల కన్ స్ట్రక్షన్ మరియు స్థానం, భద్రతా చర్యలు (ఉదా. వాచ్‌మెన్ , దొంగల అలారం), మునుపటి క్లెయిమ్‌ల అనుభవం మొదలైన వాటిపై ఆధారపడి ఉంటాయి.

ప్రపోజల్ ఫారమ్‌లో ఇవ్వబడిన వివరాలతో పాటు, అధిక విలువలు అధికంగా ఉన్న సమయంలో బీమా సంస్థలచే ముందస్తు అంగీకార పరీక్ష చేయబడుతుంది.

## మీరేం నేర్చుకున్నారు *3*

బర్గ్‌లరీ పాలసీ ప్రీమియం _______________ పై ఆధారపడి ఉంటుంది.

**I.** బీమా చేయబడిన ఆస్తి స్వభావం

**II.** బీమా చేసిన వ్యక్తి నైతిక ప్రమాదం (Moral hazard)

**III.** ఆవరణ కన్ స్ట్రక్షన్ , ఉన్న ప్రదేశం

**IV.** పైన ఉన్నవన్నీ

## D. మనీ ఇన్సూరెన్స్ Money Insurance

క్యాష్ హ్యాండ్లింగ్ అనేది ఏ వ్యాపారంలోనైనా అంతర్భాగం. మనీ ఇన్సూరెన్స్ పాలసీ అనేది బ్యాంకులు, పారిశ్రామిక వ్యాపార సంస్థల్ని డబ్బు నష్టం నుండి రక్షించడానికి ఉద్దేశించబడింది. ఆవరణలోనూ, వెలుపలా కూడా డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంటుంది. విత్‌డ్రా చేస్తున్నప్పుడు, డిపాజిట్ చేస్తున్నప్పుడు, చెల్లింపులు చేస్తున్నప్పుడు లేదా వసూళ్లు చేస్తున్నప్పుడు డబ్బు చట్టవిరుద్ధంగా (unlawfully) దొంగిలించబడుతుంది.

### 1. మనీ ఇన్సూరెన్స్ కవరేజ్

క్యాష్, చెక్కులు/ పోస్టల్ ఆర్డర్‌లు/ పోస్టల్ స్టాంపులు మేనేజ్ చేయబడుతున్నప్పుడు సంభవించే నష్టాలను పూడ్చేందుకు మనీ ఇన్సూరెన్స్ పాలసీ రూపొందించబడింది. పాలసీ సాధారణంగా రెండు విభాగాల క్రింద కవర్‌ని అందిస్తుంది.

a) **రవాణా (Transit) విభాగం**: ఇది బీమా చేసిన వ్యక్తి లేదా సంస్థ యొక్క అధీకృత ఉద్యోగుల ద్వారా బయటికి తీసుకువెళ్లబడుతున్న సందర్భంలో దోపిడీ లేదా దొంగతనం లేదా ఇతర యాదృచ్ఛిక కారణాల వల్ల కలిగే నష్టాన్ని కవర్ చేస్తుంది.

రవాణా విభాగం రెండు అమౌంట్లని నిర్దేశిస్తుంది:

i. **ప్రతిసారీ తీసికెళ్లే పరిమితి (Limit per carrying)**: ప్రతి నష్టానికి సంబంధించి బీమా సంస్థలు చెల్లించాల్సిన గరిష్ఠ మొత్తం ఇది

ii. **పాలసీ పిరియడ్ లో ట్రాన్సిట్ (రవాణా) లో అంచనా వేయబడిన మొత్తం**: ఇది ప్రీమియం మొత్తాన్ని లెక్కించడానికి ప్రీమియం రేటును వర్తింపజేయాల్సిన మొత్తాన్ని సూచిస్తుంది.

ఫైర్ ఇన్సూరెన్సులో ఉన్న పద్ధతిలో "డిక్లరేషన్ ఆధారంగా" పాలసీలు జారీ చేయబడతాయి. బీమా కంపెనీలు ఈ విధంగా అంచనా వేసిన రవాణాలో ఉండే మొత్తంపై తాత్కాలిక ప్రీమియంను వసూలు చేస్తారు. మరియు బీమా చేసిన వ్యక్తి ప్రకటించిన విధంగా, పాలసీ పిరియడ్ లో రవాణాలో ఉన్న వాస్తవ మొత్తం ఆధారంగా, పాలసీ గడువు ముగిసే సమయంలో ఈ ప్రీమియంను సర్దుబాటు చేస్తారు.

b) **ఆవరణ (**Premises**) విభాగం:** ఈ విభాగం చోరీ, ఇంటిని పగులగొట్టడం, హోల్డ్ అప్ మొదలైన వాటి కారణంగా ఒకరి ఆవరణలో/ లాక్ చేయబడిన సేఫ్ లో జరిగిన క్యాష్ లాస్ (నష్టం) ని కవర్ చేస్తుంది. పాలసీలోని ఇతర ఫీచర్లు సాధారణంగా దోపిడీ బీమా (వ్యాపార ప్రాంగణాల)తో సమానంగా ఉంటాయి. ఇవన్నీ పైన **సి** విభాగంలో చర్చించబడ్డాయి.

**2. ముఖ్యాంశాలు, మినహాయింపులు (exclusions)**

వీటిలో కొన్ని:

a) తప్పిదం లేదా వదిలేయడం వలన జరిగే తరుగు (omission),

b) అధీకృత వ్యక్తికి కాకుండా ఇతరులకు అప్పగించబడినపుడు డబ్బు నష్టం,

c) అల్లర్లు, సమ్మె, తీవ్రవాదం

**3. పొడిగింపులు (Extensions)**

అదనపు ప్రీమియం చెల్లింపుతో పాలసీలో వీటిని కవర్ చేయడానికి పొడిగించవచ్చు:

a) క్యాష్ తీసుకువెళ్లే వ్యక్తుల నమ్మకద్రోహం

b) అల్లర్లు (Riot), సమ్మె (strike), తీవ్రవాద (terrorism) ప్రమాదాలు

c) వితరణ ప్రమాదం (Disbursement risk), ఇది ఉద్యోగులకు వేతనాల చెల్లింపు సమయంలో కలిగే నష్టం

**4. ప్రీమియం**

ఎప్పుడైనా తీసికెళ్లే బీమా చేయబడిన కంపెనీ క్యాష్ మొత్తం, రవాణా పద్ధతి, ఎంత దూరం వెళ్లాలి, తీసుకున్న భద్రతా చర్యలు మొదలైన అంశాలపై ఆధారపడి ప్రీమియం రేటు నిర్ణయించబడుతుంది. పాలసీ గడువు ముగిసే 30 రోజుల లోపు చేసిన డిక్లరేషన్ ఆధారంగా ఏడాది పొడవునా తీసుకువెళ్లిన వాస్తవ క్యాష్ ప్రకారం ప్రీమియం సర్దుబాటు చేయబడుతుంది.

## మీరేం నేర్చుకున్నారు *4*

క్రింది వాటిలో ఏది మనీ ఇన్సూరెన్స్ పాలసీ పరిధిలోకి వస్తుంది?

I. లోపం లేదా విస్మరణ కారణంగా కొరత (Shortage due to error or omission)

II. చోరీ కారణంగా ఒకరి ఆవరణలో క్యాష్ పోగొట్టుకోవడం

III. నియమించబడిన (అధీకృత) వ్యక్తికి కాకుండా ఇతరులకు అప్పగించబడిన డబ్బును కోల్పోవడం

IV. అల్లర్లు, సమ్మె మరియు తీవ్రవాదం

## E. ఫిడిలిటీ గ్యారెంటీ బీమా Fidelity Guarantee Insurance

తమ ఉద్యోగుల మోసం లేదా అనైతికత వంటి వైట్ కాలర్ నేరాలుగా పేర్కొనబడే వాటి కారణంగా కంపెనీలు ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నాయి. ఫిడిలిటీ (విశ్వాసం) గ్యారెంటీ బీమా, ఉద్యోగుల మోసం లేదా అనైతిక ప్రవర్తన ద్వారా ఫోర్జరీ, అపహరణ (embezzlement), లార్సెనీ, దుర్వినియోగం (misappropriation), సమయంలోపల చెల్లించకపోవడం (డిఫాల్ట్) కారణంగా యజమానులు అనుభవించిన ఆర్థిక నష్టానికి పరిహారం చెల్లిస్తుంది.

### 1. ఫిడిలిటీ గ్యారెంటీ బీమా క్రింద కవరేజ్

ఈ పాలసీ ప్రత్యక్ష ద్రవ్య నష్టాన్ని మాత్రమే కవర్ చేస్తుంది మరియు పర్యవసాన (consequential) నష్టాలను కవర్ చేయదు.

a) నష్టం డబ్బు, సెక్యూరిటీలు లేదా వస్తువులకు సంబంధించి ఉండాలి

b) పేర్కొన్న విధుల (duties) సమయంలో ఆ చర్య జరిగి ఉండాలి;

c) పాలసీ గడువు ముగిసిన 12 నెలలలోపు లేదా మరణం, పదవీ విరమణ, రాజీనామా లేదా ఉద్యోగి తొలగింపు, వీటిలో ఏది ముందైతే ఆ సమయం లోపల నష్టం కనుగొనబడాలి.

d) తిరిగి ఉద్యోగంలో చేర్చుకోబడిన నిజాయితీ లేని ఉద్యోగికి ఎలాంటి కవర్ అందించబడదు

### 2. ఫిడిలిటీ గ్యారెంటీ పాలసీ రకాలు (Types of Fidelity Guarantee Policy)

క్రింద చర్చించిన విధంగా వివిధ రకాల ఫిడిలిటీ గ్యారెంటీ పాలసీలు ఉన్నాయి:

**a) వ్యక్తిగత పాలసీ:** ఒక వ్యక్తికి మాత్రమే హామీ ఇవ్వబడేందుకు ఈ రకమైన పాలసీ ఉపయోగించబడుతుంది. ఉద్యోగి పేరు, హోదా మరియు హామీ మొత్తాన్ని పేర్కొనాలి.

**b) సామూహిక (Collective) పాలసీ:** ఈ పాలసీ ప్రతి ఉద్యోగి విధులు మరియు ప్రత్యేక బీమా మొత్తాలపై వివరణతో పాటుగా హామీ వర్తించే ఉద్యోగుల పేర్లను జాబితా చేసే షెడ్యూల్ ను కలిగి ఉంటుంది.

**c)** ఫ్లోటింగ్ పాలసీ లేదా ఫ్లోటర్: ఈ పాలసీలో కూడా, కవర్ చేయాల్సిన వ్యక్తుల పేర్లు మరియు విధులు షెడ్యూల్ లో చేర్చబడతాయి, అయితే వ్యక్తిగత హామీ మొత్తాలకు బదులుగా, మొత్తం సమూహంపై నిర్దిష్ట మొత్తంలో గ్యారెంటీ "ఫ్లోట్" చేయబడుతుంది. ఏదైనా ఒక ఉద్యోగికి సంబంధించిన క్లెయిమ్, ఫ్లోటెడ్ గ్యారెంటీని తగ్గిస్తుంది కాబట్టి, అదనపు ప్రీమియం చెల్లించడం ద్వారా అసలు మొత్తాన్ని పునరుద్ధరించవచ్చు.

d) **పొజిషన్స్ పాలసీ**: ఇది కలెక్టివ్ పాలసీని పోలి ఉంటుంది, కాకపోతే ఈ షెడ్యూల్ లిస్ట్‌లలో గ్యారెంటీ ఇవ్వవలసిన "హోదాలు" (ఉదా. క్యాషియర్, అకౌంట్ ఆఫీసర్ మొదలైనవి) ఉంటాయి, వాటికి పేర్కొన్న మొత్తానికి హామీ ఇవ్వబడుతుంది, కానీ పేర్లు పేర్కొనబడవు.

e) **బ్లాంకెట్ పాలసీ**: ఈ పాలసీ పేర్లు లేదా పొజిషన్లను చూపకుండా మొత్తం సిబ్బందిని కవర్ చేస్తుంది. బీమా కంపెనీలు, ఉద్యోగుల గురించి ఎటువంటి విచారణలు చేయరు. ఇటువంటి పాలసీలు పెద్ద సిబ్బంది ఉన్న యజమానికి మాత్రమే సరిపోతాయి, మరియు సంస్థ, ఉద్యోగుల పూర్వాపరాల గురించి తగిన విచారణలు చేస్తుంది. క్లెయిమ్ సందర్భంలో, ఉద్యోగుల గురించి యజమాని పొందే పరిచయాలు తప్పనిసరిగా బీమా సంస్థలకు అందుబాటులో ఉండాలి. ఈ పాలసీ పేరున్న పెద్ద సంస్థలకు మాత్రమే మంజూరు చేయబడుతుంది.

**3. ప్రీమియం**

ప్రీమియం రేటు వ్యాపార వృత్తి రకం, ఉద్యోగి హోదా, తనిఖీ వ్యవస్థ, పర్యవేక్షణ (supervision) వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది.

## మీరేం నేర్చుకున్నారు *5*

ఫిడిలిటీ గ్యారెంటీ ఇన్సూరెన్స్ ___________________నష్టపరిహారం ఇస్తుంది.

I. యజమానులు తమ ఉద్యోగుల మోసం లేదా నిజాయితీ లేని కారణంగా తాము అనుభవించిన ఆర్థిక నష్టం.

II. ఉద్యోగులు తమ యజమాని మోసం లేదా నిజాయితీ లేని కారణంగా తాము అనుభవించిన ఆర్థిక నష్టం.

III. కార్పొరేట్ మోసం లేదా నిజాయితీ లేని కారణంగా థర్డ్ పార్టీలు ఎదుర్కొన్న ఆర్థిక నష్టం.

IV. కంపెనీ మేనేజ్‌మెంట్ మోసం లేదా నిజాయితీ లేని కారణంగా వాటాదారులు ఎదుర్కొన్న ఆర్థిక నష్టం.

## F. బ్యాంకర్స్ నష్టపరిహారం బీమా )Bankers Indemnity Insurance(

ఈ సమగ్ర (comprehensive) కవర్ బ్యాంకులు, NBFCలు మరియు డబ్బుకు సంబంధించిన కార్యకలాపాలతో వ్యవహరించే ఇతర సంస్థల కోసం డబ్బు మరియు సెక్యూరిటీలకు సంబంధించి వారు ఎదుర్కొంటున్న ప్రత్యేక నష్టాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించబడింది.

**1. బ్యాంకర్స్ నష్టపరిహారం బీమా క్రింద కవరేజ్**

బ్యాంకర్ అవసరాన్ని బట్టి ఈ పాలసీకి విభిన్న రకాలు ఉన్నాయి.

a) అగ్నిప్రమాదం, దోపిడీ, అల్లర్లు, సమ్మె కారణంగా ఆవరణలోనే పోయిన లేదా దెబ్బతిన్న మనీ సెక్యూరిటీలు

b) అధీకృత ఉద్యోగుల చేతుల్లో, ఆస్తిని ఆవరణ బయటకు తీసుకువెళ్లినప్పుడు, ఉద్యోగుల నిర్లక్ష్యంతో పాటు ఏదైనా కారణం వల్ల నష్టం జరిగినపుడు.

c) చెక్కులు, డ్రాఫ్ట్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదులు మొదలైన వాటి ఫోర్జరీ లేదా మార్పు.

d) డబ్బు/సెక్యూరిటీలు లేదా తాకట్టు పెట్టిన వస్తువులకు సంబంధించి ఉద్యోగుల్లో నిజాయితీ లేకపోవడం.

e) రిజిస్టర్డ్ పోస్ట్ పార్సిళ్ల ద్వారా పంపబడినపుడు

f) మదింపుదారుల (appraiser) అనైతికత.

g) 'జనతా ఏజెంట్లు', 'ఛోటీ బచత్ యోజన ఏజెంట్లు' వంటి బ్యాంకు ఏజెంట్ల చేతుల్లో ఉన్నప్పుడు జరిగే డబ్బు నష్టం.

కవర్ డిస్కవరీ ప్రాతిపదికన జారీ చేయబడుతుంది, దీని అర్థం పాలసీ, నష్టం కనుగొనబడిన కాలానికి ప్రతిస్పందిస్తుంది, మరియు అది సంభవించిన పిరియడ్ కి మాత్రమే కాదు. కానీ నష్టం సంభవించినప్పుడు మాత్రం కవర్ తప్పకుండా చెలామణిలో ఉండాలి.

నష్టం సంభవించిన తేదీ కంటే ముందు తేదీ నుండి కవర్ నిరంతరంగా కొనసాగుతుంటే, వాడుకలో ఉన్న విధానం ప్రకారం కనుగొనబడిన తేదీకి ముందు 2 సంవత్సరాల పిరియడ్ లో నష్టాలు మాత్రమే చెల్లించబడతాయి.

**2. ముఖ్యాంశాలు మరియు మినహాయింపులు**

ప్రధాన మినహాయింపులు వ్యాపార నష్టాలు, నిర్లక్ష్యం, సాఫ్ట్‌వేర్ నేరాలు, మరియు భాగస్వాములు/డైరెక్టర్ల అనైతికత

**3.** పరిధి **(Scope)**

పాలసీ 7 విభాగాలను కలిగి ఉంటుంది, అవి:

1. ఆవరణలో
2. రవాణాలో **(In Transit)**

3. ఫోర్జరీ లేదా మార్పు

4. అనైతికత**Dishonesty**

5. తాకట్టు పెట్టబడిన వస్తువులు

6. రిజిస్టర్డ్ పోస్టల్ సర్వీస్

7. మదింపుదారులు **(Appraisers)**

8. జనతా ఏజెంట్లు

**4. సమ్ ఇష్యూర్డ్ (Sum insured)**

సాధారణంగా మొదటి 5 విభాగాలపై ఫ్లోటింగ్ **సమ్ ఇష్యూర్డ్** ని బ్యాంక్ నిర్ణయించాలి. దీనిని 'బేసిక్ సమ్ ఇన్సూర్డ్'గా పేర్కొంటారు. బేసిక్ సమ్ ఇన్సూర్డ్ సరిపోకపోతే విభాగం (1) మరియు (2) కోసం అదనపు సమ్ ఇన్సూర్డ్ ని కొనుగోలు చేయవచ్చు. అదనపు ప్రీమియం చెల్లించడం ద్వారా పాలసీ కంపల్సరీగా చేయడానికీ మరియు ఆటోమేటిక్ గా సమ్ ఇన్సూర్డ్ పునరుద్ధరించడానికి కూడా అనుమతిస్తుంది.

**5. రేటింగ్**

ప్రీమియం లెక్కింపు వీటిపై ఆధారపడి ఉంటుంది:

a) బేసిక్ సమ్ ఇన్‌ష్యూర్డ్

b) అదనపు సమ్ ఇన్‌ష్యూర్డ్

c) సిబ్బంది సంఖ్య (Number of staff)

d) శాఖల సంఖ్య (Number of branches)

## మీరేం నేర్చుకున్నారు *6*

బ్యాంకర్ల నష్టపరిహారం బీమా పాలసీ క్రింద ఈ క్రింది వాటిలో ఏది కవర్ చేయబడుతుంది?

I. మంటల కారణంగా ఆవరణలోనే మనీ సెక్యూరిటీలు పోయినా లేదా దెబ్బతిన్నా

II. చెక్కుల ఫోర్జరీ లేదా మార్పు

III. డబ్బుకు సంబంధించి ఉద్యోగుల నిజాయితీ లేకపోవడం

IV. పైన ఉన్నవన్నీ

## G. జ్యువెలర్స్ బ్లాక్ పాలసీ Jewelers' Block Policy

ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం ఆభరణాలకీ, అందునా ముఖ్యంగా వజ్రాల విషయంలో ప్రపంచ వాణిజ్యంలో ప్రముఖ కేంద్రంగా ఉద్భవించింది. దిగుమతి చేసుకున్న ముడి వజ్రాలను సానబెట్టి, పాలిష్ చేసి ఎగుమతి చేస్తారు. ఆభరణాల బంగారం & వెండి వస్తువులు, వజ్రాలు మరియు విలువైన రాళ్లు, చేతి గడియారాలు మొదలైన అధిక విలువ కలిగిన వస్తువులను చిన్న మొత్తంలో విక్రయించే వ్యాపారానికి సంబంధించిన అన్ని రకాల నష్టాలను ఇది కవర్ చేస్తుంది. వాణిజ్యంలో ఈ ఖరీదైన వస్తువులను పెద్ద పరిమాణంలో నిల్వ చేయడం మరియు వాటిని వివిధ ఆవరణలకి తరలించడం వంటివి ఉంటాయి.

### 1. జ్యువెలర్స్ బ్లాక్ పాలసీ కవరేజ్ (Coverage of Jeweller's Block Policy)

జ్యువెలర్స్ బ్లాక్ పాలసీ అనేది ప్యాకేజీ పాలసీ, ఇది వాడుకలో ఉన్న విధానం ప్రకారం 4 విభాగాలుగా విభజించబడింది. విభాగం 1 క్రింద కవరేజ్ సాధారణంగా తప్పనిసరి చేయబడుతుంది, అయితే బీమా చేయబడినవారు తమ ఇష్టానుసారం ఇతర విభాగాలను ఉపయోగించుకునేందుకు అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, ప్లేట్ గ్లాస్, సైనేజ్ (Signage) మొదలైన ఇతర ఆస్తులను కవర్ చేయడానికి, ఉద్యోగుల పరిహారం, ఉద్యోగుల అవిశ్వాసం (Infidelity) వంటి లయబిలిటీలను కవర్ చేయడానికి మరికొన్ని విభాగాలను చేర్చడం మార్కెట్ పద్ధతి.

ఈ కవర్ కోసం ప్రత్యేక విభాగం లేకుంటే పూర్తి రక్షణ కోసం బీమా చేసిన వ్యక్తి ఫిడిలిటీ గ్యారెంటీ కవర్ కూడా తీసుకోవాలి.

ప్రతి కేసు యొక్క సానుకూల విషయం ఆధారంగా ప్రమాదాలు రేట్ చేయబడతాయి. ప్రతి విభాగానికి వేర్వేరు ప్రీమియం రేట్లు వర్తింపజేయబడతాయి, ప్రత్యేకంగా రౌండ్ ది క్లాక్ వాచ్‌మ్యాన్ , క్లోజ్ సర్క్యూట్ టీవీ/ అలారం సిస్టమ్, ప్రత్యేకమైన స్ట్రాంగ్ రూమ్ ఇంకా ఏదైనా ఇతర భద్రతా వ్యవస్థలుంటే డిస్కౌంట్‌లు ఉంటాయి.

## మీరేం నేర్చుకున్నారు *7*

జ్యువెలర్స్ బ్లాక్ పాలసీ విషయంలో, వాడుకలో ఉన్న విధానాల ప్రకారం అనేక విభాగాలు ఉన్నాయి, వాటిలో ఒకటి సాధారణంగా తప్పనిసరి అయితే మిగిలిన విభాగాలు _____________.

I. తప్పనిసరి (Mandatory)

II. రెట్రోస్పెక్టివ్

III. ఐచ్ఛికం (Optional)

IV. పరిహారం (Compensatory)

---

## H. ఇంజనీరింగ్ ఇన్సూరెన్స్ Engineering Insurance

ఇంజనీరింగ్ ఇన్సూరెన్స్ అనేది ఫైర్ ఇన్సూరెన్స్ వృద్ధికి సమాంతరంగా అభివృద్ధి చెందిన జనరల్ ఇన్సూరెన్స్ శాఖ. దీని మూలాలను పారిశ్రామికీకరణ అభివృద్ధిలో గుర్తించవచ్చు, ఇది ప్లాంట్ మరియు యంత్రాల కోసం ప్రత్యేక కవర్ అవసరాన్ని ఎత్తి చూపింది. ఇంజనీరింగ్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఆల్ రిస్క్ కవర్ అనే కాన్సెప్ట్ కూడా అభివృద్ధి చేయబడింది - ప్రత్యేకంగా మినహాయించబడినవి తప్ప ఏదైనా కారణం వల్ల జరిగే నష్టాన్ని ఇది కవర్ చేస్తుంది. ఈ ప్రొడక్ట్స్ వివిధ దశలను - కన్‌స్ట్రక్షన్ నుండి పరీక్ష మరియు ప్లాంట్ పని చేసే వరకు కవర్ చేస్తాయి. ఈ బీమా కోసం కస్టమర్లు పెద్ద, చిన్న పారిశ్రామిక యూనిట్లు. ఇందులో ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్న యూనిట్లు మరియు పెద్ద ప్రాజెక్ట్‌లు చేస్తున్న కాంట్రాక్టర్లు కూడా ఉన్నాయి. రెండు రకాల ఇంజనీరింగ్ బీమా పాలసీలు ఉన్నాయి:

1) వార్షిక పాలసీలు-సాధారణంగా ఒక సంవత్సరం పిరియడ్ (Annual Policies-Generally of one year duration)-

   a) మెషినరీ బ్రేక్‌డౌన్ పాలసీ

   b) బాయిలర్ ప్రెషర్ ప్లాంట్ పాలసీ

   c) ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్ పాలసీ

   d) కాంట్రాక్టర్ ప్లాంట్ & మెషినరీ పాలసీ

   e) స్టాక్ క్షీణత పాలసీ (Deterioration)

   f) సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన రిస్క్

2) ప్రాజెక్ట్ పిరియడ్ ఆధారంగా వేరియబుల్ ప్రాజెక్ట్ పిరియడ్ తో పాలసీలు-

   a) కాంట్రాక్టర్ల ఆల్ రిస్క్ పాలసీ

   b) ఎరెక్షన్ ఆల్ రిస్క్ పాలసీ

ఇంజనీరింగ్ పాలసీలకు తోడుగా రెండు "కాన్సీక్వెన్షియల్ లాస్" పాలసీలు ఉన్నాయి:

a) మెషినరీ బ్రేక్‌డౌన్ లాస్ ఆఫ్ ప్రాఫిట్ పాలసీ (MBLOP) మెషినరీ బ్రేక్‌డౌన్ పాలసీతో గానీ లేదా బాయిలర్ మరియు ప్రెజర్ ప్లాంట్ పాలసీతో గానీ తీసుకోబడుతుంది

b) ప్రాజెక్ట్ పాలసీతో తీసుకునే అడ్వాన్స్ లాస్ ఆఫ్ ప్రాఫిట్ (ALOP) లేదా స్టార్టప్‌లో ఆలస్యం (DSU) పాలసీ.

**పాలసీలను క్లుప్తంగా పరిశీలిద్దాం:**

A. **వార్షిక పాలసీలు** Annual Policies

1. **మెషినరీ బ్రేక్‌డౌన్ పాలసీ** (MB): ఈ పాలసీ, యంత్రాలపై పనిచేసే ప్రతి పరిశ్రమకు అనుకూలంగా ఉంటుంది మరియు ప్లాంట్ మెషినరీ బ్రేక్‌డౌన్ తీవ్రమైన ఫలితాల్ని ఇచ్చినపుడు పనికొస్తుంది. ఈ పాలసీ జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ మరియు ఇతర ఎలక్ట్రికల్ , మెకానికల్ మరియు లిఫ్టింగ్ పరికరాల వంటి మెషీన్ లను కవర్ చేస్తుంది.

బీమా చేయబడిన ఆస్తికి ఏదైనా కారణం (మినహాయింపు రిస్కులకు లోబడి) మెకానికల్ లేదా ఎలక్ట్రికల్ బ్రేక్‌డౌన్ వల్ల ఊహించని మరియు ఆకస్మిక భౌతిక నష్టాన్ని పాలసీ కవర్ చేస్తుంది.

a) అది పనిలో ఉన్నప్పుడు లేదా విశ్రాంతిగా ఉన్నప్పుడు.

b) క్లీనింగ్ లేదా ఓవర్‌హాలింగ్ కోసం విడదీయబడినప్పుడు

c) క్లీనింగ్ లేదా ఓవర్‌హాలింగ్ కార్యకలాపాల సమయంలో మరియు ఆ తర్వాత మళ్లీ అసెంబుల్ చేసే సమయంలో.

d) ఆవరణలో వేరే చోటికి మార్చబడినప్పుడు.

యంత్రాల రీఇన్ స్టేట్‌మెంట్/రీప్లేస్‌మెంట్ విలువపై ప్రీమియం ఛార్జ్ చేయబడుతుంది. యంత్రం మొత్తంగా బీమా చేయబడాలి. రేట్లు యంత్రం రకాన్ని బట్టి ఉంటాయి; ఇవి ఉపయోగించే పరిశ్రమ మరియు దాని విలువని బట్టి ఉంటాయి. స్టాండ్-బై సౌకర్యాలూ, అందుబాటులో ఉన్న విడిభాగాలు, మరియు క్లెయిమ్‌ల అనుభవం వంటి అంశాల ఆధారంగా డిస్కౌంట్‌లు అందించబడతాయి.

2. **బాయిలర్ మరియు ప్రెజర్ ప్లాంట్ పాలసీ**: ఇది బాయిలర్లు మరియు ప్రెషర్ వెస్సల్స్ (pressure vessels) కి వర్తిస్తుంది:

a) అగ్ని ప్రమాదం ద్వారా కాకుండా ఇతర కారణాల వల్ల మరియు బాయిలర్లు మరియు/లేదా ఇతర ప్రెషర్ ప్లాంట్‌కూ నష్టం, మరియు బీమా చేసిన వ్యక్తి చుట్టుపక్కల ఆస్తికి నష్టం;

b) బాయిలర్ మరియు/లేదా ప్రెషర్ ప్లాంట్ అంతర్గత ఒత్తిళ్ల కారణంగా విస్ఫోటనం లేదా కుప్పకూలడం వల్ల బీమా చేయబడిన వ్యక్తికి శారీరక గాయం కావడం వల్ల వచ్చే థర్డ్ పార్టీల చట్టపరమైన బాధ్యత లేదా ఆస్తికి నష్టం.

ఫైర్ పాలసీ మరియు బాయిలర్ ఇన్సూరెన్స్ పాలసీలు పరస్పరం వ్యతిరేకమైనవి కాబట్టి, సరైన కవర్ తో రెండు పాలసీల్ని తీసుకోవాలి. అన్ని ఇంజినీరింగ్ పాలసీల క్రింద సమ్ అష్యూర్డ్ ప్రస్తుత రీప్లేస్‌మెంట్ వేల్యూగా ఉండాలి.

3. **ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్ పాలసీ**: ఇది CPU, కీబోర్డ్‌లు, మానిటర్లు, ప్రింటర్లు, UPS, సిస్టమ్ సాఫ్ట్‌వేర్ మొదలైన మొత్తం కంప్యూటర్ సిస్టమ్‌తో కూడిన వివిధ రకాల ఎలక్ట్రానిక్ పరికరాలను కవర్ చేస్తుంది. ఎయిర్ కండిషనింగ్, హీటింగ్ మరియు పవర్ కన్వర్షన్ వంటి ఆక్జిలరీ (సహాయక) పరికరాలు మొదలైనవి కూడా కవర్ చేయబడ్డాయి.

ఈ పాలసీ ఫైర్ పాలసీ, మెషినరీ ఇన్సూరెన్స్ పాలసీ మరియు బర్గ్లరీ పాలసీల కాంబినేషన్. లోపభూయిష్ట డిజైన్ (వారెంటీ క్రింద కవర్ చేయబడని), సహజ లక్షణాల ప్రభావాల వంటి ఆకస్మిక నష్టాలను పాలసీ కవర్ చేస్తుంది; వోల్టేజ్ హెచ్చుతగ్గులు, ఇంపాక్ట్ షాక్ మొదలైన వాటి కారణంగా లోపభూయిష్ట పనితీరు, చోరీ, ఇంట్లోకి చొరబడడం & దొంగతనం కూడా కవర్ చేయబడతాయి.

ప్రతి సందర్భంలోనూ గల బాధ్యత లేదా లయబిలిటీని బట్టి యజమాని, లెస్సర్ (అద్దెకి ఇచ్చేవాడు) లేదా అద్దెకి ఉన్నవారికి పాలసీ అందుబాటులో ఉంటుంది. ఇది సాధారణంగా వివిధ రకాల నష్టాలను కవర్ చేసే మూడు విభాగాలను కలిగి ఉంటుంది:

a) **విభాగం 1:** పరికరాలకు (equipment) నష్టం మరియు డేమేజి

b) **విభాగం 2:** కంప్యూటర్ బాహ్య హార్డ్ డిస్క్‌ల వంటి బాహ్య (external) డేటా మీడియాకు నష్టం లేదా డేమేజి

c) **విభాగం 3:** పెరిగిన పని ఖర్చు - 12, 26, 40 లేదా 52 వారాల వరకు ప్రత్యామ్నాయ పరికరాల (substitute equipment) పై నిరంతర డేటా ప్రాసెసింగ్‌ని కొనసాగించడానికి.

4. **కాంట్రాక్టర్ల ప్లాంట్ & మెషినరీ** (CPM) **పాలసీ:** క్రేన్ లు, ఎక్స్‌కవేటర్లు వంటి అన్ని రకాల యంత్రాలను కవర్ చేయడానికి నిర్మాణ వ్యాపారంలో పని చేస్తున్న కాంట్రాక్టర్లకు అనువైనది. ఈ క్రింది వాటితో సహా ఏదైనా కారణం వల్ల కలిగే భౌతిక నష్టం, ఊహించని మరియు ఆకస్మిక నష్టం కవర్ చేస్తుంది:

a) బర్గలరీ, దొంగతనం, అల్లర్లు, తుఫాను, దురాగతం, టెంపెస్ట్

b) అగ్ని ప్రమాదం, పిడుగు, బాహ్య పేలుడు (external explosion), భూకంపం, దైవికమైన ప్రమాదాలు

c) పనిలో ఉన్నప్పుడు ప్రమాదవశాత్తు నష్టం జరగడం, తప్పుగా నిర్వహించడం (faulty manhandling), పడిపోవడం లేదా కుప్పకూలడం (collapse), ఢీకొనడం (collision), తాకిడి, వాటి ప్రభావం; థర్డ్ పార్టీ డేమేజి కోసం కూడా పొడిగించవచ్చు.

ఛార్జ్ చేయబడే ప్రీమియం, పరికరాల (equipment) రకం, అది పనిచేసే ప్రదేశంపై ఆధారపడి ఉంటుంది.

పరికరాలు పనిలో ఉన్నప్పుడు లేదా విశ్రాంతిగా ఉన్నప్పుడు లేదా శుభ్రపరచడం లేదా ఓవర్‌హాలింగ్ చేయడం లేదా ఆ తర్వాత మళ్లీ అసెంబ్లింగ్ చేయడం కోసం విడదీయబడినప్పుడు కవర్ పని చేస్తుంది. కాంట్రాక్టర్ల సొంత స్థలంలో ఉన్నపుడు కూడా కవర్ వర్తిస్తుంది. అయితే "ఎనీవేర్ ఇన్ ఇండియా ప్రాతిపదికన" (భారతదేశంలో ఎక్కడైనా) పరికరాలను కవర్ చేసే ఫ్లోటర్ పాలసీ కూడా 10% అదనపు ప్రీమియం ఛార్జ్ చేయడం ద్వారా కొన్ని షరతులతో అందుబాటులో ఉంటుంది.

5. **స్టాక్ క్షీణత పాలసీ (Deterioration of Stock Policy)**: కోల్డ్ స్టోరేజీ యజమాని (వ్యక్తిగత లేదా సహకార సంఘం) లేదా కోల్డ్ స్టోరేజీని లీజుకు తీసుకున్న లేదా కుళ్లిపోయే వస్తువుల (perishable commodities) నిల్వ కోసం అద్దెకు తీసుకునే వారికి ఈ పాలసీ అనుకూలంగా ఉంటుంది. శీతలీకరణ కర్మాగారం (refrigeration plant), అందులోని మెషినరీ పాడైపోవడం, ఉష్ణోగ్రత పెరగడం, శీతల గిడ్డంగి గదుల్లోకి (cold storage rooms) రిఫ్రిజెరెంట్లు అకస్మాత్తుగానూ ఊహించని విధంగా చేరడం వలన చల్లదనం పోవడం, మరియు కాలుష్య ప్రమాదం సంభవించడాన్ని ఇది కవర్ చేస్తుంది.

6. **సివిల్ ఇంజనీరింగ్ కంప్లీటెడ్ రిస్క్**: ఇది సాధారణంగా సివిల్ ప్రాజెక్టుల్ని పూర్తి చేసిన తర్వాత నిర్వహించాల్సిన కాంట్రాక్టర్లచే తీసుకోబడుతుంది. వంతెనలు, డ్రై డాక్లు, నౌకాశ్రయాలు, జెట్టీల రైల్వే లైన్లు, రాతితో నిండిన ఆనకట్టలు (Rock Filled dams), కాంక్రీట్ డ్యామ్‌లు, మట్టి ఆనకట్టలు (Earthen dams), కాలువలు, నీటిపారుదల వ్యవస్థ వంటి సివిల్ ప్రాజెక్టులకు ఈ పాలసీలో ఉపయోగపడతుంది. ఇందులో కవర్ చేయబడిన ప్రమాదాలు –

1. అగ్ని ప్రమాదం
2. పిడుగుపాటు
3. ఎక్స్‌ప్లోజన్ (పేలుడు)/ ఇంప్లోజన్
4. అల్లర్లు, సమ్మె, దురాగతం
5. ఏదైనా రైలు/రోడ్డు లేదా నీటిలో ప్రయాణించే వాహనం లేదా జంతువు తాకిడి వల్ల సంభవించే నష్టం

6. గాలి తుఫాను, టైఫూన్ , టెంపెస్ట్, హరికేన్ , టోర్నడో (సుడిగాలి), వరద, ఉప్పెన, నీటి తరంగాల చర్య (Wave action of water)

7. క్రుంగిపోవడం, (Subsidence), మట్టి చరియలు, కొండచరియలు విరిగిపడడం (రాక్‌స్లైడ్ తో సహా, Landslide)

8. (భూకంపం కారణంగా వచ్చే వరదలతో సహా) భూకంప అగ్ని ప్రమాదం, షాక్, సునామీ

9. ఫ్రాస్ట్, హిమపాతం, మంచు.

## B. ప్రాజెక్ట్ పాలసీలు

ఈ పాలసీలు సాధారణంగా ప్రాజెక్ట్ పిరియడ్ కోసం జారీ చేయబడతాయి, ఇవి వార్షిక ప్రాతిపదికన ఉండకపోవచ్చు.

1. **కాంట్రాక్టర్స్ ఆల్ రిస్క్ (CAR) పాలసీ**: ఇది చిన్న భవనాల నుండి భారీ ఆనకట్టలు, భవనాలు, వంతెనలు, సొరంగాలు మొదలైన వాటి వరకు సివిల్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులలో నిమగ్నమై ఉన్న కాంట్రాక్టర్లు, మరియు యజమానుల ప్రయోజనాలను రక్షించడానికి రూపొందించబడింది. ఈ పాలసీ "ఆల్ రిస్క్" కవర్ ని అందిస్తుంది. – తద్వారా నిర్మాణ స్థలంలో బీమా చేయబడిన ఆస్తికి సంభవించే ఏదైనా ఆకస్మికమైన, ఊహించని నష్టం లేదా డేమేజికి నష్టపరిహారాన్ని అందిస్తుంది. థర్డ్ పార్టీ బాధ్యత (iability) మరియు ఇతర ఎక్స్పోజర్ల (other exposures)ను కవర్ చేయడానికి ఇది విస్తరించబడుతుంది. వసూలు చేయదగిన ప్రీమియం అనేది ప్రాజెక్ట్ స్వభావం, ప్రాజెక్ట్ వ్యయం, ప్రాజెక్ట్ పిరియడ్, భౌగోళిక స్థానం మరియు పరీక్ష పిరియడ్ పై ఆధారపడి ఉంటుంది.

2. **ఎరెక్షన్ ఆల్ రిస్క్ (EAR) పాలసీ**: ఈ పాలసీని **స్టోరేజ్-కమ్-ఎరెక్షన్** (SCE) పాలసీ అని కూడా అంటారు. ప్లాంట్, మరియు యంత్రాలు వివిధ బాహ్య ప్రమాదాలకు గురవుతున్నందున ఇది ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు, మరియు యజమానులకి అనుకూలంగా ఉంటుంది, ఇది ప్రాజెక్ట్ సైట్లో మెటీరియల్స్ ని అన్లోడ్ చేసిన క్షణం నుండి ప్రాజెక్ట్ పరీక్షించబడి, ప్రారంభించబడి, అప్పగించబడే వరకు అన్ని రకాల ప్రమాదాలనూ కవర్ చేసే కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్సు పాలసీ. ఇది మొత్తం ప్రాజెక్ట్ పిరియడ్ లో కొనసాగుతుంది.

   వసూలు చేయదగిన ప్రీమియం ప్రాజెక్ట్ స్వభావం, వ్యయం, ప్రాజెక్ట్ పిరియడ్ , భౌగోళిక స్థానం మరియు పరీక్ష పిరియడ్ పై ఆధారపడి ఉంటుంది.

   **అవసరమైతే, ప్రాజెక్ట్ సైట్ వద్ద డెలివరీ అయ్యే వరకు రవాణా దశలో పరికరాలు మరియు మెటీరియల్స్ కి కవరేజీని అందించడం కోసం ఎరెక్షన్ పాలసీతో పాటు మెరైన్ కవర్‌ను జారీ చేయవచ్చు.**

### C. పర్యవసాన నష్ట పాలసీలు (Consequential Loss Policies)

ఈ రకమైన పాలసీలు ఇతర బీమా చేసిన నష్టాల ఫలితంగా వచ్చే నష్టాలను కవర్ చేయడానికి జారీ చేయబడతాయి. వీటిని 'వ్యాపార అంతరాయ' (Business Interruption)పాలసీలు (business interruption Policies) లేదా 'లాభాల నష్టం' (Loss of Profits) పాలసీలు అని కూడా అంటారు.

### 3. మెషినరీ లాస్ ఆఫ్ ప్రాఫిట్స్ పాలసీ (MLOP/Machinery Loss of Profits Policy)

యంత్రాలు పాడైపోవడం లేదా బాయిలర్ పేలుడు ఫలితంగా అంతరాయాలు లేదా జాప్యాలు భారీ నష్టాలకు దారితీసే పరిశ్రమలకు ఈ పాలసీ అనుకూలంగా ఉంటుంది.

పాడైపోవడం లేదా నష్టం మరియు పునరుద్ధరణ మధ్య సమయం ఎక్కువగా ఉన్న చోట, ఈ పాలసీ టర్నోవర్ తగ్గుదల, కలిగే పని ఖర్చు పెరుగుదల కారణంగా మధ్య కాలంలో లోటుని లాభాలు భర్తీ చేస్తాయి. వ్యాపార అంతరాయ పాలసీ నిబంధనలు, షరతులు మరియు కవరేజీ ఈ అధ్యాయంలో ముందుగా చర్చించబడిన ఫైర్ పాలసీ నష్టం తర్వాత వ్యాపార అంతరాయ పాలసీ (business interruption policy) వలెనే ఉంటాయి.

### 4. అడ్వాన్స్ లాస్ ఆఫ్ ప్రాఫిట్ కవర్ (ALOP) లేదా స్టార్ట్-అప్ ఆలస్యం పాలసీ (Advance Loss of Profit Cover (ALOP) or Delay in Start-up Policy (D.S.U.)

ప్రాజెక్ట్ సమయంలో ప్రమాదవశాత్తూ జరిగిన నష్టాల కారణంగా ప్రాజెక్ట్ ఆలస్యం, **తద్వారా కలిగే** ఆర్థిక పరిణామాలను ఇది కవర్ చేస్తుంది. **ఆశిం**చిన సంపాదనను కోల్పోయిన బీమా **చేసిన** కంపెనీనికి మరియు ప్రాజె**క్ట్స్ పట్ల** వారి ఆసక్తి మేరకు ఆర్థిక సంస్థలకు, ఇది అనుకూలంగా ఉంటుంది. ఇది ప్రాజెక్ట్ **పని** ప్రారంభానికి ముందు MCE/ EAR/ CAR పాలసీకి పొడిగింపుగా జారీ చేయబ**డుతుంది.**

ఈ పాలసీ టర్మ్ లోన్ , డిబెంచర్లు, వేతనాలు (wages), మరియు జీతాలు (salaries) మొదలైన వాటిపై వడ్డీ వంటి **తప్పనిసరి** ఖర్చుల రూపంలో **కలిగే** ఆర్థిక నష్టాలను కూడా కవర్ చేస్తుంది. మరియు షెడ్యూల్ **ప్రకారం** వ్యాపారం ప్రారంభించినట్లయితే **పొందగలిగే** ఆశించిన నికర లాభం **కూడా కవర్ చేస్తుంది.**

ప్రీమియం రేటింగ్ వివిధ కీలక కారకాలపై ఆధారపడి ఉంటుంది మరియు అందుబాటులో ఉన్న రీ-ఇన్సూరెన్స్ మద్దతుపై ఆధారపడి ఉంటుంది. **ఆశించిన** స్థూల లాభం లేదా టర్నోవర్, నష్టపరిహారం కాలం కూడా చెల్లించాల్సిన ప్రీమియంను నిర్ణయించడంలో కీలకమైన అంశాలుగా ఉంటాయి.

| **మీరేం నేర్చుకున్నారు 8** |
|---|

స్టార్టప్‌లో జాప్యం పాలసీ**ని** _______________అని కూడా అంటారు.

I. మెషినరీ లాస్ ఆఫ్ ప్రాఫిట్స్ కవర్

II. అడ్వాన్స్ లాస్ ఆఫ్ **ప్రాఫిట్స్** కవర్

III. కాంట్రాక్టర్స్ ఆల్ రిస్క్ కవర్

IV. కాంట్రాక్టర్స్ ప్లాంట్ & మెషినరీ కవర్

---

## I. ఇండస్ట్రియల్ ఆల్ రిస్క్ ఇన్సూరెన్స్

ఇండస్ట్రియల్ ఆల్ రిస్క్స్ పాలసీ భారతదేశంలో ఎక్కడైనా ఒకే పాలసీ క్రింద పారిశ్రామిక ఆస్తులను - తయారీ (manufacturing) మరియు నిల్వ (storage) సౌకర్యాలను కవర్ చేయడానికి రూపొందించబడింది. ఇది వస్తు నష్టం (material damage) మరియు వ్యాపార అంతరాయం (business interruption)జరిగితే నష్టపరిహారాన్ని అందిస్తుంది.

సాధారణంగా, పాలసీ క్రింది వాటికి కవర్ ని అందిస్తుంది:

i. ఫైర్ ఇన్సూరెన్స్ లో వాడుకలో ఉన్న పద్ధతి ప్రకారం అగ్ని ప్రమాదం, నిర్ధిష్ట ప్రమాదాలు (specified perils)

ii. దొంగతనం (లార్సనీ తప్ప)

iii. మెషినరీ బ్రేక్‌డౌన్/ బాయిలర్ పేలుడు/ ఎలక్ట్రానిక్ పరికరాలు (electronic equipment

iv. పైన పేర్కొన్న ప్రమాదాల **కారణంగా కలిగే** వ్యాపార అంతరాయం

**(గమనిక:** ఎగువన (iii) క్రింద ఉన్న **ప్రమాదాల కారణంగా కలిగే** వ్యాపార అంతరాయాలు (Business interruption) సాధారణంగా ప్యాకేజీ కవర్లో చేర్చబడవు కానీ ఐచ్ఛిక కవర్ (optional cover) గా అందుబాటులో ఉంటాయి)

- ✓ వ్యక్తిగత **ఉపయోగానికి** (operational policies) అందించే **పాలసీలతో** పోలిస్తే **ఈ** పాలసీ విస్తృత శ్రేణి కవర్ ని అందిస్తుంది
- ✓ పాలసీకి ప్రీమియం రేట్లు ఎంచుకున్న కవర్, క్లెయిమ్ ల అనుభవం మరియు ఎంచుకున్న తగ్గింపులు (deductibles opted), MLOP కోసం రిస్క్ అసెస్మెంట్ రిపోర్ట్ మొదలైన వాటిపై ఆధారపడి ఉంటాయి.

**మీరేం నేర్చుకున్నారు 9**

క్రింది వాటిలో ఏది ఇండస్ట్రియల్ ఆల్ రిస్క్ ఇన్సూరెన్స్ క్రింద కవర్ చేయబడదు?

I. ఫైర్ ఇన్సూరెన్స్ ప్రాక్టీస్ ప్రకారం అగ్ని ప్రమాదం, ప్రత్యేక ప్రమాదాలు

II. **చిన్న దొంగతనాలు** (Larceny)

III. మెషినరీ బ్రేక్ డౌన్ (Machinery breakdown)

IV. ఎలక్ట్రానిక్ పరికరాలు (Electronic equipment)

## J. మెరైన్ ఇన్సూరెన్స్ Marine Insurance

మెరైన్ ఇన్సూరెన్స్ రెండు రకాలుగా వర్గీకరించబడింది: మెరైన్ కార్గో మరియు మెరైన్ హల్

### 1. మెరైన్ కార్గో ఇన్సూరెన్స్ (Marine Cargo Insurance)

'మెరైన్' **(Marine)** అనే పదం సముద్రంలో సంభవించే దురదృష్టాల వల్ల కలిగే నష్టాలను మాత్రమే సూచిస్తున్నప్పటికీ, **మెరైన్ కార్గో ఇన్సూరెన్సు ఇంకా** చాలా ఎక్కువ **వాటికి** వర్తిస్తుంది. దేశంలోనే కాకుండా విదేశాల్లో **కూడా** రైలు, రోడ్డు, సముద్రం, వాయుమార్గం లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రవాణా సమయంలో వస్తువులకు జరిగిన నష్టం లేదా డేమేజికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఇది అందిస్తుంది. వస్తువుల **శ్రేణి** వజ్రాల నుండి గృహోపకరణాలు, సిమెంట్, ధాన్యాలు, ప్రాజెక్టుల కోసం ఓవర్ డైమెన్షనల్ కార్గోలు వంటి బల్క్ ఐటెమ్స్ **మొదలైనవి.**

దేశీయ వాణిజ్యం (domestic trade ) తో పాటు అంతర్జాతీయ వాణిజ్యం (international trade)లో కార్గో ఇన్సూరెన్సు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చాలా వరకు సేల్ కాంట్రాక్టుల్లో వస్తువులకు జరిగే నష్టానికి లేదా డేమేజికి విక్రేత (seller) లేదా కొనుగోలుదారు (buyer) కవర్ చే**యాలి.**

**బీమాను ఎవరు చేస్తారు:** విక్రయదారుడు లేదా వస్తువుల కొనుగోలుదారు [సరుకు, consignment] సేల్ కాంట్రాక్ట్‌ని బట్టి కార్గోకు బీమా చేయవచ్చు.

మెరైన్ ఇన్సూరెన్స్ కాంట్రాక్ట్ అంతర్జాతీయంగా వర్తించే నిబంధనలను కలిగి ఉండాలి. ఎందుకంటే ఇది ఏ దేశ సరిహద్దులు అయినా దాటి రవాణాలో ఉన్న వస్తువులను కవర్ చేస్తుంది. కవర్లు తదనుగుణంగా అంతర్జాతీయ నియమ నిబంధనలు, పాలసీకి జోడించబడిన కొన్ని నిబంధనల ద్వారా నిర్వహించబడతాయి.

బేసిక్ పాలసీ డాక్యుమెంట్ సాధారణ షరతులను కలిగి ఉండగా, కవర్ మరియు మినహాయింపుల పరిధి, మరియు ప్రత్యేక మినహాయింపులు ఇన్ స్టిట్యూట్ కార్గో క్లాజ్‌లు (ICC) అని పిలువబడే ప్రత్యేక నిబంధనల ద్వారా జోడించబడతాయి. వీటిని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ లండన్ అండర్‌రైటర్స్ రూపొందించారు.

**a) మెరైన్ కార్గో ఇన్సూరెన్స్ క్రింద కవరేజ్ Coverage under Marine Cargo Insurance**

కార్గో పాలసీలు తప్పనిసరిగా వాయేజ్ పాలసీలు (voyage policies) అయి ఉంటాయి. అంటే అవి **సరుకు** ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా **అవుతున్నపుడు** కవర్ చేస్తాయి. అయినప్పటికీ, బీమా చేయబడిన వ్యక్తి తన నియంత్రణలో ఉన్న అన్ని పరిస్థితులలోనూ ఎల్లప్పుడూ **త**గిన జాగ్రత్తతో వ్యవహరించవలసి ఉంటుంది. ఈ పాలసీ ప్రధాన లక్షణం ఏమిటంటే ఇది అంగీకరించిన విలువ **గల** పాలసీ (Agreed Value Policy). వాల్యుయేషన్ బీమా కంపెనీ మరియు బీమా చేయబడిన వ్యక్తికీ మధ్య అంగీకరించబడి **ఉంటుంది.** అలాగే మోసం జరిగినట్లు అనుమానించబడితే తప్ప, తర్వాత రీవాల్యుయేషన్ కు లోబడి ఉండదు. బీమా చేయబడిన మొత్తానికి సంబంధించిన **వాడుకలో ఉన్న పద్ధతి** CIF + 10% (కాస్ట్ ఇన్సూరెన్స్ & ఫ్రైట్ + 10%). పాలసీని ఉచితంగా **ఇతరులకి వ్రాసి ఇవ్వగలగడం** దీని మరో ప్రత్యేకత.

పాలసీలో పేర్కొన్న స్థలంలో వస్తువులు గిడ్డంగి నుండి బయలుదేరిన సమయం నుండి కవర్ సాధారణంగా ప్రారంభమవుతుంది, విక్రయ కాంట్రాక్ట్ నిబంధనలపై ఆధారపడి, పాలసీలో పేర్కొన్న గమ్యస్థానంలో ముగుస్తుంది.

వర్తించే నిబంధనలు మరియు షరతులు **ఈ క్రింది వాటి** ద్వారా నిర్వహించబడతాయి;

i. దేశం లోపల రవాణాకి ఇన్ ల్యాండ్ ట్రాన్సిట్ క్లాజ్ (ITC) A, B లేదా C

ii. సముద్ర ప్రయాణం కోసం ఇన్స్టిట్యూట్ కార్గో క్లాజ్ (ICC) A, B, లేదా C

iii. ఎయిర్ ద్వారా రవాణా చేయడానికి ఇన్స్టిట్యూట్ కార్గో (ఎయిర్) క్లాజ్ - A

ఇన్ స్టిట్యూట్ కార్గో క్లాజ్ C కనీస కవర్‌ను మంజూరు చేస్తుంది, అయితే నష్టం లేదా డేమేజి ఆ కార్గోను మోసుకెళ్తున్న వాహనం లేదా నౌకకు జరిగిన ప్రమాదం ఈ క్రింది వాటి వల్ల అయి ఉండాలి:

i. అగ్ని ప్రమాదం లేదా పేలుడు

ii. వాహనం పట్టాలు తప్పడం లేదా బోల్తా పడడం

iii. స్ట్రాండ్డింగ్ (ఇరుక్కుపోవడం), గ్రౌండింగ్ (కూరుకుపోవడం), లేదా ఓడ మునిగిపోవడం (ఓడ విషయంలో)

iv. బాహ్య వస్తువుతో ఢీకొనడం

v. అత్యవసర పరిస్థితిలో ఇతర ఓడరేవు వద్ద సరుకును దింపడం (Discharge of cargo at a port of distress)

vi. జనరల్ యావరేజి త్యాగం (General average sacrifice)

vii. జెట్టిసన్ (బరువు తగ్గించడానికి సరుకు పారేయడం).

ఇన్స్టిట్యూట్ కార్గో క్లాజ్ B, C కంటే విస్తృతమైనది. C లో కవర్ చేయబడిన ప్రమాదాలతోపాటు, ఈ క్రిందివాటి వలన నష్టం లేదా డేమేజిని కూడా కవర్ చేస్తుంది:

i. యాక్ట్ ఆఫ్ గాడ్ (AOG) అంటే భూకంపం, అగ్నిపర్వత విస్ఫోటనం, పిడుగు వంటి దైవిక విపత్తులు

ii. అంతర్గత రవాణా (Inland transit) లో వంతెనలు కూలిపోవడం

iii. మెరైన్ రవాణా విషయంలో ఓడలో నుండి కొట్టుకుపోవడం స్లింగ్ (చేరపేత) నష్టం

iv. ఓడలోకి నీటి ప్రవేశం.

ఇన్స్టిట్యూట్ కార్గో క్లాజ్ A అనేది అత్యంత విశాలమైన కవర్, ఇది B మరియు C లోని అన్ని ప్రమాదాలతో పాటూ, క్రింద పేర్కొన్న కొన్ని మినహాయింపులు మినహా ఏదైనా ఇతర ప్రమాదం కారణంగా నష్టం లేదా డేమేజినీ కవర్ చేస్తుంది:

i. బీమా చేసిన వ్యక్తి ఉద్దేశపూర్వక ప్రవర్తన కారణంగా నష్టం లేదా డేమేజి

ii. సాధారణ లీకేజీ, విరిగిపోవడం, అరిగిపోవడం లేదా బరువు/వాల్యూమ్‌లో సాధారణ నష్టం

iii. ప్యాకింగ్‌లో లోపం

iv. స్వభావసిద్ధమైన లోపం (vice)

v. ఆలస్యం

vi. యజమానుల దివాలా కారణంగా నష్టం

vii. అణు ప్రమాదాలు

ఈ మినహాయింపులు అంతర్గత (inland), వాయు మరియు సముద్రయానాల క్లాసులన్నింటిలోనూ ఉంటాయి. బొగ్గు, బల్క్ ఆయిల్, టీ మొదలైన నిర్దిష్ట వస్తువుల వ్యాపారం కోసం ప్రత్యేక నిబంధనలు కూడా ఉన్నాయి. యుద్ధం, సమ్మెలు, అల్లర్లు, అంతర్యుద్ధం (Civil Commotion), ఉగ్రవాదాన్ని కవర్ చేయడానికి అదనపు

ప్రీమియం చెల్లించడం ద్వారా మెరైన్ కవర్‌ను పొడిగించవచ్చు. మెరైన్ మరియు ఏవియేషన్ శాఖల పాలసీలు మాత్రమే యుద్ధ ప్రమాదాలు సంభవించినపుడు కవర్ అందిస్తాయి.

**ముఖ్యాంశాలు**

స్టాండర్డ్ పాలసీ ఫారమ్‌లో మరియు పాలసీకి అనుబంధించబడిన వివిధ క్లాజుల క్రింద కవర్ చేయబడే మెరైన్ పాలసీ రిస్క్‌లు విస్తృతంగా మూడు వర్గాలుగా ఉంటాయి:

i. మెరైన్ ప్రమాదాలు (Marine perils)

ii. అసంబంధ ప్రమాదాలు (Extraneous perils)

iii. యుద్ధం, సమ్మె అల్లర్లు, అంతర్యుద్ధం, తీవ్రవాద ప్రమాదాలు (War, strike riot, civil commotion and terrorism risks)

---

### b) వివిధ రకాల మెరైన్ పాలసీలు (Different types of marine policies)

#### i. స్పెసిఫిక్ పాలసీ (Specific Policy)

ఈ పాలసీ ఒకే షిప్‌మెంట్‌ను కవర్ చేస్తుంది. ఇది నిర్దిష్ట ప్రయాణానికి లేదా రవాణాకు చెల్లుబాటు అవుతుంది. తరచుగా దిగుమతి, ఎగుమతి వ్యాపారంలో నిమగ్నమై ఉన్న వ్యాపారులు లేదా ఇన్ ల్యాండ్ ట్రాన్సిట్ ద్వారా క్రమం తప్పకుండా సరుకులను పంపే వ్యాపారులు ఓపెన్ పాలసీ వంటి ప్రత్యేక ఏర్పాట్ల క్రింద బీమాలను ఏర్పాటు చేసుకోవడం సౌకర్యంగా ఉంటుంది.

#### ii. ఓపెన్ పాలసీ (Open Policy)

దేశంలోపల (within the country) జరిగే సరుకుల రవాణాని ఓపెన్ పాలసీ క్రింద కవర్ చేయవచ్చు. పాలసీ ఒక సంవత్సరం పాటు చెల్లుబాటవుతుంది. ఈ పిరియడ్‌లో రవాణా అయిన అన్ని సరుకుల వివరాలను పార్టీ, నెలవారీ లేదా త్రైమాసిక ప్రాతిపదికన వారి మధ్య అంగీకరించిన విధంగా బీమా కంపెనీకి ప్రకటించాలి.

#### iii. ఓపెన్ కవర్ (Open Cover)

ఓపెన్ కవర్ అనేది పెద్ద సంఖ్యలో షిప్‌మెంట్‌లు/డిస్పాచ్ లను కవర్ చేయడానికి బీమా చేయబడిన వారికి నిరంతర రక్షణను అందించే ఒక వార్షిక కాంట్రాక్ట్. సరుకుల రవాణాకు ప్రీమియం బీమా చేయబడిన వ్యక్తి నిర్వహించే క్యాష్ డిపాజిట్ ఖాతా నుండి సర్దుబాటు చేయబడుతుంది. నిరంతర

వాణిజ్యం ఉన్న పెద్ద ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు ఓపెన్ కవర్లు జారీ చేయబడతాయి

ఓపెన్ కవర్‌లు ఒక సంవత్సరం పాటు మెరైన్ డిస్పాచ్ ల (marine dispatches) లావాదేవీల కోసం కవర్ నిబంధనలు మరియు ప్రీమియం రేట్లు నిర్దేశిస్తాయి. ఓపెన్ కవర్ అనేది పాలసీ కాదు మరియు స్టాంప్ చేయబడదు. ప్రతి డిక్లరేషన్‌కు తగిన విలువ కోసం స్టాంప్ చేయబడిన బీమా సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది.

iv. **సుంకం మరియు పెరిగిన వేల్యూ ఇన్సూరెన్సు (Duty and increased value insurance)**

కస్టమ్స్ సుంకం చెల్లించడం వల్ల లేదా ల్యాండింగ్ తేదీకి గమ్యస్థానంలో వస్తువుల మార్కెట్ విలువ పెరగడం వల్ల కార్గో విలువ పెరిగినట్లయితే ఈ పాలసీలు అదనపు బీమాను అందిస్తాయి.

## 2. మెరైన్ హల్ బీమా

'హల్ ' అనే పదం ఓడ లేదా ఇతర నీటి రవాణా నౌక బాడీని సూచిస్తుంది.

వివిధ దేశాలలో వర్తించే అంతర్జాతీయ నిబంధనల ప్రకారం మెరైన్ హల్ బీమా చేయబడుతుంది. మెరైన్ హల్ కవర్లు ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటాయి:

a) నిర్దిష్ట ప్రయాణాన్ని కవర్ చేయడం: **ఇక్కడ కొన్ని రకాల నిబంధనల సెట్ ఉంటుంది, వాటిని ఇన్స్టిట్యూట్ వాయేజ్ క్లాజులు అంటారు.**

b) **కాలావధిని కవర్ చేయడం: సాధారణంగా ఒక సంవత్సరం. ఇక్కడ కొన్ని రకాల నిబంధనల సెట్ ఉంటుంది. వాటిని ఇన్స్టిట్యూట్ (టైమ్) క్లాజులు అంటారు.**

c) యుద్ధ ప్రమాదాలు ప్రత్యేక నిబంధనల ద్వారా నియంత్రించబడతాయి మరియు సేకరించిన ప్రీమియంలు కేంద్ర ప్రభుత్వానికి జమ చేయబడతాయి.

| **సమాచారం** |
|---|

హల్ బీమా క్రింది బీమాలను కూడా కలిగి ఉంటుంది:

i. బార్జ్‌లు, లాంచీలు, ప్యాసింజర్ ఓడలు మొదలైన దేశీ నౌకలు (Inland vessels)
ii. డ్రెడ్జర్లు (మెకనైజ్డ్ లేదా నాన్ మెకనైజ్డ్)
iii. ఫిషింగ్ ఓడలు (యాంత్రిక లేదా నాన్ -మెకనైజ్డ్)
iv. సెయిలింగ్ (సరుకు రవాణా చేసేవి) వెసెల్స్ (మెకనైజ్డ్ లేదా నాన్ మెకనైజ్డ్)

v. జెట్టీలు మరియు వార్ఫ్‌లు (Jetties and Wharves)

vi. నిర్మాణంలో ఉన్న నౌకలు

---

**ఓడ యజమాని ఓడపై మాత్రమే కాకుండా, ఇన్సూరెన్సు** రుసుము **పిరియడ్‌లో సంపాదించాల్సిన** రవాణా రుసుముపై **కూడా ఇన్సూరబుల్ ఇంట్రస్ట్‌ని కలిగి ఉంటాడు.** రవాణా రుసుముతో పాటు, ఓడ యజమానికి, నిలువ చేయవలసిన సరుకుతో సహా, ఓడను ఫిట్ చేయడానికి అతను ఖర్చు చేసిన మొత్తానికి ఇన్సూరబుల్ ఇంట్రస్ట్ ఉంటుంది. **ఈ ఖర్చులు డిస్బర్స్‌మెంట్స్ (చెల్లింపులు) అని పిలువబడతాయి,** ఒక కాలావధికి **హల్ పాలసీతో ఏకకాలంలో** ఇవి కూడా **బీమా చేయబడతాయి.**

**ముఖ్యాంశాలు**

**ఏవియేషన్ ఇన్సూరెన్స్:** ఎయిర్‌క్రాఫ్ట్ కి సంబంధించిన ఒక కాంప్రహెన్సివ్ పాలసీ కూడా అందుబాటులో ఉంది, ఇది విమానం నష్టం లేదా డేమేజిని, థర్డ్ పార్టీలకు, విమానం ఆపరేషన్ నుండి ఉత్పన్నమయ్యే ప్రయాణీకులకు చట్టపరమైన బాధ్యత (లయబిలిటీ) కవర్ చేస్తుంది.

## మీరేం నేర్చుకున్నారు *8*

ఏ బీమా శాఖ యుద్ధ ప్రమాదాలకు రక్షణ కల్పిస్తుంది?

I. మెరైన్ పాలసీలు

II. ఏవియేషన్ పాలసీలు

III. పై రెండూ

IV. పైవేవీ కాదు

---

## K. లయబిలిటీ పాలసీలు

ఒక వ్యక్తి ఎంత జాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలను పూర్తిగా నివారించలేము. ఇది తనను గాయపరచవచ్చు, అలాగే తన ఆస్తికి హాని కలిగించవచ్చు మరియు ఏకకాలంలో థర్డ్ పార్టీలకు గాయం మరియు వారి ఆస్తికి నష్టం కలిగించవచ్చు. ఈ విధంగా ప్రభావితమైన వ్యక్తులు అటువంటి నష్టానికి పరిహారం క్లెయిమ్ చేస్తారు.

చాక్లెట్‌లు లేదా మందుల వంటి వాటిని తయారుచేసి విక్రయించే సమయంలో ప్రొడక్టులో లోపం కారణంగా వినియోగదారునికి హాని కలిగి కూడా బాధ్యత తలెత్తవచ్చు. అదేవిధంగా, తప్పు రోగ నిర్ధారణ/చికిత్స లేదా తన క్లయింట్ కోసం న్యాయవాది సరిగ్గా వాదించని కేసు వల్ల లయబిలిటీ తలెత్తవచ్చు.

అటువంటి అన్ని సందర్భాల్లో, థర్డ్ పార్టీ, వినియోగదారు లేదా రోగి ఆరోపించిన తప్పు పని కోసం పరిహారం డిమాండ్ చేస్తే, అది పరిహారం చెల్లింపు లేదా క్లెయిమెంట్ ద్వారా ఫైల్ చేయబడిన కేసుల్ని డిఫెండ్ చేసుకోవడంలో ఖర్చుల అవసరాన్ని లేవనెత్తుతుంది. మరో మాటలో చెప్పాలంటే, చెల్లించాల్సిన బాధ్యత వల్ల ఆర్థిక నష్టం ఏర్పడుతుంది. అటువంటి బాధ్యత ఉన్నపుడు, ఇది ఆరోపించబడిన నిర్లక్ష్యం/మోసం (alleged negligence/ fraud) అనే అంశంలోకి వెళుతుంది కాబట్టి చెల్లించాల్సిన పరిహారం మొత్తాన్ని సివిల్ కోర్టు నిర్ణయిస్తుంది. లయబిలిటీ బీమా పాలసీలు అటువంటి బాధ్యతల కవరేజీని అందిస్తాయి. మనం కొన్ని లయబిలిటీ పాలసీలను చూద్దాం.

**చట్టబద్ధమైన బాధ్యత (Statutory liability)**

పరిహారం చెల్లింపు నిర్ధారించే కొన్ని చట్టాలు లేదా శాసనాలు (statutes) ఉన్నాయి. ఆ చట్టాలు (laws):

- ✓ పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ యాక్ట్, 1991
- ✓ ఉద్యోగుల పరిహారం చట్టం 1923. ఇది 2010లో సవరించబడింది

అటువంటి బాధ్యతలకు సంబంధించి రక్షణ కోసం బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో కొన్నింటిని చూద్దాం.

**1. నిర్బంధ పబ్లిక్ లయబిలిటీ పాలసీ Compulsory Public Liability Policy**

పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ చట్టం, 1991, ని అనుసరించి ప్రమాదకర పదార్థాలను వాడేటప్పుడు థర్డ్ పార్టీ గాయపడినా లేదా అతని ఆస్తికి నష్టం వాటిల్లినా వారిపై ఎటువంటి తప్పూ మోపకుండా బాధ్యతను విధిస్తుంది. అటువంటి ప్రమాదకర పదార్థాల (hazardous substances) పేర్లు మరియు వాటి నియమిత పరిమాణం 'చట్టం'లో జాబితా చేయబడ్డాయి. ఒక వ్యక్తికి చెల్లించవలసిన పరిహారం మొత్తం క్రింద చూపిన విధంగా నిర్ణయించబడింది.

**చెల్లించాల్సిన పరిహారం (Compensation payable)**

| | |
|---|---|
| ప్రాణాంతక ప్రమాదం (Fatal Accident) | రూ. 25,000 |
| పర్మనెంట్ టోటల్ డిజబిలిటీ | రూ. 25,000 |
| పర్మనెంట్ పార్షియల్ డిజబిలిటీ | వైకల్యం ఆధారంగా రూ. 25,000 |
| టెంపరరీ పార్షియల్ డిజబిలిటీ | రూ. 1000 నెలకి, గరిష్ఠంగా 3 నెలలు |
| వాస్తవ వైద్య ఖర్చులు | గరిష్టంగా రూ. 12,500 |
| ఆస్తి నష్టం | రూ. 6,000 |

ప్రీమియం AOA (ఏదైనా ఒక ప్రమాదం) పరిమితి మరియు క్లయింట్ టర్నోవర్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ పాలసీ ప్రత్యేక లక్షణం ఏమిటంటే, బీమా చేసిన వ్యక్తి తప్పనిసరిగా ప్రీమియమ్‌కు సమానమైన మొత్తాన్ని ఎన్విరాన్ మెంట్ రిలీఫ్ ఫండ్ కు కంట్రిబ్యూషన్ గా చెల్లించాలి. పెద్ద సంఖ్యలో థర్డ్ పార్టీలు ప్రభావితమైతే మరియు చెల్లించాల్సిన ఉపశమనం మొత్తం A.O.A పరిమితిని మించి ఉంటే. మిగిలిన మొత్తం ఫండ్ ద్వారా చెల్లించబడుతుంది.

**2. పబ్లిక్ లయబిలిటీ పాలసీ (పారిశ్రామిక/ పారిశ్రామికేతర ప్రమాదాలు)**

థర్డ్ పార్టీ వ్యక్తిగత గాయం లేదా ఆస్తి విధ్వంసానికి [TPPI లేదా TPPD]కి కారణమయిన బీమా చేసిన వ్యక్తి తన తప్పు/నిర్లక్ష్యం వల్ల ఉత్పన్నమయ్యే బాధ్యతను ఈ రకమైన పాలసీ కవర్ చేస్తుంది.

హోటళ్లు, సినిమా హాళ్లు, ఆడిటోరియంలు, నివాస ప్రాంగణాలు, కార్యాలయాలు, స్టేడియంలు, గోడౌన్ లు మరియు షాపులను ప్రభావితం చేసే పారిశ్రామిక ప్రమాదాలతో పాటు పారిశ్రామికేతర నష్టాలను కవర్ చేసే ప్రత్యేక పాలసీలు ఉన్నాయి. ఇది TPPI/TPPDకి సంబంధించి, భారతీయ చట్టం ప్రకారం క్లెయిమెంట్ (హక్కుదారు) ఖర్చులు, ఫీజులు, ఖర్చుతో సహా పరిహారం చెల్లించడానికి చట్టపరమైన బాధ్యతను కవర్ చేస్తుంది.

పాలసీ వీటిని కవర్ చేయదు:

a) ప్రొడక్ట్స్ లయబిలిటీ

b) కాలుష్య బాధ్యత (Pollution liability)

c) రవాణా

d) కార్మికులు/ఉద్యోగులకు గాయాలు

**3. ప్రొడక్ట్స్ లయబిలిటీ పాలసీ (Products Liability Policy)**

ఈ రోజు తయారు చేయబడి ప్రజలకు విక్రయించబడుతున్న అనేక రకాల ప్రొడక్ట్స్ (ఉదా. క్యాన్డ్ ఫుడ్, ఎరేటెడ్ వాటర్‌లు, మందులు, మరియు ఇంజెక్షన్లు, ఎలక్ట్రికల్ ఉపకరణాలు, మెకానికల్ పరికరాలు, రసాయనాలు మొదలైనవి) కారణంగా, ప్రొడక్ట్స్ బాధ్యత బీమాకు డిమాండ్ ఏర్పడింది. ప్రొడక్టులో లోపం మరణం, శారీరక గాయం లేదా అనారోగ్యం లేదా థర్డ్ పార్టీల ఆస్తికి నష్టం కలిగించినట్లయితే, అది క్లెయిమ్ వేయడానికి కారణం కావచ్చు. ప్రొడక్టు లయబిలిటీ పాలసీలు బీమా చేసిన వ్యక్తి ఈ బాధ్యతను కవర్ చేస్తాయి.

ఎగుమతులతో పాటు దేశీయ విక్రయాలకు కూడా కవర్ అందుబాటులో ఉంది.

**4.** లిఫ్ట్ (థర్డ్ పార్టీ) లయబిలిటీ ఇన్సూరెన్స్ **(Lift (Third Party) Liability Insurance)**

లిఫ్టుల వినియోగం, ఆపరేషన్ కారణంగా ఉత్పన్నమయ్యే బాధ్యతలకు సంబంధించి బిల్డింగ్స్ ఓనర్లకు పాలసీ నష్టపరిహారాన్ని అందిస్తుంది. ఇది ఈ క్రింది చట్టపరమైన బాధ్యతలను కవర్ చేస్తుంది:

a) ఏదైనా వ్యక్తి మరణం / శారీరక గాయం (బీమా చేసిన ఉద్యోగులను మినహాయించి)

b) ఆస్తికి నష్టం (బీమా చేసిన వ్యక్తి స్వంత లేదా ఉద్యోగి ఆస్తిని మినహాయించి)

ప్రీమియం రేట్లు, ఏదైనా ఒక వ్యక్తి, ఏదైనా ఒక ప్రమాదం మరియు ఏదైనా ఒక సంవత్సరానికి నష్టపరిహార పరిమితి మీద ఆధారపడి ఉంటాయి.

**5.** వృత్తిపరమైన బాధ్యత **(Professional Liability)**

వృత్తిపరమైన వ్యక్తులకు వారి వృత్తిపరమైన విధుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ఉత్పన్నమయ్యే నష్టాలను చెల్లించడానికి వారి చట్టపరమైన బాధ్యతకు, బీమా రక్షణను అందించడానికి వృత్తిపరమైన నష్టపరిహారాలు రూపొందించబడ్డాయి. ఇటువంటి కవర్లు వైద్యులు, ఆసుపత్రులు, ఇంజనీర్లు, వాస్తుశిల్పులు; చార్టర్డ్ అకౌంటెంట్స్, ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్, లాయర్లు, ఇన్సూరెన్స్ బ్రోకర్లకి అందుబాటులో ఉన్నాయి.

**6. డైరెక్టర్ల, అధికారుల లయబిలిటీ పాలసీ (Directors' and Officers' Liability Policy)**

కంపెనీ డైరెక్టర్లూ, అధికారులూ విశ్వాసభరిత బాధ్యతతో కూడిన పదవులను కలిగి ఉంటారు. కంపెనీ వ్యవహారాల పర్యవేక్షణలోనూ, నిర్వహణలోనూ వారు చేసిన తప్పుడు చర్యలకు, వాటాదారులు, ఉద్యోగులు, రుణదాతలు, కంపెనీ ఇతర వాటాదారులకు చెల్లించాల్సిన నష్టపరిహారానికి వారు బాధ్యత వహిస్తారు. అటువంటి బాధ్యతను కవర్ చేయడానికి ఒక పాలసీ రూపొందించబడింది, మరియు వారి డైరెక్టర్లందరికీ కవర్ చేస్తూ కంపెనీకి జారీ చేయబడుతుంది.

**7. ఎంప్లాయీస్ కాంపెన్సేషన్ ఇన్సూరెన్స్:** ఈ పాలసీ బీమా చేసిన వ్యక్తికి, ఉద్యోగ సమయంలో తమ ప్రమాదవశాత్తు లేదా వ్యాధి కారణంగా వ్యక్తిగతంగా గాయపడిన తన ఉద్యోగులకు పరిహారం చెల్లించడానికి అతని చట్టపరమైన బాధ్యత (legal liability) కి సంబంధించి నష్టపరిహారాన్ని అందిస్తుంది. దీనిని **వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ ఇన్సూరెన్స్** అని కూడా అంటారు.

**మార్కెట్లో రెండు రకాల బీమాలు ప్రబలంగా ఉన్నాయి:**

**a) టేబుల్ ఎ**: ఉద్యోగుల నష్టపరిహారం చట్టం, (Employees Compensation Act) 1923, (కార్మికుల నష్టపరిహారం చట్టం, 1923), ప్రాణాంతక ప్రమాద చట్టం, (Fatal Accident Act) 1855 & సాధారణ

చట్టం (Common Law) ప్రకారం ఉద్యోగుల ప్రమాదాలకు సంబంధించిన చట్టపరమైన బాధ్యతకు నష్టపరిహారం (Indemnity against legal liability)

b) **టేబుల్ బి:** ప్రాణాంతక ప్రమాదాల చట్టం (Fatal Accidents Act), 1855 మరియు సాధారణ చట్టం (Common law) ప్రకారం చట్టపరమైన బాధ్యతగా ఇచ్చే నష్టపరిహారం.

ప్రపోజల్ ఫారమ్‌లో ప్రకటించిన విధంగా ఉద్యోగుల వేతనాల అంచనాపై ప్రీమియం రేటు వర్తింపజేయబడుతుంది.

పాలసీని కవర్ చేయడానికి పొడిగించవచ్చు:

i. బీమా చేసిన వ్యక్తికి నిర్దిష్ట పరిమితి వరకు ఉద్యోగి గాయాల చికిత్స వైద్యం మరియు ఆసుపత్రి పెట్టే ఖర్చులు
ii. చట్టంలో జాబితా చేయబడిన వృత్తిపరమైన వ్యాధులకు బాధ్యత (Liability)
iii. కాంట్రాక్టర్ల ఉద్యోగుల పట్ల బాధ్యత

**మీరేం నేర్చుకున్నారు 10**

పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ చట్టం, 1991 ప్రకారం, ప్రాణాంతకం కాని ప్రమాదాల (non-fatal accidents) కు సంబంధించిన వాస్తవ వైద్య ఖర్చులకు పరిహారం ఎంత?

I. రూ. 6,250
II. రూ. 12,500
III. రూ. 25,000
IV. రూ. 50,000

---

**మీరేం నేర్చుకున్నారుసమాధానాలు-**

**జవాబు 1** - **సరైన ఎంపిక** III.

**జవాబు 2** - **సరైన ఎంపిక** I.

**జవాబు 3** - **సరైన ఎంపిక** IV.

**జవాబు 4** - **సరైన ఎంపిక** II.

**జవాబు 5** - **సరైన ఎంపిక** I.

**జవాబు 6** - **సరైన ఎంపిక** IV.

**జవాబు 7** **- సరైన ఎంపిక III.**

**జవాబు 8** **- సరైన ఎంపిక II.**

**జవాబు 9** **- సరైన ఎంపిక II.**

**జవాబు 10** - సరైన ఎంపిక III.

**జవాబు 11** **- సరైన ఎంపిక II.**

# అధ్యాయం G-05

# సాధారణ బీమా క్లెయిమ్‌లు

**అధ్యాయ పరిచయం**

ఏదైనా బీమా కాంట్రాక్ట్ ప్రధాన అంశం ప్రారంభంలో చేసిన వాగ్దానం, అంటే నష్టం జరిగినప్పుడు బీమా చేసిన వ్యక్తికి పరిహారం చెల్లించడం. ఈ అధ్యాయం నష్టం జరిగినప్పటి నుండి, క్లెయిమ్‌ల పరిష్కారం వరకూ వరుస క్రమాన్ని సులభంగా అర్థం చేసుకునేలా చేసే ప్రక్రియలు మరియు డాక్యుమెంట్ల గురించి మాట్లాడుతుంది. ఒకవేళ బీమా చేసినవారు లేదా బీమా కంపెనీ ద్వారా వివాదాస్పద క్లెయిమ్‌లు చేయబడితే వాటిని పరిష్కరించే పద్ధతిని కూడా ఇది వివరిస్తుంది.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. క్లెయిమ్స్ సెటిల్ మెంట్ ప్రోసెస్

B. సర్వేయర్స్, మరియు లాస్ అసెస్సర్ల పాత్ర

---

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు ఇవి చేయగలరు:

1. క్లెయిమ్ సెటిల్‌మెంట్ ఫంక్షన్‌ల ప్రాముఖ్యతను వాదించడం
2. నష్టాన్ని తెలియజేయవలసిన పద్ధతిని పాలసీలను వివరించడం
3. క్లెయిమ్ విచారణ మరియు అంచనాను అర్థం చేసుకోవడం
4. సర్వేయర్లు మరియు నష్టాన్ని అంచనా వేసేవారి ప్రాముఖ్యతను వివరించడం
5. క్లెయిమ్ ఫారాలలోని విషయాలను వివరించడం
6. క్లెయిమ్ ల సర్దుబాటు (adjustment) మరియు పరిష్కారాన్ని నిర్వచించడం

## A. క్లెయిమ్‌లను పరిష్కరించే ప్రక్రియ ) Claims settlement process(

### 1. క్లెయిమ్‌లను పరిష్కరించే ప్రక్రియ

ఇన్సూరెన్స్ కంపెనీ అతి ముఖ్యమైన విధి ఏమిటంటే, నష్టం జరిగినప్పుడు పాలసీదారుల క్లెయిమ్‌లను పరిష్కరించడం. పాలసీదారునికి చెల్లించడంలో లేదా బీమా చేయబడిన వ్యక్తిపై థర్డ్ పార్టీ ద్వారా చేయబడిన క్లెయిమ్‌లను చెల్లించడంలో తక్షణ, న్యాయమైన మరియు నిష్పాక్షిక సేవను అందించడం ద్వారా బీమా సంస్థ ఈ వాగ్దానాన్ని నెరవేరుస్తుంది.

ఒక నాన్ -లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలలో తన బోర్డు గదిలో "వీలైనంత వరకూ చెల్లించండి; తప్పకపోతేనే తిరస్కరించండి" అని వ్రాయించింది. అది ఇన్సూరెన్స్ బిజినెస్‌లో గల గొప్ప వ్యాపార స్ఫూర్తి.

వృత్తిపరంగా క్లెయిమ్‌లను పరిష్కరించడం అనేది బీమా కంపెనీకి అతిపెద్ద వ్యాపార ప్రకటనగా పరిగణించబడుతుంది.

a) సరియైన సమయానికి చెల్లింపు (**Promptness**)

బీమా చేయబడిన వ్యక్తి కార్పొరేట్ క్లయింట్ లేదా వ్యక్తి అయినా లేదా నష్టం పరిమాణం పెద్దదైనా లేదా చిన్నదైనా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారం అనేది చాలా ముఖ్యం. నష్టపోయిన తర్వాత వీలైనంత త్వరగా బీమా పరిహారం అవసరమని గ్రహించాలి.

అతను వెంటనే డబ్బు పొందినట్లయితే, అది అతనికి ఎక్కువగా ఉపయోగపడుతుంది. నష్టం జరిగిన తర్వాత ఆ అత్యవసర సమయంలో వీలైనంత త్వరగా క్లెయిమ్ మొత్తాన్ని చెల్లించడం బీమా కంపెనీ విధి.

b) **వృత్తి నైపుణ్యం (Professionalism)**

బీమా అధికారులు ప్రతి క్లెయిమ్‌ను దాని మెరిట్స్‌పై పరిగణిస్తారు, మరియు ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమిచ్చే అన్ని డాక్యుమెంట్లనూ పరిశీలించకుండా, క్లెయిమ్‌ను తిరస్కరించడానికి పక్షపాతంగా వ్యవహరించడం లేదా ముందస్తు ఆలోచనలు (pre-conceived notions) చేయడం వంటివి చేయరు.

i. అసలు నష్టం జరిగిందా?

ii. అలా అయితే, నష్టానికి కారణమైన సంఘటన నిజంగా నష్టాన్ని కలిగించిందా?

iii. ఈ ఘటన వల్ల జరిగిన నష్టం ఎంత?

iv. నష్టానికి కారణం ఏమిటి?

v. పాలసీ క్రింద నష్టం కవర్ చేయబడిందా?

vi. కాంట్రాక్ట్/పాలసీ షరతుల ప్రకారం క్లెయిమ్ చెల్లించబడుతుందా?

vii. అలా అయితే, ఎంత చెల్లించాలి?

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు బీమా కంపెనీ తెలుసుకోవాలి.

క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయడం ఒక ముఖ్యమైన కార్యకలాపం. పాలసీ క్రింద 'చెల్లించదగిన' అన్ని క్లెయిమ్‌లు తక్షణమే చెల్లించబడడానికీ మరియు చెల్లించలేని వాటికి చెల్లించబడదనీ నిర్ధారించడానికి అన్ని క్లెయిమ్‌ల ఫారాలూ, ప్రొసీజర్లూ, ప్రాసెస్‌లూ కంపెనీచే చాలా జాగ్రత్తగా రూపొందించబడతాయి.

ఏజెంట్, బీమా చేసిన వ్యక్తికి తెలిసిన కంపెనీ ప్రతినిధి కావడంతో, అన్ని సంబంధిత ఫారాలు సరైన సమాచారంతో సరిగ్గా పూరించబడ్డాయని, నష్టాన్ని రుజువు చేసే అన్ని పత్రాలు జతచేయబడి ఉన్నాయని మరియు అన్ని సూచించబడిన విధానాలనూ సకాలంలో అనుసరించి, కంపెనీకి సక్రమంగా సమర్పించారని నిర్ధారించుకోవాలి. నష్ట సమయంలో ఏజెంట్ పాత్ర ఇప్పటికే చర్చించబడింది.

**2. తెలియబరచడం లేదా నష్టం నోటీసు (Intimation or Notice of Loss)**

పాలసీ షరతుల ప్రకారం నష్టాన్ని వెంటనే బీమా సంస్థకు తెలియజేయాలి. తక్షణ నోటీసు ఉద్దేశ్యం ఏమిటంటే, బీమా సంస్థను, దాని ప్రారంభ దశలో నష్టాన్ని పరిశోధించడానికి అనుమతించడం. ఆలస్యం వల్ల నష్టానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని కోల్పోవచ్చు. ఇది నష్టాన్ని తగ్గించడానికి మరియు సాల్వేజ్‌ని రక్షించడానికి చర్యలు తీసుకోవడానికి బీమా సంస్థ సూచించడానికి కూడా వీలు కల్పిస్తుంది. నష్టానికి సంబంధించిన నోటీసును వీలైనంత త్వరగా ఇవ్వాలి.

ఈ ప్రాథమికంగా (initial) చెక్/పరిశీలన చేసిన తర్వాత, క్లెయిమ్‌కు ఒక నెంబర్ కేటాయించబడుతుంది మరియు క్లెయిమ్‌ల రిజిస్టర్‌లో నమోదు చేయబడుతుంది, పాలసీ నెంబర్, బీమా చేసిన వ్యక్తి పేరు, నష్టం మొత్తం అంచనా, నష్టం తేదీ వంటి వివరాలతో, క్లెయిమ్ ఇప్పుడు ప్రాసెస్ చేయడానికి సిద్ధంగా ఉంటుంది.

**కొన్ని రకాల పాలసీల క్రింద (ఉదా. దొంగతనం (Burglary) పోలీసు అధికారులకు కూడా నోటీసు ఇవ్వాలి. కార్గో రైల్ ట్రాన్సిట్ పాలసీల ప్రకారం, రైల్వేలకు కూడా నోటీసు ఇవ్వాలి.**

**3. పరిశోధన మరియు అంచనా (Investigation and assessment)**

**a) అవలోకనం (Overview)**

బీమా చేసిన వ్యక్తి నుండి క్లెయిమ్ ఫారమ్‌ను స్వీకరించిన తర్వాత, నష్టాన్ని దర్యాప్తు చేయడం మరియు అంచనా వేయడం గురించి బీమా సంస్థలు నిర్ణయిస్తాయి. క్లెయిమ్ మొత్తం చిన్నదైతే, నష్టానికి గల కారణం మరియు పరిధిని నిర్ధారించడానికి బీమా కంపెనీ అధికారి ద్వారా విచారణ జరుగుతుంది.

ఇతర క్లెయిమ్‌ల **పరిశోధన** నష్టాన్ని అంచనా వేయడంలో నిపుణులైన స్వతంత్ర లైసెన్స్ పొందిన వృత్తిపర సర్వేయర్‌లకు అప్పగించబడుతుంది. ఇండిపెండెంట్ సర్వేయర్‌ల ద్వారా నష్టాన్ని అంచనా వేయడం అనేది బీమా కంపెనీలు మరియు బీమా చేయబడినవారు ఇద్దరూ ఆసక్తిగల పార్టీలు కాబట్టి, ఏదైనా వివాదం వుంటే ఇండిపెండెంట్ ప్రొఫెషనల్ వ్యక్తి రెండు పార్టీలకూ మరియు న్యాయస్థానానికీ ఆమోదయోగ్యంగా ఉండే నిష్పాక్షికమైన అభిప్రాయం అందించగలరనే అనే సూత్రంపై ఆధారపడి ఉంటుంది.

**b) క్లెయిమ్స్ అసెస్మెంట్**

అగ్నిప్రమాదం సంభవించినప్పుడు, సహాయక పత్రాలతో పాటు సర్వే రిపోర్టు ఆధారంగా క్లెయిమ్ అంచనా వేయబడుతుంది. అవసరమైన చోట పోలీసు రిపోర్టు/ఫైర్ బ్రిగేడ్ రిపోర్టు, పరిశోధకుడి రిపోర్టు కూడా తీసుకోబడతాయి. వ్యక్తిగత ప్రమాద క్లెయిమ్‌ల కోసం, బీమా చేసిన వ్యక్తి ప్రమాదానికి కారణం లేదా అనారోగ్యం స్వభావాన్నీ మరియు వైకల్యం పీరియడ్‌ని పేర్కొంటూ హాజరైన వైద్యుడి నుండి రిపోర్టును సమర్పించాలి.

పాలసీ షరతుల్ని అనుసరించి, బీమా సంస్థలు ఒక స్వతంత్ర వైద్య పరీక్షను ఏర్పాటు చేసుకునే హక్కును కలిగి ఉంటాయి. "కార్మికుల పరిహారం" (Workmen's Compensation) క్లెయిమ్‌లకు మద్దతుగా వైద్య సాక్ష్యం కూడా అవసరం. లైవ్ స్టాక్ మరియు పశువుల క్లెయిమ్‌లను వెటర్నరీ డాక్టర్ రిపోర్టు ఆధారంగా అంచనా వేస్తారు.

| సమాచారం |
|---|

నష్టం లేదా నష్టానికి సంబంధించిన సమాచారం అందిన తర్వాత బీమా కంపెనీలు ఇవి చెక్ చేయాలి:

1. నష్టం లేదా నష్టం సంభవించిన తేదీన బీమా పాలసీ అమలులో ఉంటుందా, లేదా?
2. బీమా చేయబడిన ప్రమాదం వల్లనే నష్టం జరిగిందా?
3. నష్టం ద్వారా ప్రభావితమైన ఆస్తి (బీమా సబ్జెక్ట్ మేటర్), పాలసీ క్రింద బీమా చేయబడిన ఆస్తేనా?
4. ఆలస్యం లేకుండా నష్టం నోటీసు అందిందా?

---

మరణం మరియు వ్యక్తిగత గాయాలకు సంబంధించిన మోటార్ థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు డాక్టర్ రిపోర్టు ఆధారంగా అంచనా వేయబడతాయి. ఈ క్లెయిమ్‌లు మోటర్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ద్వారా

పరిష్కరించబడతాయి. క్లెయిమ్ చేసిన వ్యక్తి వయస్సు, ఆదాయం వంటి అంశాల ఆధారంగా చెల్లించాల్సిన మొత్తం నిర్ణయించబడుతుంది.

థర్డ్ పార్టీ ఆస్తి నష్టానికి సంబంధించిన క్లెయిమ్‌లు సర్వే రిపోర్టు ఆధారంగా అంచనా వేయబడతాయి.

- ✓ సర్వేయర్ల రిపోర్టు ఆధారంగా మోటార్ ఓన్ డేమేజి క్లెయిమ్ అంచనా వేయబడుతుంది.
- ✓ థర్డ్ పార్టీ డ్యామేజ్ ఉంటే దానికి పోలీసు రిపోర్ట్ అవసరం కావచ్చు.

**సమాచారం**

నష్టాన్ని అంచనా వేయడం, దర్యాప్తూ ఒకటి కాదు. ఆమోదయోగ్యమైన క్లెయిమ్ చేయబడిందని నిర్ధారించుకోవడానికి మరియు బీమా చేయదగిన ఆసక్తి (insurable interest) లేకపోవడం, అసలు వాస్తవాలను అణచివేయడం లేదా తప్పుగా సూచించడం, ఉద్దేశపూర్వకంగా నష్టాన్ని సృష్టించడం వంటివి జరగలేదని ధృవీకరించడం కోసం దర్యాప్తు జరుగుతుంది.

---

ఇన్సూరెన్స్ సర్వేయర్లు కూడా విచారణ పని (investigation)ని చేపడతారు. సర్వేయర్ వీలైనంత త్వరగా పని మొదలుపెడితే ఇది సహాయపడుతుంది. అందువల్ల, క్లెయిమ్ సమాచారం అందిన తర్వాత వీలైనంత త్వరగా సర్వేయర్‌ను నియమించడమనేది జరుగుతుంది.

## B. సర్వేయర్స్ మరియు లాస్ అసెస్సర్ల పాత్ర Role of Surveyors and Loss Assessors

### a) సర్వేయర్లు

సర్వేయర్లు IRDAI ద్వారా లైసెన్స్ పొందిన నిపుణులు. వారు నిర్దిష్ట రంగాలలో నష్టాలను పరిశీలించడంలో మరియు మూల్యాంకనం చేయడంలో నిపుణులు. సర్వేయర్‌లకు సాధారణంగా బీమా కంపెనీ ఫీజులు చెల్లించి వారి సేవలు తీసుకుంటుంది. సాధారణ బీమా కంపెనీలు సాధారణంగా క్లెయిమ్ సమయంలో సర్వేయర్లనీ, లాస్ అసెస్సర్లనీ నియమించుకుంటాయి. వారు నష్టపడిన ఆస్తిని చెక్ చేసి, నష్టానికి కారణాలు మరియు పరిస్థితులను పరిశీలించి ధృవీకరిస్తారు. వారు నష్టం పరిమాణాన్ని కూడా అంచనా వేసి బీమా కంపెనీకి రిపోర్టులను సమర్పిస్తారు.

తదుపరి నష్టాలను నివారించడానికి తీసుకోవలసిన తగు చర్యల గురించి వారు బీమా సంస్థలకు కూడా సలహా ఇస్తారు. సర్వేయర్‌లు బీమా చట్టం, 1938, బీమా నియమాలు 1939 మరియు IRDAI జారీ చేసిన నిర్దిష్ట నిబంధనల్ని అనుసరిస్తూ పని చేస్తారు.

'ట్రావెల్ పాలసీ' లేదా ఎగుమతుల కోసం 'మెరైన్ ఓపెన్ కవర్' విషయంలో దేశం బయట చేసిన క్లెయిమ్‌లు, పాలసీలో పేర్కొనబడిన విదేశాలలో క్లెయిమ్ సెటిల్ చేసే ఏజెంట్ల ద్వారా అంచనా వేయబడతాయి. ఈ ఏజెంట్లు నష్టాన్ని అంచనా వేయవచ్చు మరియు చెల్లింపు చేయవచ్చు, ఇది వారి సెటిలింగ్ ఫీజుతో పాటు బీమా కంపెనీలచే తిరిగి చెల్లించబడుతుంది. ప్రత్యామ్నాయంగా, ఇన్సూరెన్స్ క్లెయిమ్ సెటిల్లింగ్ ఏజెంట్ల ద్వారా అన్ని క్లెయిమ్ పేపర్‌లు సేకరించబడతాయి మరియు వారి అంచనాతో పాటు బీమా కంపెనీలకు సమర్పించబడతాయి.

**ముఖ్యాంశాలు**

**విభాగం 64 UM బీమా చట్టం**

మోటారు ఓన్ డ్యామేజ్‌కు యాభై వేల రూపాయల కంటే ఎక్కువ క్లెయిమ్ కోసం మరియు ఇతర ఆస్తి నష్టానికి లక్ష రూపాయల కంటే ఎక్కువగా ఉన్న క్లెయిమ్‌లను అంచనా వేయడానికి బీమా కంపెనీలు సర్వేయర్‌లను నియమించాలి. ఇతర క్లెయిమ్‌ల అసెస్‌మెంట్ కోసం బీమా సంస్థలు ఇతర వ్యక్తులను (తాత్కాలికంగా సర్వేయర్ లేదా లాస్ అసెస్సర్‌గా నియమించుకోవడానికి అనర్హులు కానివారు) నియమించుకోవచ్చు.

## 5. క్లెయిమ్ ఫారాలు

క్లెయిమ్ ఫారమ్‌లోని విషయాలు వివిధ బీమాలకు మారుతూ ఉంటాయి. సాధారణంగా క్లెయిమ్ ఫారమ్ నష్టపరిస్థితులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందేందుకు రూపొందించబడింది, అంటే నష్టపోయిన తేదీ, సమయం, నష్టానికి కారణం, నష్ట పరిధి మొదలైనవి. ఇతర ప్రశ్నలు ఒక కేటగిరీ బీమా నుండి మరొక కేటగిరీకి మారుతూ ఉంటాయి.

**ఉదాహరణ**

ఒక ఫైర్ క్లెయిమ్ ఫారమ్‌లో కోరబడే సమాచారానికి ఉదాహరణ ఇక్కడ ఇవ్వబడింది:

i. బీమా చేసిన వ్యక్తి పేరు, పాలసీ నెంబర్ మరియు చిరునామా

ii. మంటలు సంభవించిన తేదీ, సమయం, కారణం, పరిస్థితులు

iii. దెబ్బతిన్న ఆస్తి వివరాలు

iv. అగ్ని ప్రమాదం సమయంలో ఆస్తి అసలు విలువ. బీమా అనేది క్లెయిమ్ చేయబడిన అనేక అంశాలను కలిగి ఉంటుంది. [క్లెయిమ్ తప్పనిసరిగా ఆ ప్రదేశం, ప్రమాదం సంభవించిన తర్వాత తరుగుదల, అరుగుదల (భవనం, ప్లాంట్ మరియు యంత్రాలకు సంబంధించి పాలసీ "రీఇన్ స్టేట్‌మెంట్" ఆధారంగా

ఉంటే తప్ప) తీసేసిన తర్వాత పరిగణించిన ఆస్తి వాస్తవ విలువపై ఆధారపడి ఉండాలి. ఇందులో లాభాన్ని కలపకూడదు]

v. సాల్వేజి (నష్టపోగా మిగిలిన ఆస్తి విలువ) వేల్యూ తగ్గింపు తర్వాత క్లెయిమ్ చేయబడిన మొత్తం

vi. అగ్నిప్రమాదం సంభవించిన ఆవరణ యొక్క నిర్ణీత స్థలం మరియు వాడుక(occupancy)

vii. క్లెయిమ్ చేసే బీమా చేసిన వ్యక్తి హోదా యజమానిగా, మార్టిగేజ్‌గా లేదా అలాంటిదేదైనా,

viii. ఎవరైనా దెబ్బతిన్న ఆస్తిపై ఇతర వ్యక్తి ఆసక్తి కలిగి ఉంటే, ఆ వివరాలు

ix. ఒకవేళ అటువంటి ఆస్తిపై ఏదైనా ఇతర బీమా అమలులో ఉన్నట్లయితే, దాని వివరాలు

---

దీని తర్వాత బీమా చేసిన వ్యక్తి, స్టేట్‌మెంట్ సత్యమైనవనీ, ఖచ్చితంగా ఉన్నాయనీ సంతకం, తేదీతో పాటు డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుంది.

బీమా కంపెనీ ద్వారా క్లెయిమ్ ఫారమ్‌ను జారీ చేయడం అనేది బీమా సంస్థలచే క్లెయిమ్ ఆమోదించినట్లు సూచించదు మరియు అర్థం అది కాదు. అందుకే క్లెయిమ్ ఫారాలు 'పక్షపాతం లేకుండా' (without prejudice) అనే వ్యాఖ్యతో జారీ చేయబడతాయి.

సపోర్టింగ్ డాక్యుమెంట్స్

క్లెయిమ్ ఫారమ్‌తో పాటు, క్లెయిమ్‌ను ధృవీకరించడానికి క్లెయిమ్ చేసే వ్యక్తి ద్వారా నిర్దిష్ట డాక్యుమెంట్లు సమర్పించబడాలి బీమా సంస్థలు సేకరించాలి.

i. ఫైర్ క్లెయిమ్ ల కోసం, ఫైర్ బ్రిగేడ్ నుండి రిపోర్టు అవసరం.

ii. తుఫాను నష్టం కోసం, వాతావరణ కార్యాలయం నుండి రిపోర్టును కోరవచ్చు

iii. చోరీ క్లెయిమ్‌లలో, పోలీసుల నుండి రిపోర్టు అవసరం కావచ్చు.

iv. ప్రాణాంతకమైన ప్రమాద క్లెయిమ్‌ల కోసం, కరోనర్ (Coroner) మరియు పోలీసుల నుండి రిపోర్టులు అవసరం కావచ్చు.

v. మోటారు క్లెయిమ్‌ల కోసం, బీమా కంపెనీ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ బుక్, పోలీస్ రిపోర్ట్ మొదలైనవాటిని పరిశీలించడానికి ఇష్టపడవచ్చు.

vi. మెరైన్ కార్గో క్లెయిమ్‌లలో, డాక్యుమెంట్ల అవసరం, నష్టం రకాన్ని బట్టి మారుతుంది అంటే మొత్తం నష్టం, నిర్దిష్ట సగటు (particular average), అంతర్గత (inland) లేదా విదేశీ రవాణా (overseas transit) క్లెయిమ్‌లు మొదలైనవి.

## మీరేం నేర్చుకున్నారు *1*

క్లెయిమ్‌ల పరిష్కారంలో క్రింది వాటిలో ఏ కార్యకలాపాలు ప్రొఫెషనల్‌గా పరిగణించబడవు?

I. నష్టానికి కారణానికి సంబంధించిన సమాచారాన్ని కోరడం

II. పక్షపాతధోరణి (prejudice)తో క్లెయిమ్ ని పరిశీలించడం

III. బీమా చేసిన ప్రమాదం ఫలితంగా, నష్టం జరిగిందో లేదో నిర్ధారించడం

IV. క్లెయిమ్ క్రింద చెల్లించాల్సిన మొత్తాన్ని లెక్కించడం

## మీరేం నేర్చుకున్నారు *2*

రాజ్ కారు ప్రమాదంలో చిక్కుకున్నాడు. అతని కారు మోటారు ఇన్సూరెన్స్ కాంప్రహెన్సివ్ పాలసీ క్రింద బీమా చేయబడింది. క్రింది వాటిలో రాజ్ ఏం చేయడం సరైనది?

I. నష్టాన్ని వీలైనంత త్వరగా బీమా సంస్థకు తెలియజేయడం

II. బీమా రెన్యువల్ సమయంలో బీమా సంస్థకు తెలియజేయడం

III. పెద్ద నష్టపరిహారం పొందడానికి కారును మరింత పాడు చేయడం

IV. నష్టాన్ని విస్మరించడం

## మీరేం నేర్చుకున్నారు *3*

క్లెయిమ్‌ల విచారణ మరియు క్లెయిమ్‌ల అంచనాకు సంబంధించిన క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?

I. క్లెయిమ్స్ ఇన్వెస్టిగేషన్ మరియు క్లెయిమ్స్ అసెస్‌మెంట్, ఈ రెండూ ఒకటే.

II. క్లెయిమ్‌ల ఇన్వెస్టిగేషన్ అనేది క్లెయిమ్ చెల్లుబాటు (validity)ను నిర్ధారించడం, అయితే అంచనా అనేది బీమా చేసిన ప్రమాదం వల్ల నష్టం జరిగిందా లేదా వారంటీ ఉల్లంఘన ఏదైనా ఉందా అని తెలుసుకోవడం.

III. క్లెయిమ్‌ల అసెస్‌మెంట్ క్లెయిమ్ చెల్లుబాటును గుర్తించడానికి ప్రయత్నిస్తుంది, అయితే దర్యాప్తు నష్టం కారణం మరియు పరిధి (extent) కి సంబంధించినది.

IV. క్లెయిమ్ చెల్లించే ముందు క్లెయిమ్‌ల విచారణ జరుగుతుంది మరియు క్లెయిమ్ చెల్లించిన తర్వాత క్లెయిమ్‌ల అసెస్‌మెంట్ జరుగుతుంది

## మీరేం నేర్చుకున్నారు *4*

సర్వేయర్లకు లైసెన్సింగ్ అథారిటీ ఎవరు?

I. సర్వేయర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

II. సర్వేయర్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ

III. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా

IV. భారత ప్రభుత్వం

## మీరేం నేర్చుకున్నారు *5*

తుఫాను నష్టం క్లెయిమ్‌ను పరిశీలిస్తున్నప్పుడు క్రింది వాటిలో ఏది అడిగే అవకాశం ఎక్కువగా ఉంది?

I. కరోనర్ రిపోర్టు (Coroner's report)

II. ఫైర్ బ్రిగేడ్ నుంచి రిపోర్టు

III. పోలీసు రిపోర్టు

IV. వాతావరణ శాఖ నుండి రిపోర్టు

## మీరేం నేర్చుకున్నారు *6*

పాలసీ క్రింద చెల్లించిన నష్టాన్ని థర్డ్ పార్టీ నుండి తిరిగి పొందేందుకు బీమా కంపెనీ ఏ సూత్రం ప్రకారం బీమా చేసిన వ్యక్తి హక్కులను పొందవచ్చు?

I. సహకారం (Contribution)

II. డిశ్చార్జ్

III. హక్కు బదిలీ (Subrogation)

IV. నష్టపరిహారం (Indemnity)

## మీరేం నేర్చుకున్నారు 7

పాలసీ పరిధిలోకి రానందున నిర్దిష్ట నష్టాన్ని చెల్లించాల్సిన అవసరం లేదని బీమా సంస్థ నిర్ణయించినట్లయితే, అటువంటి విషయాలపై ఎవరు నిర్ణయం తీసుకుంటారు?

I. బీమా సంస్థ నిర్ణయమే అంతిమమైనది

II. అంపైర్

III. మధ్యవర్తి (Arbitrator)

IV. న్యాయస్థానం

## సారాంశం

a) వృత్తిపరమైన దృష్టితో క్లెయిమ్‌లను పరిష్కరించడం అనేది బీమా కంపెనీకి అతిపెద్ద వ్యాపార ప్రకటనగా పరిగణించబడుతుంది.

b) పాలసీ షరతులు నష్టాన్ని వెంటనే బీమా సంస్థకు తెలియజేయాలని చెప్తాయి.

c) క్లెయిమ్ మొత్తం చిన్నది అయినట్లయితే, నష్టానికి గల కారణం మరియు పరిధిని నిర్ధారించే పరిశోధన బీమా సంస్థ అధికారిచే చేయబడుతుంది. కానీ ఇతర క్లెయిమ్‌ల కోసం, ఇది నష్టాన్ని అంచనా వేయడంలో నిపుణులైన స్వతంత్ర లైసెన్స్ పొందిన ప్రొఫెషనల్ సర్వేయర్‌లకు అప్పగించబడుతుంది.

d) సాధారణంగా క్లెయిమ్ ఫారమ్ నష్టపరిస్థితులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందడానికి రూపొందించబడింది, అంటే నష్టపోయిన తేదీ, సమయం, నష్టానికి కారణం, ఎంత మేరకు నష్టం కలిగిందీ మొదలైనవి.

e) క్లెయిమ్‌ల అసెస్మెంట్ (మూల్యాంకనం) అనేది బీమా చేసిన వ్యక్తికి కలిగే నష్టానికి కారణం బీమా చేయబడిన ప్రమాదం వల్ల సంభవించిందా మరియు ఏదైనా వారంటీ ఉల్లంఘన జరిగిందా అని నిర్ణయించే ప్రక్రియ. పాలసీ క్రింద, బీమా చేసిన వ్యక్తికి కలిగిన నష్టాల పరిమాణం (quantum of loss) మరియు బీమా కంపెనీ బాధ్యత అంచనా వేయబడుతుంది. క్లెయిమ్ చెల్లింపుకు ముందు ఇది జరుగుతుంది.

f) పాలసీ క్రింద డిశ్చార్జ్ పొందిన తర్వాత మాత్రమే క్లెయిమ్ సెటిల్మెంట్ చేయబడుతుంది.

**కీలక పదాలు**

a) నష్టాన్ని తెలియజేయడం

b) ఇన్వెస్టిగేషన్ మరియు అంచనా

c) సర్వేయర్‌లు మరియు లాస్ అసెస్సర్‌లు

d) క్లెయిమ్ ఫారాలు

e) సర్దుబాటు (Adjustment) మరియు సెటిల్మెంట్

---

**మీరేం నేర్చుకున్నారుసమాధానాలు-**

**జవాబు 1** - సరైన ఎంపిక II.

**జవాబు 2** - సరైన ఎంపిక I.

**జవాబు 3** - సరైన ఎంపిక II.

**జవాబు 4** - సరైన ఎంపిక III.

**జవాబు 5** - సరైన ఎంపిక IV.

**జవాబు 6** - సరైన ఎంపిక III.

**జవాబు 7** - సరైన ఎంపిక IV.

---

విభాగం

# అనుబంధాలు

# అధ్యాయం A-01

# అనుబంధాలు (ANNEXURES)

సాధారణ బీమాలో ఉపయోగించే ప్రపోజల్ ఫారమ్‌ల గురించి విద్యార్థులకు మెరుగైన ఆలోచన వచ్చేలా ఈ అనుబంధాలు అందించబడ్డాయి.

**మోటార్ ఇన్సూరెన్స్ ప్రతిపాదన ఫారమ్**

**ప్రైవేట్ కార్/టూ వీలర్-ప్యాకేజీ పాలసీ**

| | | | |
|---|---|---|---|
| **ప్రపోజర్ పేరు** | | | |
| కరస్పాండెన్స్ కోసం చిరునామా | | | |
| టెలిఫోన్ & ఫ్యాక్స్ నంబర్ | | **మొబైల్ నెం:** | |
| ఇమెయిల్ అడ్రస్ | | | |
| బ్యాంక్ ఖాతా నం) .SB(ప్రస్తుతం/ | | **పాన్ నెం (PAN):** | |
| /HPAహైపోథకేషన్ | | | |
| అవసరమైన పాలసీ రకం | **ప్యాకేజీ పాలసీ** | | |
| బీమా పిరియడ్ | **టైమ్........................ నుండి తేదీ:** | | **వరకు** |

బీమా చేసినవారి గుర్తింపు

| **వాహన వివరాలు** | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **రిజిస్ట్రేషన్ నెం:** | **ఇంజన్ నెం. & ఛాసిస్ నెం.** | **తయారు చేయబడిన సంవత్సరం** | **తయారీ & మోడల్ / బాడీ టైప్** | **క్యూబిక్ కెపాసిటీ** | **సీటింగ్ కెపాసిటీ** | **రంగు** | **ఉపయోగించిన ఫ్యూయల్** |
| | | | | | | | |

బీమా చేయబడిన వాహనం సరైన గుర్తింపు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రిజిస్టరింగ్ అథారిటీ -పేరు మరియు లొకేషన్ : | | | | | | |
| వాహనం విలువ: | | | | | | |
| **ఇన్వాయిస్ విలువ** | **ఎలక్ట్రిక్/ ఎలక్ట్రానిక్ పరికరాలు** | **నాన్ -ఎలక్ట్రికల్ పరికరాలు** | **సైడ్ కార్/ట్రైలర్** | LPG/CNG **కిట్** | మొత్తం విలువ | **IDV** |
| | | | | | | |

ఇది క్లెయిమ్ సెటిల్‌మెంట్ మరియు ప్రీమియం కోసం ఆధారం

**వాహన చరిత్ర**

| మునుపటి పాలసీ నెం | కవర్ టైప్ | బీమా సంస్థ పేరు మరియు చిరునామా | నో క్లెయిమ్ బోనస్ నెం. అర్హత | పాలసీ గడువు ముగిసే తేదీ | క్లెయిమ్ అనుభవం గత సంవత్సరాలుగా 3 | మొదటి కొనుగోలు తేదీ **& రిజిస్ట్రేషన్** |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

> అండర్ రైటింగ్ కారకాలు - రేటింగ్‌పై ప్రభావం (బేరింగ్)

**వాహన వినియోగం:**

| ఉపయోగించే ఉద్దేశ్యం | వెహికిల్ పార్కింగ్ వివరాలు | డ్రైవర్ వివరాలు | **సంవత్సరంలో ఎన్ని కిలోమీటర్లు తిరుగుతుంది** |
|---|---|---|---|
| **ఆనందానికి** | కవర్ చేయబడిన గ్యారేజ్ | **సెల్ఫ్** | |
| వృత్తిపరమైన | కవర్ చేయని గారేజ్ | **పెయిడ్ డ్రైవర్** | |
| బిజినెస్/ట్రేడ్ | కాంపౌండ్ లోపల | **బంధువులు** | |
| కార్పొరేట్ | రోడ్డు పక్కన | **స్నేహితులు** | |

> అంగీకరిస్తున్న రిస్కుని బీమా కంపెనీ బాగా అర్థం చేసుకునేందుకు ఉపయోగిస్తుంది

> రిస్క్ మిటిగేషన్ / ఆడ్వర్స్ (Adverse) రిస్క్ తెలుసుకోవడం

**డిస్కౌంట్లు & లోడింగ్:**

| | |
|---|---|
| వాలంటరీ ఎక్సెస్ :కంపల్సరీ పాలసీ ఎక్సెస్ కంటే మించి వాలంటరీ ఎక్సెస్ కోసం మీరు ఎంచుకోవాలనుకుంటున్నారా | అవును/కాదు - అవును అయితే, దయచేసి టూ వీలర్ అమౌంట్ పేర్కొనండి. -రూ.**500/700/1000/1500/3000** ప్రైవేట్ |
| మీరు ఆటోమొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో సభ్యుడిగా ఉన్నారా | అవును కాదు/ దయచేసి ,అవును అయితేపేర్కొనండి: 1. అసోసియేషన్ పేరు 2. **మెంబర్‌షిప్ సంఖ్య 3. గడుపు తేదీ** |
| ఆమోదించిన ఏదైనా దొంగతనం నిరోధక పరికరం ARAI (యాంటీ థెఫ్ట్ డివైస్) మీ వాహనంలో అమర్చబడిందా | అవును/కాదు - అవును అయితే, **AASI ద్వారా జారీచేయబడిన** ఇన్‌స్టలేషన్ సర్టిఫికెట్ అటాచ్ చేయండి |
| **వాహనం నాన్ -కన్వెన్షనల్ సోర్స్** ద్వారా నడపబడుతుందా | అవును/కాదు - అవును అయితే, దయచేసి వివరాలు పేర్కొనండి |
| వాహనం బై--ఫ్యూయల్ కిట్ **తో నడుస్తుందా**ఫైబ / ర్ గ్లాస్ **ఉందా** ట్యాంక్ **ఉందా** | అవును/కాదు - అవును అయితే, దయచేసి వివరా... |
| మీరు కవర్‌ని రూ. TPPD6000చట్టబద్ధమైన -/ పరిమితికే తీసుకుంటారా | అవును/కాదు |
| అవసరమైన అదనపు కవర్లు | |
| పరికరాల దొంగతనం )టూవీలర్ వాహనాలకి మాత్రమే( | |
| డ్రైవర్‌కి లీగల్ లయబిలిటీ | |
| పెయిడ్ డ్రైవర్ కిPA | |

> కంపెనీ పాలసీ ప్రకారం అండర్‌రైటింగ్ కారకాలు లోడింగ్ మరియు డిస్కౌంట్ కోసం

ఓనర్ డ్రైవర్ కోసం తప్పనిసరి వ్యక్తిగత ప్రమాద కవర్

ఓనర్ డ్రైవర్ కోసం పర్సనల్ యాక్సి డెంట్ కవర్ తప్పనిసరిదయచేసి నా .మినేషన్ వివరాలు ఇవ్వండి :
**(a) నామినీ పేరు & వయసు** :
**(b) బంధుత్వం )** :
**(c) అపాయింట్ చేసినవారి పేరు**
**(నామినీ మైనర్ అయితే)** :
**(d) నామినీతో బంధుత్వం** :

> అదనపు కవరేజి అదనపు ప్రీమియంపై ఆధారపడి

1. **కంపల్సరీ (PA) రు. 15 లక్షలు**

2 వాహనం ఒక కంపెనీ, పార్ట్‌నర్‌షిప్ సంస్థ లేదా అలాంటి ఒక కార్పొరేట్ బాడీ లేదా ఓనర్‌డ్రైవ-ర్ ప్రభావవంతమైన డ్రైవింగ్ లైసెన్స్‌ని కలిగి ఉండని చోట ఓనర్ డ్రైవర్‌కి తప్పనిసరి కవ PAర్ మంజూరు చేయబడదు.

పేర్కొన్న **వ్యక్తులకు P.A. కవర్**

| | | | | | |
|---|---|---|---|---|---|
| పేర్కొన్న ఆక్సిడెంట్స్ కోసం PAకవర్ | IMT-15 | మీరు నేమ్డ్ పర్సన్స్ (పేరు పెట్టబడిన) వ్యక్తుల కోసం వ్యక్తిగత ప్రమాద కవర్‌ను చేర్చాలనుకుంటున్నారా? | | | |
| | | పేరు | ఎంపిక చేయబడిన (.రూ) CSI | నామినీ | బంధుత్వం |
| | | 1) | | | |
| | | 2) | | | |
| | | 3) | | | |
| | | అవును /కాదు. అవును అయితే ,పేరు ఇవ్వండి, ఎంచుకున్న క్యాపిటల్ సమ్ ఇన్సూర్డ్ )CSI (ఇవ్వండి: .ప్రైవేట్ కార్ల విషయంలో రూ CSI ఒక వ్యక్తికి గరిష్టంగా లభించే :గమనిక)2 లక్షలు మరియు మోటరైజ్డ్ టూ వీలర్స్ అయితే రూ .1 లక్ష( | | | |
| పేర్కొనబడని **వ్యక్తులు PA** కవర్ / పిల్లియన్ / పేర్కొనబడని ప్రయాణీకులు | | | | | |

| | |
|---|---|
| **యాడ్ ఆన్ కవర్** | |
| **నిల్ డిప్రీసియేస్** | |
| **కర్టసీ కార్** | |
| **వైద్య ఖర్చులు** | |
| **పర్సనల్ ఎఫెక్ట్స్** | |
| **మిగతా వివరాలు** | |
| **కొనసాగించబడుతున్న యాడ్ ఆన్ కవర్స్** | |
| వాహన వినియోగం సొంత స్థలాలకే పరిమితమైనదా | అవును/ కాదు |
| వాహనం విదేశీ రాయబార కార్యాలయానికి చెందినదా | అవును/ కాదు |
| కారు వింటేజి కారుగా ధృవీకరించబడిందా | అవును/ కాదు |
| వాహనం అంధులువికలాంగు/ల ఉపయోగం కోసం రూపొందించబడిందా | అవునుద్వారా RTA దయచేసి ,కాదు అవును అయితే/ ఎండార్స్‌మెంట్‌వివరాలు పేర్కొనండి |
| వాహనం డ్రైవింగ్ ట్యూషన్ ల కోసం ఉపయోగించబడుతుందా | అవును/కాదు |
| భౌగోళిక ప్రాంతాన్ని పొడిగించాల్సిన అవసరం ఉందా | నేపాల్ భూటా ,బంగ్లాదేశ్ ,న్ , మాల్దీవులు, పాకిస్తాన్ .శ్రీలంక , |

కొంత రేటింగ్ ఉన్న సమాచారం, కొంత స్టాటిస్టిక్స్ ఉపయోగం కోసం కూడా

మీరు ఒక పేజీ పాలసీని కలిగి కావాలనుకుంటున్నారా ? అవును / కాదు

త్యంత విశ్వాసం అ

ద్ధాంతంపై ఆధారప

## బీమా చేయబడిన వారి ప్రకటన

ఈ ప్రపోజల్ ఫారమ్‌లో నేను/మేము చేసిన ప్రకటనలన్నీ నాకు/మాకు తెలిసినంత వరకు మరియు విశ్వాసం మేరకు నిజమని నేను/మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాము మరియు ఈ డిక్లరేషన్ నాకు/మాకు

మరియు_ ____________________ కు మధ్య ఉన్న ఒప్పందానికి ఆధారమని నేను/మేము ఇందుమూలంగా అంగీకరిస్తున్నాము.

ఈ ప్రతిపాదన ఫారమ్‌ను సమర్పించిన తర్వాత ఏవైనా మార్పులు లేదా చేర్పులు జరిగితే వాటిని తక్షణమే బీమా సంస్థలకు తెలియజేయడం జరుగుతుందని నేను/మేము దీని ద్వారా ప్రకటిస్తున్నాము.

చివరి పాలసీ గడువు తేదీ నుండి ఇప్పటి వరకు నా/మా వాహనానికి ఎటువంటి ప్రమాదం జరగలేదని నేను/మేము ధృవీకరించాలనుకుంటున్నాము. నేను/మేము పై వాహనం బీమా కోసం ప్రీమియంను తేదీన........................ వద్ద..........................చెల్లించాము. మీతో బీమా చేయబడిన పై వాహనం విషయంలో ..........................(టైమ్) కి ముందు జరిగిన ఏ యాక్సిడెంట్ కి అయినా కూడా విధమైన బాధ్యతా లేదా ఏ విధమైన నష్టం/డేమేజి/ బాధ్యత లేదని అర్థం చేసుకుని మరియు అంగీకరిస్తున్నాము. సమయం ).

నేను/మేము వాహనం సరైన స్థితిలో ఉందనీ మరియు రోడ్ మీద ప్రయాణించగలిగే స్థితిలో ఉందనీ ప్రకటిస్తున్నాము.

స్థలం:

**తేదీ**: **ప్రపోజర్ సంతకం**

**భారత్ గృహ రక్ష, భారత్ సూక్ష్మ & భారత్ లఘు ఉద్యమ్ ప్రపోజల్ ఫారాలు**

స్టాండర్డ్ ప్రొడక్ట్స్ మరియు వాటి సంబంధిత ప్రపోజల్ ఫారాలు, ఉదా. భారత్ గృహ రక్ష, భారత్ సూక్ష్మ మరియు భారత్ లఘు ఉద్యమ్ గురించి మెరుగైన అవగాహన కోసం, దయచేసి IRDAI వెబ్‌సైట్‌కి క్రింది లింక్‌ని చూడండి.

https://www.irdai.gov.in/ADMINCMS/cms/Uploadedfiles/StandardProducts/Annexure-I-BharatGrihaRaksha.pdf